Pubilshed from Ananthapuramu

PRGI NO : APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily


www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 116 Issue No :116 | బుధవారం Wednesday | డిసెంబర్ 24, 2025 24 December 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

# క్వాంటం విజన్, విప్లవాన్ని అందిపుచ్చుకోండి



## క్వాంటం రంగంలో ఏపీది లీడ్ రోల్

- ఏపీలో క్వాంటం స్కిల్ రోడ్ మ్యాప్ సిద్ధం
- రెండేళ్లల్లో అమరావతి నుంచే క్వాంటం పరికరాల ఉత్పత్తి
- క్వాంటం టెక్నాలజీతో నోబెల్ స్థాయికి మన పరిశోధనలు చేరాలి
- "క్వాంటం టాక్ బై సీఎం సీబీఎన్" కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లెక్చర్
- క్వాంటం ప్రోగ్రామ్ లో వివిధ అంశాలను ప్రజెంటేషన్ ద్వారా టెక్ విద్యార్థులకు వివరించిన సీఎం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

భారత్ దేశంలో క్వాంటం టెక్నాలజీ విప్లవానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. క్వాంటం సహా దాని అనుబంధ రంగాల్లో నిపుణులను తయారు చేసేలా తాము కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. ఏపీ ప్రభుత్వం, వైసర్, క్యూబిట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్ లో భాగంగా వేల మంది టెక్ విద్యార్థులతో ముఖ్యమంత్రి క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్వాంటం టెక్నాలజీకి సంబంధించి నిర్వహిస్తున్న అతిపెద్ద శిక్షణా కార్యక్రమంలో డిజిటల్ మాధ్యమం ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

2 మిగతా..



## భారత్‌లో ఎన్నికల యంత్రాంగంతోనే సమస్య

లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ

బెర్లిన్ (జర్మనీ) : లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ జర్మనీ పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన బెర్లిన్‌లో హెర్టీ స్కూల్‌లో విద్యార్థులనుద్దేశించి 'పాలిటిక్స్ ఈజ్ ద ఆర్ట్ ఆఫ్ లిజనింగ్' అనే అంశంపై మాట్లాడారు. ఆయన ప్రసంగంలో భారత ప్రభుత్వం ఓట్ల చోరీకి పాల్పడుతుందని ఆరోపించారు. ఎన్నికల్లో గెలవడానికి ఓటర్ల జాబితాలో నకిలీ ఓటర్లను చేరుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. ఉదాహరణకు 2024 హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలే న్యాయం జరగలేదు. ఈ రాష్ట్రాల్లో ఎన్నికలు న్యాయంగా జరగలేదని మేము ఎన్నికల సంఘాన్ని అడిగినా.. స్పందించలేదని రాహుల్ వ్యాఖ్యానించారు.

- మిగతా 2లో..

## శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం

- అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లనున్న ఎల్‌వీఎం3-ఎం6
- శ్రీహరికోటలో 24 గంటల కౌంట్‌డౌన్ ప్రారంభం
- రేపు ఉదయం 8.54 గంటలకు నింగిలోకి ఎగరనున్న రాకెట్

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, శ్రీహరికోట : కొత్త తరం అమెరికా కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్-6ను మోసుకెళ్లే ఎల్‌వీఎం3-ఎం6 రాకెట్ ప్రయోగానికి 24 గంటల కౌంట్‌డౌన్ మంగళవారం శ్రీహరికోటలో ప్రారంభమైనట్లు ఇస్రో ప్రకటించింది.



## ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం

- పీపీపీ విధానంపై మరోమారు మంత్రి స్పష్టీకరణ
- సిద్ధార్థలో వసతి గృహం ప్రారంభించిన సత్యకుమార్ యాదవ్



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : విద్యార్థులకు ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యంగా పీపీపీ విధానాన్ని ప్రభుత్వ అమలు చేస్తోందని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల బాలికల నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని మంత్రి సత్య కుమార్ యాదవ్ , ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వైద్య కళాశాలలో బాలికల వసతిగృహం నిర్మాణానికి జగన్ రూ. 5 కోట్లు కూడా ఇవ్వలేదని..

2 పేజీలో..



## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

- ఏవోబీ సరిహద్దులో లొంగిపోయిన 22 మంది మావోలు
- లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు
- లొంగిపోయిన మావోయిస్టులపై రూ.2.18 కోట్ల రివార్డు

ప్రజాభూమి ప్రతినిధి, ఒడిశా : ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఒడిశా మల్కాన్‌గిరి జిల్లాలో 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆరుగురు డివిజనల్ కమిటీ సభ్యులు, ఆరుగురు ఏరియా కమిటీ సభ్యులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

2 పేజీలో..



## సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారు

బొత్స సత్యనారాయణ

- పీకుడు భాష ప్రజలకు ఉపయోగపడదన్న బొత్స
- ప్రభుత్వం ఫెయిల్ అయిందని వ్యాఖ్య
- ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో పీకుడు డైలాగులు వినిపించవచ్చని, కానీ, ఇలాంటి డైలాగులు ప్రజలకు ఉపయోగపడవని ఆయన అన్నారు. మెడికల్ కాలేజీల పీపీపీలపై మాట్లాడితే చర్యలు ఉంటాయంటూ బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఏపీలో మరోసారి వైసీపీ అధికారంలోకి రాదని జోస్యం చెబుతున్నారని విమర్శించారు.

2 మిగతా..

## యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు

- పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్స్
- ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ఏపీలోని యువతకు నూతన నైపుణ్యాల కోసం త్వరలో క్వాంటం టెక్నాలజీ కోర్సులను కూడా అందించనున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు టెక్ విద్యార్థులు క్వాంటం, ఏఐ రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకునేలా వారికి శిక్షణ ఇప్పించడంతోపాటు. పాఠశాల స్థాయి నుంచే క్వాంటం టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఐఐటీ మద్రాస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి సమావేశం అయ్యారు.



తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో డిజిటల్ పద్ధతుల ద్వారా విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పై అవగాహన కల్పించేలా రూపొందించిన ప్రతిపాదనలను ఐఐటీ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు.

2 లో

## ఏపీలో పర్యాటకుల భద్రతకు టూరిజం సేఫ్టీ, ప్రొటెక్షన్ పాలసీ

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

- రాష్ట్రంలో పర్యాటకం సురక్షితం అనే భావన పర్యాటకుల్లో కలగాలన్న పవన్
- పర్యాటక ప్రదేశాల్లో ప్రత్యేక ప్రవర్తనా నియమావళి అమలుకు సూచన
- టూరిజం హాట్ స్పాట్లలో హెలీపోర్టులు అభివృద్ధి, నిర్ణీత కాలవ్యవధిలో అమలు చేయాలని వెల్లడి

2 మిగతా..



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో ఉపాధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకునే విధంగా ప్రణాళికలకు రూపకల్పన చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాష్ట్రానికి వచ్చే పర్యాటకులకు 100 శాతం భద్రతకు భరోసా ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా సురక్షితమన్న భావన పర్యాటకుల్లో కలిగేలా చూడాలని అన్నారు.



ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ : స్థానిక ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ రెండవ అంతస్థులో గల సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనరేట్ కార్యాలయంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని సెమీ క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## సమాచార శాఖ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఈ కార్యక్రమానికి సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఎల్. స్వర్ణలత మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయం తెలిపారు. ఉద్యోగులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం వంటి విలువలను క్రిస్మస్ సందేశం ప్రతి ఒక్కరికీ గుర్తుచేస్తుందని పేర్కొన్నారు.

2 మిగతా..



## వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు

టీటీడీ చైర్మన్ స్పష్టత

- డిసెంబర్ 30, 31, జనవరి 1న ఈ-డిప్ టోకెన్లు ఉన్నవారికే దర్శనం
- జనవరి 2 నుంచి 8 వరకు టోకెన్లు లేనివారికి సర్వదర్శనం
- టోకెన్లు లేకున్నా తిరుమలకు రావొచ్చని స్పష్టం చేసిన టీటీడీ

ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి : తిరుమల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య ప్రచారాలను భక్తులు నమ్మవద్దని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు విజ్ఞప్తి చేశారు. దర్శనాల షెడ్యూల్‌పై ఆయన స్పష్టతనిస్తూ, భక్తులు ఎలాంటి అపోహలకు గురికావొద్దని కోరారు.

వివరాలు 2లో..

ప్రజాభూమి
బుధవారం, డిసెంబర్ 24, 2025 2

# క్వాంటం విజన్, విప్లవాన్ని అందిపుచ్చుకోండి

మొదటి పేజీ తరువాయి

క్వాంటం టెక్నాలజీకి సంబంధించి ఏపీ ప్రభుత్వం ఇచ్చిన విజన్ ను అందిపుచ్చుకోవాలని విద్యార్ధులకు పిలుపునిచ్చారు. ఈ క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమానికి క్వాంటం ప్రోగ్రామ్ కు రిజిస్ట్రేషన్ చేసుకున్న వేల మంది విద్యార్ధులు పాల్గొన్నారు. అలాగే అమెరికా నుంచి వైసర్ సంస్థ ప్రతినిధులు, క్యూబిట్, ఐబీఎం సంస్థల ప్రతినిధులతో పాటు ఆంధ్రా యూనివర్సిటీ సహా వేర్వేరు ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలల విద్యార్ధులు, ప్రొఫెసర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు. క్వాంటం మెకానిక్స్, అల్గారిథమ్స్ లాంటి అంశాల్లో 10 లక్షల మంది నిపుణుల్ని, క్వాంటం సాఫ్ట్వేర్, హార్డ్ వేర్ రంగాల్లో 3 లక్షల మందిని, అడ్వాన్స్ డ్ రీసెర్చి లో 1 లక్ష మంది నిపుణుల్ని తయారు చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వెల్లడించారు. క్వాంటం టాక్ బై సీబీఎన్ కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ"ఐటీ విప్లవం అందిపుచ్చుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐటీ నిపుణుల్ని తయారు చేసి ప్రపంచానికి అందించాం. సైబరాబాద్ నిర్మాణం ద్వారా హైదరాబాద్ ఐటీ గ్లోబల్ హబ్ గా ఎదిగింది. సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల, అరవింద్ కృష్ణ లాంటి భారతీయులే గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి దిగ్గజ కంపెనీలకు నాయకత్వం వహిస్తున్నారు. విశాఖలోనూ ఇప్పుడు గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతోంది. గతంలో ఐటీఈఎస్ లాంటి సేవల్ని వివిధ దేశాలకు ఇక్కడి నుంచే అందించాం. విశాఖ ఇప్పుడు డేటా సెంటర్లకు గ్లోబల్ హబ్ గా మారుతోంది. ఇక్కడి నుంచే సబ్ సీ కేబుల్ లాంటి వ్యవస్థ కూడా ఏర్పాటు అవుతోంది. అమరావతి నాలెడ్జి ఎకానమీ, క్వాంటం వ్యాలీగా ఉంటుంది. తిరుపతి స్పేస్ సిటీగా నిర్మితం అవుతుంది. అనంతపురం, కడప లాంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ ఏరో స్పేస్ కేంద్రాలుగా ఉంటాయి. విశాఖ- చెన్నై, చెన్నై-బెంగుళూరు, బెంగుళూరు- హైదరాబాద్ కారిడార్లు అతిపెద్ద పారిశ్రామిక కారిడార్లుగా మారుతున్నాయి. ఏపీని క్వాంటంతో పాటు గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మారుస్తున్నాం. వచ్చే 20 ఏళ్లలో చేపట్టాల్సిన రాష్ట్రాభివృద్ధికి ఇప్పుడే కార్యరూపం ఇస్తున్నాం. అమరావతిలో క్వాంటం వ్యాలీ ద్వారా ఓ ఎకో సిస్టమ్ ను తయారు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. భారత్ లో నైపుణ్యాలు ఉన్నప్పటికీ, క్వాంటం రంగంలో మరింత పెట్టుబడులు రావాల్సి ఉంది. నేషనల్ క్వాంటం మిషన్ ద్వారా పెద్ద ఎత్తున ఈ రంగంలో పెట్టుబడులు, నైపుణ్య కల్పన కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది. ఐటీ విప్లవం లాగా ప్రపంచవ్యాప్తంగా క్వాంటం విప్లవాన్ని కూడా భారతీయులు అందిపుచ్చుకోవాల్సి ఉంది. వైద్యం, విద్యుత్, సుస్థిర వ్యవసాయం, ఫైనాన్షియల్ మోడలింగ్, మెటీరియల్స్ డిస్కవరీ, వెదర్ ఫోర్ కాస్టింగ్ లాంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ పరిశోధనలు మానవాళికి ఉపకరిస్తాయి. ఏఐ, క్వాంటం, శాటిలైట్, డ్రోన్ లాంటి టెక్నాలజీలతో వివిధ రంగాల్లో సుస్థిరత సాధించే అవకాశం ఉంటుంది. అతి తక్కువ వ్యయంతోనే ప్రజలకు సేవలు అందించవచ్చు. క్వాంటం టెక్నాలజీ ద్వారా పరిశోధనలకు ఆకాశమే హద్దు." అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**మన పరిశోధనలు నోబెల్ స్థాయికి చేరేలా క్వాంటం టెక్నాలజీ**

"ఏపీ నుంచి ఎవరైనా నోబెల్ ప్రైజ్ సాధిస్తే వంద కోట్లు ఇస్తామని గతంలో ప్రకటించాం. క్వాంటం టెక్నాలజీ ద్వారా దీనిని ఎవరైనా అందిపుచ్చుకుంటే వారికి వంద కోట్లు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నాం. మన పరిశోధనలు ఆ స్థాయిలో ఉండేలా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఉపకరిస్తుంది. అందుకే అమరావతిలో క్వాంటం ఎకోసిస్టం వచ్చేలా ప్రణాళిక చేశాం. వ్యక్తిగత ఔషధాలు, ప్రివెంటివ్, క్యురేటివ్ హెల్త్ను క్వాంటం అప్లికేషన్ల ద్వారా అందించే అవకాశం ఉంటుంది. సామర్ధ్యాలు, వేగం, కచ్చితత్వం లాంటివి క్వాంటం టెక్నాలజీ ద్వారా సాధించవచ్చు. వివిధ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులను క్వాంటం ద్వారా సాధించవచ్చు. ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ ను భారతీయులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. ఏ సాంకేతికత అయినా, విప్లవమైనా ఏపీ నాయకత్వం వహిస్తుంది. ఎవరినీ అనుసరించదు. క్వాంటం కంప్యూటింగ్ పరికరాలను కూడా వచ్చే రెండేళ్లలో అమరావతి నుంచే ఉత్పత్తి చేస్తాం. క్వాంటం నిపుణులు, క్వాంటం కంప్యూటర్లు, పరికరాలను ఏపీ నుంచే ఉత్పత్తి చేసి ప్రపంచానికి అందిస్తాం. క్వాంటం ప్రోగ్రామ్ ప్రకటనకు అనూహ్య స్పందన వచ్చింది. క్వాంటం నిపుణుల్ని తయారు చేసేందుకు ఇచ్చిన ఒక్క ప్రకటన ద్వారా 54 వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. క్వాంటం నిపుణుల్ని తయారు చేసుకునేలా వారికి శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం. క్వాంటం రంగంలో స్కిల్ రోడ్ మ్యాప్ సిద్దం చేసుకున్నాం. లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేసుకోవటమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. క్వాంటం అల్గారిథమ్స్ నేర్చుకోవటం ద్వారా విద్యార్ధులు భవిష్యత్ నిపుణులుగా తయారవుతారు. విజన్ను అందిపుచ్చుకోవాలని విద్యార్ధులను కోరుతున్నాను. భవిష్యత్తులో అద్భుతమైన ఫలితాలు అందిపుచ్చుకునే అవకాశం ఉంటుంది. ఏ అంశంలో అయినా ఏపీ ఫాస్ట్ లెర్నర్. అమరావతిలో క్వాంటం వ్యాలీని అద్భుతంగా నిర్మిస్తున్నాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**మూడు దశాబ్దాల క్రితమే ఐటీ విజన్ తో విప్లవాత్మక మార్పు**

"25 ఏళ్ల క్రితం ఐటీ విజన్ రూపొందించి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నాం. అమెరికాకు సిలికాన్ వ్యాలీ లాగే భారత్ క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతున్నాం. విజ్ఞానం భారతీయుల డీఎన్ఏలోనే ఉంది. క్రీస్తు పూర్వం 2500లోనే భారతీయులు అర్బన్ ప్లానింగ్ చేశారు. ఆయుర్వేద, తక్షశిల, నలంద యూనివర్సిటీలు, సిల్క్ రూట్ లాంటి అంశాలే దీనికి నిదర్శనం. గణితంలో జీరోను, అడ్వాన్స్ అస్ట్రానామీ లాంటి రంగాల్లో ఎప్పుడో నైపుణ్యాన్ని భారతీయులు సాధించారు. 2 వేల ఏళ్ల క్రితమే ప్రపంచ జీడీపీలో 40 శాతం భారత్ నుంచే వచ్చేది. ఇప్పుడు 4వ అతిపెద్ద ఆర్ధిక వ్యవస్థగా భారత్ ఉంది.

హరిత విప్లవం, పారిశ్రామిక విప్లవం కంటే టెక్నాలజీ అందిపుచ్చుకుని సేవల రంగంలో విప్లవం సాధించాం. వైద్యులు, ఇంజనీరింగ్, ఐటీ నిపుణులు ఇతర దేశాలకు వెళ్లి భారతీయుల నైపుణ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పారు. మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా, డిజిటల్ ఇండియా, జీఎస్టీ లాంటి సంస్కరణలతో అతిపెద్ద ఆర్ధిక వ్యవస్థగా ఎదుగుతున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతీ నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు భారతీయులే వారిలోనూ ఏపీ నుంచి వెళ్లిన వారే ఉన్నారు. ఇప్పుడు మన యువత భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా కనిపిస్తోంది. ప్రధాని మోదీ రూపొందించిన వికసిత్ భారత్ లక్ష్యంతో మనదేశం అగ్రశ్రేణి ఆర్ధిక వ్యవస్థగా ఎదుగుతుంది. 30 ట్రిలియన్ డాలర్ ఆర్ధిక వ్యవస్థగా భారత్ తయారవుతుంది. టెక్నాలజీ, ఇన్ఫ్రా డ్రివెన్ ,సస్టైయినబుల్, ఫ్యూచర్ రెడీ ఎకనామీగా భారత్ ఎదుగుతుంది." అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమానికి ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్లు ప్రొఫెసర్ సత్యనారాయణ, ప్రొఫెసర్ కామకోటి, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్ సహా వివిధ సంస్థల నిపుణులు హాజరయ్యారు. క్వాంటం టెక్నాలజీ ప్రోగ్రామ్ ను సమర్ధంగా నిర్వహిస్తున్న ఐటీశాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, సీఎంఓ కార్యదర్శి ప్రద్యుమ్నలను ముఖ్యమంత్రి అభినందించారు.

## సంపాదకీయం

### పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు !



భారతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవువతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహా త్మాగాంధీ పేరు తొలగిండంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచుకోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు. ఉపాధిహామీతో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృధా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమం దిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అసవరం లేదు. ఓ వపు పేదరిక నిర్మాలన జరిగిందని చెబుతూనే.. మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధా నాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటిం చింది. ఇక నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పన రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయా రంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. నజానికి ఇప్పుడున్న పరిస్థి తుల్లో ధరల దాడి వల్ల ఉన్నవారు కూడా పేద లుగా మారే ప్రరమాదం ఏర్పడిం ది. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. ప్రపంచ బ్యాంక్ లెక్కలు ఎందుకు పనికిరానివిగా గుర్తించాలి. పేదరిక నిర్మూలన అంటే కూడు,గూడు, గుడ్డ ఉంటేనే చాలదు. బతకడానికి పని ఉండాలి. పనిచేసుకుంటే కుటుంబాన్ని పోషించుకోగల గాలి. ఇవేవీ లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు కూడా లేవు. పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాలి. దుర్భర దారిద్యంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో ముందుకు సాగాలి. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు-రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టు కోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగు తోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరిం చిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలు గుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్ధరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి.ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగ్యం యం తప్ప మరోటి కాదు. నిజానికి కాలాను గుణంగా కనీస అవసరాలు మారుతూ వుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసు కోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతు న్నాయని అనుకున్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామ మాత్రంగా ఉండేది. ఇప్పడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది. దీని వలన ఎక్కువమంది పేదల పౌష్టికాహార స్థాయి పడిపోతోంది. అంతేగాక, ఇంతవరకూ పేదలుగా పరిగణించబడనివారు కూడా ఇప్పుడు పేదరిక స్థాయికి దిగువకు జారిపో తున్నారు. జాతీయ శాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం ఇండియాలో గ్రామాల్లోను, పట్టణా ల్లోను తలసరి పౌష్టికాహార లభ్యత చాలా వేగంగా పడిపోయింది. ఇది గమనిం చకుండా పేదరికం నుంచి విముక్తి పొందా రని, పేదరికం తగ్గిందని లెక్కలు వేసుకో వడం ఆత్మహత్యా సదృశ్యం కాగలదు.

### ఉన్నత వైద్య విద్య, ఉత్తమ చికిత్సే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

నిధులు ఇవ్వని వ్యక్తికి పీపీపీ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదని వ్యాఖ్యానించారు. ఈ కళాశాల వసతి గృహం భవనం నిర్మాణం పూర్తి చేయడంలో జగన్ చేతులెత్తేశారని విమర్శించారు. 80 శాతం పూర్తయిన భవన నిర్మాణాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమని మండిపడ్డారు. త్వరలో మొత్తం 5 ఫ్లోర్లను విద్యార్ధులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. సిద్దార్థ నర్సింగ్ కళాశాల విద్యార్థుల వసతి సమస్యను పరిష్కరిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. మెడికల్ కాలేజీ హాస్టల్‌కు 2017లోనే రూ.21 కోట్లు నిధులు మంజూరు చేశారని.. గత ప్రభుత్వం నిధులు నిలిపివేయటంతో నిర్మాణ పనులు నిలిచి పోయాయని ఎంపీ కేశినేని శివనాథ్ మండిపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాగానే మిగిలిన నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. హాస్పిటల్‌కు కావలసిన నిధులను చంద్రబాబు, మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. నిర్మాణాలకు అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చూస్తామని చెప్పారు. క్యాన్సర్ చికిత్సకు పూర్తి సౌకర్యాలతో ప్రత్యేక ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. మారుమూల ప్రాంతాల్లోనూ కార్పొరేట్ వైద్యం అందేలా పీపీపీ మోడల్ తెచ్చామని ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. కాగా.. ఎంబీబీఎస్ విద్యార్థినులు, సీనియర్ రెసిడెంట్ మహిళా డాక్టర్స్ కోసం నూతన వసతి గృహ నిర్మాణ భవనాన్ని నిర్మించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, గద్దె రామ్మోహన్, కలెక్టర్ లక్ష్మీ శా, అడిషనల్ డి. ఏమ్. ఈ వెంకటేష్, సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

### శ్రీహరికోటలో బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్‌డౌన్ ప్రారంభం

బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైందని, రేపు ఉదయం 8.54 గంటలకు రాకెట్ నింగిలోకి ఎగరనున్నట్లు వెల్లడించింది.ఈ ఉపగ్రహం బరువు సుమారు 6,100 కిలోలు ఉంటుంది. స్పేస్‌పోర్ట్‌లోని రెండో లాంచ్ ప్యాడ్ నుంచి ఎల్‌వీఎం3-ఎం6 వ్యోమనౌకను ప్రయోగించనున్నట్లు ఇస్రో అధికారులు తెలిపారు. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగాన్ని నిర్వహిస్తోంది. శాటిలైట్ ద్వారా నేరుగా మొబైల్ కనెక్టివిటీ కోసం ఉద్దేశించిన ప్రాజెక్టు ఈ బ్లూబర్డ్ బ్లాక్-2 మిషన్. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ఉన్నా, ఏ సమయంలోనైనా నేరుగా 4జీ, 5జీ వాయిస్, వీడియో కాల్స్, మెసేజ్‌లు, వీడియో ప్రసారాలు చేసేందుకు వీలుగా ఈ ప్రయోగం చేపట్టారు. వాణిజ్య, ప్రభుత్వ అప్లికేషన్లకు సపోర్ట్ చేసేలా దీనిని రూపొందించారు.

### ఏపీలో పర్యాటకుల భద్రతకు టూరిజం సేఫ్టీ, ప్రొటెక్షన్ పాలసీ

అందుకోసం టూరిజం సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ పాలసీ తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

రాష్ట్రానికి వచ్చే పర్యాటకులు సంతోషంగా తిరిగి వెళ్లాలని, ముఖ్యంగా కుటుంబ సభ్యులందరూ తరలి వచ్చినప్పుడు వారికి భద్రమైన పరిస్థితులు కల్పించాలని, మహిళా పర్యాటకుల భద్రతకు ప్రత్యేక విధానం తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఉపాధి కల్పనపై పర్యాటక, దేవాదాయ, ఆర్ అండ్ బి శాఖల మంత్రులు, అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ప్రత్యక్షంగా పాల్గొనగా, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో యువత, గిరిజన ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చేందుకు పర్యాటక శాఖలో అద్భుత అవకాశాలు ఉన్నాయన్నారు. టూరిజం హాట్ స్పాట్లను గుర్తించడం, అక్కడ సౌకర్యాలు మెరుగుపర్చడం ద్వారా దేశ, విదేశాల నుంచి పర్యాటకులను ఆకర్షించవచ్చని చెప్పారు. ఆయా ప్రాంతాల్లో హెలీపోర్టులు ఏర్పాటు చేయవచ్చని, అందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలన్నారు. నిర్ణీత సమయంలో వాటిని అమలు చేయాలని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తాను చాలా సందర్భాల్లో టూరిజం పాలసీపై చర్చించామని వివరించారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా భద్రతకు ఇబ్బంది ఉండదన్న భావన టూరిస్టుల్లో కల్పించాలన్నారు. ప్రకృతిని ఇష్టపడుతూ అటవీ ప్రాంతాల్లో పర్యటించేవారికి తగిన భద్రత అందించాలని ఆదేశించారు. పర్యాటక ప్రదేశాల్లో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎకో టూరిజం అభివృద్ధి చేస్తున్న ప్రాంతాల్లో మన సంస్కృతి, సామాజిక పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పర్యాటకులతో ఎలా మసలుకోవాలో అనే అంశంపై ఒక ప్రవర్తనా నియమావళి తీసుకువచ్చి, దాన్ని కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఉల్లంఘనలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, ముఖ్యంగా హెూటల్స్ నిర్వాహకులు, ట్రావెల్స్ నిర్వాహకులు ఈ నియమావళి కచ్చితంగా పాటించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రకృతి సంపదను వారసత్వ సంపదగా గుర్తించాలని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాల్లో బోట్ రేసులు వంటి వాటిని నిర్వహించడం ద్వారా ఆకర్షించాలని, మంగళగిరి, కొండపల్లి, సిద్ధవటం తదితర కొండ ప్రాంతాల్లో పర్వతారోహణకు అనువైన పరిస్థితులు కల్పించాలన్నారు. మరిన్ని శాఖలను కూడా భాగస్వాముల్ని చేయాలని సూచించారు. తదుపరి సమావేశం జనవరి 6వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఉన్నతాధికారులు అజయ్ జైన్, అమ్రపాలి కాట, శాంతిప్రియ పాండే, రాహుల్ పాండే, శరవణన్, రామచంద్ర మోహన్, శ్రీనివాస్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కృష్ణబాబు, కాంతిలాల్ దండే, హరి జవహర్ లాల్ పాల్గొన్నారు.

### వైకుంఠ ద్వార దర్శనాలపై వదంతులు నమ్మొద్దు

మొదటి పేజీ తరువాయి

డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీల్లో ఈ-డిప్ టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఆ మూడు రోజుల్లో టోకెన్లు లేని వారికి దర్శనం ఉండదని, అయితే జనవరి 2 నుంచి 8 వరకు సర్వదర్శనం క్యూలైన్ల ద్వారా దర్శించుకోవచ్చని తెలిపారు.టోకెన్లు లేని భక్తులు తిరుమలకు రావొద్దని చెప్పే అధికారం ఎవరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు. దర్శనం లేనప్పటికీ, తిరుమల క్షేత్రానికి వచ్చే భక్తులను ఎవరూ అడ్డుకోరని భరోసా ఇచ్చారు. నకిలీ దర్శనం టికెట్ల అమ్మకాల వంటి ఘటనల నేపథ్యంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని, భక్తుల రద్దీని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు వివరించారు. మంత్రుల సబ్ కమిటీ పర్యవేక్షణలో ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. భక్తులందరూ టీటీడీ సూచనలు పాటిస్తూ సంయమనంతో వ్యవహరించి, ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకోవాలని ఆయన కోరారు.

### భారత్‌లో ఎన్నికల యంత్రాంగంతోనే సమస్య

తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లో మేము గెలిచాము. మేము భారత్‌లో ఎన్నికల నిష్పాక్షిక తకు సంబంధించిన సమస్యల్ని మేము లేవనెత్తు తున్నాము. మేము అధికారంలో ఉన్న హర్యానా లో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాం. మ హారాష్ట్ర ఎన్నికలు మాత్రం న్యాయం జరగలేదని నేను ప్రెస్ కాన్ఫరెన్స్‌లు నిర్వహించి స్పష్టంగా వివరంచాను. హర్యానా ఎన్నికల్లో బ్రెజిల్ మహి ళ 22సార్లు ఎలా ఓటు వేశారని మేము ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించాము. దీనిపై ఎన్నికల సంఘం నుంచి స్పందన లేదు. భారతదేశంలో ఎన్నికల యంత్రాంగంతోనే సమస్య ఉందని తాము విశ్వసిస్తున్నట్లు రాహుల్ చెప్పారు. భారత్‌లో దర్యాప్తు సంస్థల్ని కేంద్రం ఆయుధంగా మారుస్తోందని రాహుల్ ఆరోపిం చారు. క్విడ్ ప్రోకోలాగా భారత్‌లో వ్యాపార వేత్తలు బిజెపికి ఆర్థికంగా మద్దతు ఇస్తున్నాయి. దీంతో సంస్థాగ త నిర్మాణమే నాశనమవుతుంది. బిజెపి వ్యక్తుల పై ఇడి, సిబిఐ కేసులు లేవు. ప్రతిపక్షపార్టీ వ్యక్తులపైనే కేసులుంటాయి. ఓ వ్యాపారవేత్త కాంగ్రెస్‌కి మద్దతు ఇస్తే.. ఆ వ్యక్తికి బెదిరింపులు ఎదురవుతాయి. రాజకీయంగా నిలదొక్కుకోవడా నికి బిజెపి భారతదేశ సంస్థాగత చట్రాన్ని సాధనంగా ఉపయోగించుకుంటోంది. ఉదాహర ణకు బిజెపి దగ్గర ఎంత డబ్బుంది, ప్రతిపక్షాల దగ్గర ఎంత డబ్బు ఉందో చూడండి అని రాహు ల్ అన్నారు. దర్యాప్తు సంస్థల్ని ఆక్రమించుకోవ డానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రతిఘటన వ్యవస్థ ను సృష్టిస్తుంది అని అన్నారు. ప్రస్తుతం భారత్ లో ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి జరుగుతోంది. దీనిని ఎదుర్కోవడానికి మేము మార్గాలను కను గొనాలి. విజయం సాధించే ప్రతిపక్ష ప్రతిఘటన వ్యవస్థను మేము సృష్టిస్తాము. మేము బిజెపితో పోరాడటం లేదు. వారు చేస్తున్న భారత సంస్థా గత నిర్మాణాన్ని ఆక్రమించుకోవడానికి వ్యతిరేకం గా పోరాడుతున్నాము అని రాహుల్ అన్నారు.

### యువతలో నైపుణ్యం పెంచేలా క్వాంటం టెక్నాలజీ కోర్సులు

మొదటి పేజీ తరువాయి

వచ్చే ఏడాది నుంచి రెండేళ్ల పాటు నాలుగు విడతల్లో విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించేలా తయారు చేసిన యాక్షన్ ప్లాన్ ను ఐఐటీ మద్రాస్ ప్రతినిధులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలను సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."ఏపీలోని ప్రతి విద్యార్థికి క్వాంటం టెక్నాలజీపై అవగాహన ఉండాలి. రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్ గా తీర్చిదిద్దుతున్న క్రమంలో ఇక్కడి అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాలి. ప్రైవేట్ విద్యార్థులతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకూ క్వాంటం టెక్నాలజీ పట్ల అవగాహన ఉండాలి. 7,8,9 తరగతుల చదివే విద్యార్థులకు క్వాంటంపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలి. ఇందుకోసం పాఠశాలల్లో దశలవారీగా కంప్యూటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయండి. దీని కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలి. 2026 జనవరి నెలాఖరులో స్టూడెంట్స్ పార్టనర్ షిప్ సమ్మిట్ నిర్వహిస్తాం. ఆ సమ్మిట్ లో విద్యార్థులు తమ ఇన్నోవేషన్స్ ప్రదర్శించేలా ఏర్పాట్లు చేద్దాం. పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలనే ఆలోచన కలిగించేందుకు ఇలాంటి సదస్సులు విద్యార్థులకు ఉపకరిస్తాయి. అలాగే క్వాంటంలో స్కిల్స్ అప్ గ్రేడ్ చేసుకోవడం కోసం కేంద్రం చేపడుతున్న నేషనల్ ప్రొగ్రాం ఆన్ టెక్నాలజీ ఎన్ హ్యాన్స్ డ్ లెర్నింగ్ వేదికను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉంది. 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులకు క్వాంటం నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. 2026 జనవరి నెలాఖరు లోగా క్వాంటం టెక్నాలజి లో నైపుణ్యాలు కల్పించేలా పాఠ్యాంశాల రూపకల్పన జరగాలి. వివిధ ఐఐటీలు క్వాంటం విషయంలో చేస్తోన్న అధ్యయనాలను కూడా పరిశీలించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఈ సమావేశంలో ట్రూ 5జీ సేవల విస్తరణపై బీఎస్ఎన్ఎల్ అధికారులతో సీఎం సమీక్షించారు. ఈ సమావేశంలో విద్యాశాఖకు చెందిన ఉన్నతాధికారులతో పాటు... ఐఐటీ మద్రాస్, ఐఐటీ తిరుపతి, ఐబీఎం సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

### సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారు

పీకుడు భాష డైలాగులకు పనికొస్తాయే కానీ, ప్రజలకు ఎంత మాత్రం ఉపయోగపడదని అన్నారు. చేవ, సత్తా ఉన్నవాళ్లు తక్కువగా మాట్లాడతారని, చేతలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గోతులు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని... అయితే, అది ఏ సంవత్సరమో ఆయన చెప్పలేదని బొత్స ఎద్దేవా చేశారు. ఎదుటి వ్యక్తిని తూలనాడటం రాజకీయాల్లో మంచిది కాదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఫెయిల్ అయిందని అన్నారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ మారు వేషాల్లో వెళ్లి పరిశీలిస్తే ప్రజల సమస్యలు వారికి అర్థమవుతాయని చెప్పారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

### సమాచార శాఖ కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ఉద్యోగుల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడేలా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని తెలిపారు.

జాయింట్ డైరెక్టర్ పి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్రిస్మస్ అంటేనే శాంతి, సమాధానాలకు నిదర్శనం అని అన్నారు. ప్రపంచ ఐకమత్యానికి క్రీస్తు బోధనలు అనుసరణీయమన్నారు. క్రిస్మస్ పండుగ అంటేనే ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో శాఖ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని క్రిస్మస్ సందేశాలు, శుభాకాంక్షలు పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు బి. పూర్ణచంద్రరావు, పి. వెంకట్రాజు గౌడ్, డి. రమేష్, అసిస్టెంట్ డైరెక్టర్లు పి. రాజశేఖర్, ఏఎస్ వీరభద్రరావు, తిరుపాల య్య, ఎస్ వీ మోహనరావు, ఏవో పి. సుదర్శ నరావు, జేఈవో నాగరాజు, పీఆర్వోలు, సూపరిండెంట్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

లొంగిపోయిన మావోయిస్టులు పోలీసులకు ఆయుధాలను అప్పగించారు. వీటిలో ఒక ఏకే-47, రెండు ఇన్సాస్ రైఫిళ్లు, ఒక ఎస్-ఎల్ఆర్ రైఫిల్, మూడు 303 రైఫిళ్లు, రెండు సింగిల్ షాట్ రైఫిళ్లు, అలాగే 14 ల్యాండ్‌మైన్‌లు ఉన్నాయి. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ 22 మంది మావోయిస్టులపై మొత్తం రూ.2.18 కోట్ల రివార్డు ఉంది. తాజా లొంగుబాటు ఏఓబీ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలకు భారీ ఎదురుదెబ్బ అని పోలీసు అధికారులు తెలిపారు. కేంద్ర హెూంమంత్రి అమిత్ షా 2026 మార్చి నాటికి దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని ప్రకటించిన నేపథ్యంలో భద్రతా బలగాలు ఆపరేషన్ కగార్, ఆపరేషన్ కర్రెగుట్ట వంటి ప్రత్యేక దాడులను ముమ్మరం చేశాయి. ఈ ఆపరేషన్లలో పలువురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో హతం కాగా, పెద్ద సంఖ్యలో మావోలు పోలీసుల ముందు లొంగిపోతున్నారు.

# మహిళా సాధికారతకు ప్రత్యేక కార్యక్రమాలు

**- వినూత్న చొరవ, పథకాలతో ప్రభుత్వ చేయూత**
**- గ్రామస్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి**
**- వన్ స్టాప్ సెంటర్, ఉమెన్ హెల్ప్ లైన్ (181) సేవలపై దాహాన్ని కల్పించండి**
**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం అందించి సమాజంలో ఎదిగేలా చేసేందుకు, మహిళల సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు, పథకాలు అమలుచేస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకునేలా గ్రామస్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో మిషన్ శక్తి జిల్లాస్థాయి కమిటీ సమావేశంతో




పాటు వరకట్న నిషేధ చట్టం - 1961 అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా, శిశు సంక్షేమం; వైద్య ఆరోగ్యం, పోలీస్, విద్య తదితర సమన్వయ శాఖల అధికారులు హాజరైన ఈ సమావేశంలో బేటీ బచావో బేటీ పఢావో, వన్ స్టాప్ సెంటర్, నారీ అదాలత్, ఉమెన్ హెల్ప్ లైన్ (181), ప్రధానమంత్రి మాతృ వందన యోజన, శక్తి సదన్, శక్తి నివాస్ తదితరాల అమలుపై సమీక్షించి.. మరింత సమర్థవంత అమలుకు సూచనలు చేశారు. భర్తను కోల్పోయిన, బంధువులతో నిరాదరణకు గురైన స్త్రీలు, లైంగిక వేధింపులకు గురైన స్త్రీలు వంటివా రికి ఆపన్న హస్తం అందించి, సమా జంలో ఉన్నతంగా ఎదిగేందుకు చేయూతనిచ్చేందుకు ఉన్న కార్యక్రమాలను పటిష్టంగా అమలుచేయా లని సూచించారు. శక్తి సదన్‌ల ద్వారా అందు తున్న ఉచిత వసతి, ఆహారం, వైద్య సదుపాయాలు, వృత్తి, నైపుణ్య శిక్షణ, న్యాయప రమైన సలహాలు, సామాజిక ఆర్థిక భద్రత, సోషల్ కౌన్సెలింగ్ తదితరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇందుకు వాసవ్య మహిళా మండలి, గ్రామ వికాస్ వంటి స్వచ్ఛంద సంస్థలతో కలిసి అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు. ప్రతి సోమ వారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి వన్‌స్టాప్ సెంటర్ ప్రతినిధులు అందుబాటులో ఉండాలన్నారు. ఆపదలో ఉన్న మహిళలకు మేమున్నామంటూ సమష్టిగా భరోసా కల్పించాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. సమావేశంలో వరకట్న నిషేధ చట్టం-1961 అమలుపైనా చర్చించారు. చట్ట పటిష్ట అమలుకు సమన్వయ శాఖలు కృషిచేస్తూ చట్ట స్ఫూర్తిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జి.రేష్మి (వాసవ్య మహిళా మండలి), వీడీ సత్యనారాయణరెడ్డి (గ్రామ వికాస్), డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, సమన్వయ శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ, సాహిత్య, సాంస్కృతిక ఆవకాయ్

- జనవరి 8 నుంచి పది వరకు ఘనంగా అమరావతోత్సవాలు
- రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధిలో మరో కీలక అడుగు
- మన సాంస్కృతిక వైభవానికి అంతర్జాతీయ గుర్తింపునకు వీలు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
విజయవాడ మరో ఉత్సవ హేళకు వేదిక కానుందని.. జనవరి 8 నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆవకాయ్ పేరుతో సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం జరగనుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం విజయవాడలో కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ.. ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్, టీమ్‌వర్క్ (సెలబ్రేటింగ్ ది ఆర్ట్స్) సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్ తదితరులతో కలిసి ఆవకాయ్ అమరావతోత్సవం వివరాలను మీడియా సమావేశంలో వెల్లడిం చారు. అమరావతిని సాంస్కృతిక సాహితీ రాజధానిగా తీర్చిదిద్దేందుకు గౌరవ ముఖ్యమంత్రి దిశానిర్దేశానికి అనుగుణంగా ఈ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విజయవాడ పున్నమి ఘాట్, భవానీ ఐల్యాండ్‌లో నిర్వహించే ఉత్సవాలకు ప్రవేశం ఉచితమని.. ముఖ్యమంత్రి ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారన్నారు. సినిమా, సంగీతం, సాహిత్యం, సాంస్కృతిక వైభవాన్ని ఒకేవేదిక పైకి తెచ్చే గొప్ప ఉత్సవాలు ఇవని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వ సంపదకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఈ ఉత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించడం జరుగుతుం దన్నారు. అమరావతిని సాహితీ, కళల రాజధా నిగా మార్చేందుకు తొలిమెట్టుగా ఈ ఫెస్టివల్ ఉండనుందన్నారు. మూడు రోజుల పాటు జరగనున్న వేడుకల్లో భాగంగా తెలుగు సినిమా మూలాలు, సాహిత్య నేపథ్యం, నేటి మార్పులపై చర్చలు, ప్రదర్శనలు కూడా ఉంటాయన్నారు. సంగీత ప్రదర్శనలు, హెర్ ఫ్రేమ్స్, హెర్ ఫైర్ ప్రదర్శనలు, ది మ్యూజిక్, మస్తీ, మ్యాజిక్, టైమ్ లెస్ టేల్స్ , ముషాయిరా ఎక్స్‌పీరియన్స్ వంటి కార్యక్రమాలుంటాయన్నారు. స్థానిక కళాకారులను కూడా ఈ ఉత్సవాల ద్వారా ప్రోత్సహించనున్నట్లు వివరించారు. వారసత్వ యాత్రలు, ఘాట్ ఫెర్రీ ప్రయాణాలు, రుచికరమైన స్థానిక వంటకాలతో కూడిన ఫుడ్ ఫెస్టివల్‌ను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మీడియా సమావేశానికి ముందు కలెక్టర్ లక్ష్మీశ.. వివిధ శాఖల అధికారులతో ఆవకాయ్ ఉత్సవాలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. విజయవాడ నగరపాలక సంస్థ, పోలీస్, రెవెన్యూ, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులకు ఉత్సవాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. విజయవాడ ఉత్సవాలను విజయవంతం చేసినట్లే ఆవకాయ్ సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవాన్ని కూడా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇది తొలి అడుగు మాత్రమేనని.. ఏటా ఈ ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఏపీటీఏ డిప్యూటీ సీఈవో ఎ.శ్రీనివాస్ తెలిపారు. టీమ్‌వర్క్ సంస్థకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సాంస్కృతిక, సాహిత్య ఉత్సవాలను నిర్వహించి, విజయవంతం చేసిన గుర్తింపు ఉందన్నారు. కలెక్టర్ లక్ష్మీశ.. ఏపీటీఏ అధికారులు, టీమ్‌వర్క్ సంస్థ ప్రతినిధులతో కలిసి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు.

# నగరంలో పచ్చదనాన్ని పెంచుతున్నాం.. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాం

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



నగరంలో పచ్చదనాన్ని పెంచటంతో ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పిస్తున్నాం అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగర అందాన్ని పెంచేందుకు మరియు కాలుష్యాన్ని తగ్గించే దిశగా ఈ చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. మంగళవారం ఉద్యానవన, ప్రజారోగ్యం, ఇంజనీరింగ్ శాఖాధిపతులు, అధికారులు మరియు సిబ్బంది తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో బందర్ రోడ్ లో జరుగుతున్న సుందరీకరణ పనులను వేగవం తం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలన్నీ సమ న్వ యంతో పని చేయాలని, ఉద్యానవన అధికారులు ఒకవైపు సుందరీకరణలో భాగంగా మొక్క లు నాటేట ప్పు డు రోడ్డుపైన మట్టిని వెంటనే పరిశుభ్రపరచాలని, ఇది కేవలం శాఖల సమన్వయంతోనే జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం నగరం లో ఎంజీ రోడ్డు లో గల సెంట్రల్ మీడియన్ లో సుందరీకరణ పనులు చేపట్టారని అందు లో భాగంగా వివిధ రంగుల బోగన్ విల్లా మొక్కలను పెడుతున్నారని, బెంజ్ సర్కిల్ నుండి పోలీస్ కంట్రోల్ రూమ్ వద్దున్న ఈ మీడియన్లో దాదాపు 550 వరకు రంగురంగుల బోగన్ బిల్లా పెట్టడం ద్వారా నగర అందాన్ని పెంచుతున్నామని తెలిపారు.

మరోవైపు అయోధ్య నగర్ లో గల అల్లూ రి సీతారామరాజు పార్క్, ఎల్ బి ఎస్ నగర్ లోని వికలాంగుల హాస్టల్ పార్క్, హనుమాన్ పేటలో చిత్తూరు విశ్వేశ్వరయ్య పార్క్, వెటర్నరీ కాలనీలో వెటర్నరీ కాలనీ పార్క్, రామవరప్పాడు నుం డి ఏలూరు రోడ్డు వెళ్లే దారిలో పోలీస్ ఔట్ పోస్ట్ వద్ద సెంట్రల్ మీడియన్, రమేష్ హాస్పిటల్ వద్ద గల నెల్సన్ మండేలా పార్క్, సితార నుండి గొల్లపూడి వెళ్ళు జంక్షన్, స్వాతి రోడ్డు, నంద మూ రి నగర్, కండ్రిక, నున్న, చిట్టినగర్ డివైడర్ మొదలగు ప్రాంతాలలో పచ్చదనం పెంచి కాలు ష్యాన్ని తగ్గించే దిశగా అడుగులు వేస్తున్నామని కమిషనర్ అన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్ పెంచే విధంగా కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణ అందిం చాలంటే ప్రధానంగా మొక్కలు పెంచడమే ప్రథమ లక్ష్యంగా తీసుకున్నామని తెలిపారు. మొక్క ల ను పెంచడమే కాకుండా వాటిని పరిరక్షించడానికి చర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా ప్రతిరోజు మొక్కలకు నీరు పోయటం, నగరపాలక సంస్థ తయారుచేసిన ఎరువులు వేయ డం ద్వారా మొక్కలను సంరక్షించుకుంటున్నామని అన్నారు. క్రమక్రమంగా నగరంలో పాడైపోయిన మొక్కలను తీసి హరితాన్ని పెంచి నగరాన్ని సుందరంగా ఆరోగ్యంగా చేస్తామని తెలిపారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణంలోని బాలయేసు పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు వివిధ రకాల వేషధారణలతో పాల్గొని, నృత్య ప్రదర్శ నలు నిర్వహించగా. ఆకట్టుకున్నాయి. అదేవిధంగా కరాటే మాస్టర్ రామచంద్ర కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవార్డును సాధించడం పట్ల పాఠశాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి ఘనంగా సన్మానించారు. అలాగే ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. చిన్నారులు మేరీ మాత, క్రిస్మస్ తాత వేషధారణలతో హాజరు కావడం ఆకర్షణగా నిలిచింది.

# ఘనంగా జిల్లా కార్యదర్శి జయరామి రెడ్డి మనవరాలు పుట్టిన రోజు వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె



కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి మనవరాలు సింగారెడ్డి దేవర్షి రెడ్డి పుట్టిన రోజు వేడుకలు స్థానిక పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం జయరామి రెడ్డి స్వగృహంలో టిడిపి అభిమానులు, కార్యకర్తల మధ్య భారీ కేక్ కట్ చేసి సింగారెడ్డి దేవర్షి రెడ్డికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు నంభూరి సుదర్శన్, శ్రీకాంత్ రెడ్డి, మాధవ రెడ్డి, ఆదిత్యా రెడ్డి, సింగారెడ్డి జయశంకర్ రెడ్డి, కమటం హరికుమార్ రెడ్డి, వార్డు సభ్యులు కంతూరి వెంకటేష్, అశోక్, ఆకుల సురేష్, గంగాధర్, దేవస్థానం సభ్యులు రామాంజనేయులు తదితరులు పాల్గొని దేవర్షి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# స్టేట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీ జీవోను తక్షణమే రద్దు చేయండి

**సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి ఏపీజేయు వినతి**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
రాష్ట్రంలోని జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు మంజూరు చేసేందుకు 2026 27 సంవత్సరానికి గాను ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 2410 ను విడుదల చేసింది. గతంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (APUWJF)దాని అనుబంధ సంస్థ పలు సందర్భాల్లో వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు రద్దు చేయబడ్డాయని ప్రకటనల ద్వారా తెలిపి ఉన్నారని ,మంగళవారం ఆయన విజయవాడ ప్రెస్ క్లబ్లో జరిగిన మీట్ ది ప్రెస్ కు హాజరైన రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథికి వివరించారు. కార్యక్రమం అనంతరం ఆయనను ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కాకుమాను వెంకట వేణు, రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి శేఖర్ బాబు లు కలిసి వినతి పత్రం సమర్పించారు.

ఆ వినతిపత్రంలో వారు రాష్ట్ర సమాచార పౌర సంబంధ శాఖ విడుదల చేసిన రాష్ట్ర ,జిల్లా అక్రిడిటేషన్ కమిటీ లలో వర్కింగ్ జర్నలిస్ట్ యాక్ట్ రద్దు అయినదని చెప్పిన యూనియన్లకి అవకాశాలు కల్పించి ఉన్నారని వారు పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వానికి కోట్ల రూపాయలు (విజయవాడ ప్రెస్ క్లబ్ కు సంబంధించిన పన్ను) బకాయి ఉన్న ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (APUWJ) సంఘానికి కానీ అనుబంధ సంఘాలకు కూడా రాష్ట్ర మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీలలో ప్రాతినిధ్యం కల్పించి ఉన్నారని. తక్షణమే ఈ జీవో ద్వారా అవకాశం కల్పించిన యూనియన్ ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులను వసూలు చేయాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల యూనియన్(APJU ) డిమాండ్ చేస్తున్నదన్నారు. ఏపీయూడబ్ల్యూజే, మరియు ఏపీయు డబ్ల్యూ జే ఫెడరేషన్ వాటి అనుబంధ సంస్థలన్నింటి కి కమిటీలలో కల్పించిన స్థానాలను రద్దు చేసి రద్దుచేసి సొసైటీ యాక్టు కింద రిజిస్టర్ అయినటువంటి జర్నలిస్టుల యూని యన్ లకు అవకాశం కల్పించాలని కోరారు. అలా కానీ పక్షంలో ఏపీ జెయూ తీసుకునే నిర్ణయాన్ని సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి కి వినతి పత్రం ద్వారా తెలియజేయడం జరిగినది. మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రి ని కలిసిన వారిలో ఏపీజేయు కార్యవర్గ సభ్యులు ఉన్నారు.




# చిన్నదోర్నాల చిన్నగుడిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

పెద్ద దోర్నాల ప్రజాభూమి
ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం చిన్న దోర్నాల, చిన్న గుడిపాడు గ్రామాలలో పోలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమం లోమండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ గ్రామలలో రైతులు సాగు చేసిన పెసర పంటను సందర్శించి రైతులకు సస్య రక్షణ చెర్యలు ప్రస్తుతం పంటబెట్టపరిస్థితి లో నుంచి పంటనుకాపాడు కోవడానికి19.19.19 నీటి లోకరిగే ఎరువును పై పాటుగాఎకరానికి 1కేజీ ని పిచికారీ చేసినట్లయితే పంట బెట్ట నుంచి కాపాడు కోవచ్చని తెలిపారు.రబీ లోసాగు చేసిన ప్రతి పంటను ఈ పంట డిజిటల్ క్రాప్ సర్వే గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. పొగాకు పంట సాగు చేయరాదాని,పొగాకు పంటకు బదులుగా మొక్కజొన్న,మినుము, బొబ్బర్లు,జొన్న పంటలు సాగు చేయాలని,ఈ పంటలు సాగు చేసినట్లయితే పెట్టుబడిని కూడా తగ్గించు కోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో చిన్నదోర్నాల సర్పంచ్ గ్రామ వ్యవసాయ సహాయకులు కె.శిరీష,డి. పార్వతి బాయి రైతులు పాల్గొన్నారు.



# దోర్నాల ఎస్ఐ వెంకట రమణయ్య ను సత్కరించిన మంతన్న

పెద్ద దోర్నాల ప్రజాభూమి



ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం, దోర్నాల పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎస్. వెంకట రమణయ్య ను.రిటైర్డ్ ఉపాధ్యాయుడు( ఆర్ ఓ ఎఫ్ ఆర్ ) భూమని. మంతన్న మర్యాదపూర్వకంగా కలిసి నోట్ బుక్స్,పెన్నులు ఇచ్చి ఘనంగామంగళవారం సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై ఎస్ వెంకటరమణయ్య మాట్లాడుతూ భూమని మంత న్న పెన్నులు, నోట్ బుక్స్ లు, అందజేశారని అన్నారు. పెన్నులు నోట్ బుక్ చదువుకునే పేద విద్యార్థులకు చాలా ఉపయోగపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలోతెలుగుదేశం పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాఘవ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ఆర్టిసి బస్టాండు నిర్మాణ పనులు:ఎరిక్షన్ బాబు

పెద్ద దోర్నాల ప్రజాభూమి



ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం, దోర్నాల్లోఆర్టిసి బస్టాండు అతి త్వరలో బస్టాండు నిర్మాణం పనులు మొదలవుతాయని,మంచి ఆర్టీసీ బస్టాండ్ ను నిర్మిస్తారని ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి.ఎరిక్షన్ బాబు తెలిపారు. ఎరిక్షన్ బాబు దోర్నాల మండల ప్రజల ఆకాంక్ష ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు.ఆర్టీసీ ఎం.డి. ద్వారకా తిరుమల రావు దోర్నాల ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం కోసం రెండు,మూడు రోజులలో నిధులు మంజూరు చేస్తారని తెలిపారు అతి త్వరలోనే దోర్నాల ఆర్టీసీబస్టాండ్ నిర్మాణ పనులు చేపడతారని అన్నారు.

# సత్యరాజును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలం ఈదుల పల్లె కు చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాగిపోగు సత్యరాజ్ చేతికి, కాలుకు దెబ్బలు తగిలి చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి మెరుగైన చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కె. విజయమ్మ, ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జా రోషన్న, రోడ్డు డెవలప్మెంట్ డైరెక్టర్ సాధనకారి రంతు, సర్పంచ్ యనమల సుధాకర్ మరియు టీడీపీ మండల నాయకులు పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో అన్ని వర్గాల అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ లక్ష్యం

ప్రజాభూమి,పులివెందుల టౌన్
పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని, రాబో యే రోజుల్లో అన్ని వర్గాలను అభివృద్ధి పరచడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ లో ముందుకెళ్తామని పులివెందుల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోనాల ఖాదర్, పులివెందుల మండల అధ్యక్షుడు మొయిళ్ల శివ కళ్యాణ్ రెడ్డి ,పులివెందుల పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు విజయ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావే శంలో వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పులివెందులలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా, అభివృద్ధి అంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ప్రజాపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయమని అన్నారు.ఈ కార్యక్రమం లో పట్టణ ఉపాధ్యక్షుడు చంద్ర బాబు , రాయపాటి రాజా, డివి నాగరాజు , శివ శంకర్, రఫీ ,తదితరులు పాల్గొన్నారు.



## ఖర్గపూర్ నాటకపరిషత్‌కు న్యాయ నిర్ణేతగా మానాపురం సత్యనారాయణ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఖర్గ్పూర్ ప్రవాశాంధ్ర నవ్య కళాపరిషత్ 69వ వార్షిక జాతీయస్థాయి నాటికల పోటీలకు పాలకొల్లుకు చెందిన మానాపురం సత్యనారాయణ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. పశ్చిమ బెంగాల్లోని రాష్ట్రంలో ఖర్గపూర్ లోని రైల్వే ఉద్యోగులు ఒక సంస్థను ఏర్పాటు చేసుకొని దాదాపు 68 సంవత్సరాల క్రితం ఈ నాటికి పోటీలను ప్రారంభించారు. సినిమా థియేటర్ మాదిరిగా సొంతంగా ఇండోర్ వేదికను కూడా ఏర్పాటు చేసుకొని అత్యంత వైభవంగా నాటికల పోటీలను నిర్వహిస్తున్నారు. రెండు రోజులపాటు ఏడు నాటికలు ప్రదర్శించారు .ఈ పోటీలకు న్యాయ నిర్ణయతలగా ఆంధ్రప్రదేశ్ పాలకొల్లుకు చెందిన మానాపురం సత్యనారాయణ ,చత్తీస్గడ్ రాష్ట్రాం, భిలాయ్ కి చెందిన లండ రుద్ర మూర్తి, కలకత్తాకు చెందిన బల్ల ప్రకాష్ రావు వ్యవహరించారు. అనంతరం బహుమతి ప్రధానోత్సవ సంస్థ కార్యదర్శి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మానాపురం సత్యనారాయణను ఘనంగా సత్కరించి అభినందించారు. మానాపురం సత్యనారాయణకు ఖర్గ్పూర్ లో సన్మానం జరగడం పట్ల పాలకొల్లు కళాపరిషత్ అధ్యక్షులు కెవి కృష్ణ వర్మ ,గౌరవ అధ్యక్షుడు మేడికొండ శ్రీనివాసరావు చౌదరి ఉపాధ్యక్షులు డాక్టర్ కె ఎస్ పి ఎన్ వర్మ, విటాకుల రమణ కార్యదర్శి జక్కంపూడి కుమార్ సహాయ కార్యదర్శులు దాసరి నాని, రెడ్డి వాసు ,కోశాధికారి కొనిజేటి గుప్త,కార్యవర్గ సభ్యులు షేక్ పీర్ సాహెబ్, సోమంచి శ్రీనివాస శాస్త్రి, నడపన శ్రీనివాస్ అంగర వీరభద్ర కుమార్, కొల్లి కొండ ప్రసాద్, జి ఎస్ ఎన్ రవి అభినందనలు తెలిపారు.

## తూర్పు వీధి లో జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ గంగానమ్మ మహోత్సవం సందర్భంగా అమ్మవారికి సారె సమర్పణ..

రెడ్డి అప్పల నాయుడు ఇంటి వద్ద నుండి భారీ ఊరేగింపుగా బయలుదేరి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సారె సమర్పణ



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

శతాబ్ద కాలానికి పైగా హేలాపురి ప్రజలందరికీ ఇలవేల్పుగా పూజలందుకుంటున్న శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రమంతతా సంతోషాలు వెల్లివిరివియాలని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు ఆకాంక్షించారు. ఎంతో విశిష్టత కలిగిన తూర్పు వీధిలో కొలువుదీరిన అమ్మవార్లను మంగళ వారం ఆయన కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. చెంచులకాలనీలోని తన ఇంటి వద్ద నుండి 500 మంది మహిళలతో కలిసి మేళా తాళములతో, భాజా బజంత్రీలతో భారీ ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారి మేడల ప్రాంగణానికి చేరుకున్నారు.తూర్పు వీధి జాతర కమిటీ అధ్యక్షులు వంకినేని భాను ప్రకాష్ వారికి ఘనంగా స్వాగతం పలికారు. తొలుత ఆలయాల్లో కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకున్న అప్పలనాయుడు దంపతులు ప్రత్యేక నిర్వహించారు. అనంతరం మేడల వద్దకు చేరుకుని భక్తిపూర్వకంగా నమస్కరించి అమ్మవార్లకు సారెను సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ గంగానమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మహిళా సోదరిమణులు అందరూ సమిష్టిగా, భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారి కి సారెను సమర్పించడం జరిగిందన్నారు. 7 సంవత్సరాలకు ఒకసారి జరిగే, 150 సంవత్సరాల చరిత్ర కలిగిన తూర్పు వీధి గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు వీరంకి పండు, పలువురు ఎన్డీఏ కూటమి నాయకులు,జాతర మహోత్సవ కమిటీ సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్వీఆర్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్ నందు కిసాన్ దివాస్ (జాతీయ రైతు దినోత్సవం) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధికి కృషి చేసిన మహనీయులు ఎందరో. అటువంటి వారిలో రైతు బాంధవునిగా పేరుపొందిన (మాజీ ప్రధాని)చౌదరి చరణ్ సింగ్ ఒకరు . ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం కిసాన్ దివాస్ గా ప్రకటించింది. మన దేశంలో ఇ ప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో దాదాపు 75% ప్రజల వ్యవసాయం మీద మరియు దాని అనుబంధ రంగాలపై జీవిస్తున్నారు. మన దేశంలో రైతులు రకరకాల ఆహార మరియు వాణిజ్య పంటలు పండిస్తున్నారు, దానివల్ల విదేశీ మారక నిల్వలు పెరుగుతున్నాయని. మన వ్యవసాయంలో ప్రధాన సమస్యలు అనిచ్చిత వర్షపాతం. నిరక్షరాస్యులైన రైతులు అయిన ఆధునిక యంత్రాల ఉపయోగించి మన దేశ వ్యవసాయ రంగంలో అగ్రగామిగా ఉంది. రైతులు భూమాత ఒడిలో నాగళ్ళతో ఆటలాడే పసిపిల్లలు. అందుకే భూమాత వారిని హక్కును చేర్చుకునీ పసిడి పంటలును ఇస్తుంది. ఈ సందర్భంగా ఆదర్శ రైతును చిలుకూరి శ్రీనివాసును విద్యార్థులందరూ ఘనంగా సత్కరించి చిరు జ్ఞాపకను అందించారు. ఈ కార్యక్రమంలో సహ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు. మధుసూదన రెడ్డి. రోజా. లీలా కుమారి పాల్గొన్నారు

## అభ్యంతరాలను పరిష్కరించి త్వరితగతిన భూసేకరణ

### భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఆంజనేయులు.

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.



భూ యాజమాన్యపు హక్కులపై ఉన్న అభ్యంతరాలను పరిష్కరించి, పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం త్వరితగతిన భూసేకరణ చేయనున్నట్లు భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.ఆంజనేయులు తెలిపారు. మండలంలోని రెడ్డి గణపవరంలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం మంగళవారం భూసేకరణ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె ఆంజనేయులు మాట్లాడుతూ చింతూరు డివిజన్ లోని కూడలిపాడు, టేకుల బోరు, కన్నాయి గూడెం గ్రామాల పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వాసితుల కోసం రెడ్డి గణపవరం ప్రాంతంలో భూసేకరణ చేయనున్నట్లు చెప్పారు. ఈ భూ సేకరణ కోసం 611.64 ఎకరాల భూమికి ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇచ్చినట్లు చెప్పారు. ఈ ప్రిలిమినరీ నోటిఫికేషన్ పై నిర్వహించిన గ్రామసభలో 200 ఎకరాల వరకు అభ్యంతరాలు గ్రామ సభ దృష్టికి వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ అభ్యంతరాలపై సర్వేనెంబర్ ప్రకారం రైతు వారీగా విచారణ చేసిన తదుపరి భూ సేకరణ జరుగుతుందని వివరించారు. రానున్న వర్షాకాలం నాటికి చింతూరు డివిజన్ లోని కూడలిపాడు, టేకులబోరు, కన్నాయిగూడెం నిర్వాసితులకు పునరావాసం కల్పించవలసి ఉందని చెప్పారు. ఈ గ్రామ సభలో స్థానిక తహసిల్దార్ టి వి. చలపతిరావు, చింతూరు డిప్యూటీ తహసిల్దార్ కె.శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ జి. మణిదీప్, సర్వేయర్ ఎ.సందీప్ కుమార్, ఉప సర్పంచ్ భౌమరాజు సత్యనారాయణ రాజు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంతో పాలకొల్లు -పెనుమదం రహదారి నిర్మాణాల పనులు

పర్యవేక్షిస్తున్న ఆర్ అండ్ బి డి ఈ బి వి రమణ



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు- పెనుమదం మధ్యలో సిసి రహదారి నిర్మాణాలు చురుకుగా సాగుతున్నాయి. ఈ రహదారి నిర్మాణానికి మంత్రి నిమ్మల రామానాయుడు రూ 1.20 కోట్లు నిధులను మంజూరు చేశారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నిర్మాణ పనులను డిఇ బివి రమణ, ఏఈ మూర్తి స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. వారం రోజుల్లో పూర్తవుతాయని డియి రమణ తెలిపారు. రహదారి నిర్మాణం పట్ల పాలకొల్లు పెనుమదం, గుమ్మలూరు తదితర గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధులకు, వితంతువులకు చీరల పంపిణీ

### ముఖ్యఅతిథులుగా విచ్చేసిన రెవరెండ్ డా.పి.బాల,ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు రెవరెండ్ డా.పి.జీవన్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు



గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ ఆధ్వర్యంలో వృద్ధాప్య మహిళలకు, వితంతువులకు చీరల పంపిణీ కార్యక్రమం వంగాయగూడెంలో నిర్వహించారు. క్రిస్మస్ పర్వదినని పురస్కరించుకొని సొసైటీ వ్యవస్థాపక అధ్యక్ష,కార్యదర్శులు సొంగ. మధుసూదనరావు,యర్రా.జయదాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన సెయింట్ జాన్స్ బిఈడి కాలేజ్ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ పి. బాల మాట్లాడుతూ స్థాపించిన ఏడాది కాలం నుండి సొసైటీ తరఫున కాలాలకు అనుగుణంగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. దివ్యాంగులకు, వితంతువులకు, ఆదరణ లేని విద్యార్థినీ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నరని బాల అన్నారు. ప్రముఖ దైవజనులు.ఇన్నోవా నెవ్ టిప్స్ సొసైటీ వ్యవస్థాపకులు.ఆల్ ఇండియా పాస్టర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు రెవరెండ్ డా.పి.జీవన్ కుమార్ మాట్లాడుతూ గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ స్థాపించి.బదులు ఆశించకుండా సేవలందించడం ఏసుక్రీస్తు చూపిన మార్గంలో వృద్ధులకు సహాయం అందించడం అభినందనీయమని అలాగే పలు వ్యాధులకు గురై మంచానికే పరిమితమైన వారికి,అగ్నికి ఆహుతై ఇళ్లు కోల్పోయిన వారికి,సంచార బిక్షటన చేసుకునే వారికి దుస్తులు,అల్పాహారం, బట్టలు, నిత్య వసర సరుకులు మరియు పాత్రలు, కాస్మో టిక్, విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, చలికాలంలో దుప్పట్లు,ఇలాఎన్నో సేవా కార్యక్రమాలు దాతల సహకారంతో నిర్విరామంగా నిర్వహించటం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ తంగెళ్ల రాము,మాజీ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగ సందీప్,ఏసిటిఓ మాముడూరి మహంకాళి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రెండు పోలియో చుక్కలుతో అంగవైకల్యం నుండి రక్షించవచ్చు

### డిప్యూటీ డి ఎం హెచ్ ఓ. డాక్టర్ వి వరప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నవ్య జీవన్ ఆధ్వర్యంలో మూడవ రోజు పల్స్ పోలియో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ సర్వేను డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి వరప్రసాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి డాక్టర్ నవ్య జీవన్ ను పల్స్ పోలియో కార్యక్రమం పై వివరములు అడిగి 100% పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు.. అనంతరం లంకల కోడేరు టు సచివాలయ పరిధిలో ఉప్పరగూడెం లో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమంలో తనిఖీ చేసి పోలియో చుక్కలు వేయించుకోని వారి వివరములు అడిగి తెలుసుకుని ఆన్లైన్ డేటా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఏ ఒక్క బిడ్డను పోలియో చుక్కలు వేయకుండా వదిలిపెట్ట రాదని ఎ ఎన్ ఎం లకు. ఎం ఎల్ హెచ్ పి లకు తెలియజేశారు. డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ ఇప్పటివరకు 100% మంది పిల్లలకు పోలియో చుక్కలు చుక్కలు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గమిని దినేష్. ఆరోగ్య విస్తరణ అధికారి గుడాల హరిబాబు. కమ్యూనిటీ హెల్త్ అధికారి కే బి కే రమేష్ రెడ్డి . పి హెచ్ ఎన్ పి. ఎలిజిబెత్..సూపర్వైజర్ ఎస్ కె అమలేశ్వర రావు. హెల్త్ అసిస్టెంట్లు దివాకర్ బాబు. టి హరిబాబు. ఏఎన్ఎం రత్నకుమారి. ఎం ఎల్ హెచ్ పి మార్త . ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దక్షిణపు వీధి జాతర అమ్మవార్లను దర్శించుకున్న అయ్యన్నపాత్రుడు



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక దక్షిణపువీధి సర్వజన సమ్మేళన జాతర అమ్మవార్లను దర్శించుకోవడానికి జాతర మేడల వద్దకు విచ్చేసిన శాసనసభా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసిన నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ ఎం ఆర్ పెదబాబు, అనంతరం మంత్రి అమ్మవార్లను దర్శించుకుని రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ, సంతోషంగా ఉండాలని అమ్మవారు ఆశీస్సులు రాష్ట్ర ప్రధానమంత్రి పై ఉండాలని ఆకాంక్షించారు. జాతర మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, మాజీ ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్, జాతర కమిటీ సభ్యులు భారీగా పాల్గొన్నారు

## దివ్యాంగులకు నాణ్యమైన సేవలే లక్ష్యం

### హీల్ సీఈఓ అజయ్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, ఆగిరిపల్లి



గుంటూరుకు చెందిన చుండూరి కోటయ్య-రామశేషమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారంతో ఆగిరిపల్లి మండలంలోని తోటపల్లి గ్రామంలో ఉన్న హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో 15 మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్లను అమర్చినట్లు హీల్ సీఈఓ కూరపాటి అజయ్ కుమార్ తెలిపారు. పుట్టుకతో గానీ, ప్రమాదాల వల్ల గానీ శరీర అవయవాలు కోల్పోయిన దివ్యాంగులకు హీల్ సంస్థ అందిస్తున్న హైటెక్ కృత్రిమ కాళ్లు తక్కువ బరువుతో ఉండి ఎక్కువకాలం మన్నికగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు చుండూరి కోటయ్య చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 67 మంది దివ్యాంగులకు 72 కృత్రిమ కాళ్లు అందజేశామని, హీల్ సంస్థ తరపున మొత్తం 838 కృత్రిమ కాళ్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన చుండూరు మధుసూదనరావు, బుజ్జమ్మలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు ఆర్. రమేష్, పిన్నమనేని మెడికల్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ డా. చాపరాల మాధవరావు, డా. సి.హెచ్. పుష్ప, హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్, కార్యదర్శి తాతినేని లక్ష్మీ, సీనియర్ టెక్నీషియన్ కె. చిన్నా, కృత్రిమ అవయవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## యువత, రైతాంగం సహా అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుంది.

-ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

పేద వర్గాలతో పాటు యువత, రైతాంగం సహా అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని, గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం మెరుగైన విద్య వైద్య సేవలను అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## వేలేరుపాడు పోలీస్ ఆధ్వర్యంలో రామవరం లో నేడు మెగా వైద్య శిబిరం.




ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

మండలంలోని రామవరం గ్రామంలో బుధవారం జిల్లా పోలీస్ ఆదేశాల మేరకు ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ వారి సహకారంతో మెగా వైద్య శిబిరం నిర్వహించడం ఉన్నట్లు ఎస్సై నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో నిరుపేదలందరికీ అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం నాలుగు గంటల వరకు వైద్య శిబిరం కొనసాగనున్నదన్నారు.

## ఎయిర్ డిసాస్టర్ ప్రాజెక్ట్‌తో రాష్ట్ర స్థాయికి శోభనాపురం విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి




ఏలూరులోని సుబ్బమ్మ దేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ఆగిరిపల్లి మండలం శోభనాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారని మండల విద్యాశాఖాధికారి ఎస్. హెబెల్ తెలిపారు. ఇటీవల అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదాన్ని ఆధారంగా చేసుకుని, పైలట్ ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే ఐఆర్ ప్రాక్సిమిటీ సెన్సార్ ద్వారా ప్రయాణికులను రక్షించే విధానాన్ని “ఎయిర్ డిసాస్టర్” ప్రాజెక్ట్‌గా విద్యార్థులు ప్రదర్శించారని వివరించారు. విద్యార్థిని హేమశ్రీ ప్రాజెక్ట్‌ను స్పష్టంగా వివరించిన తీరు జిల్లా స్థాయి న్యాయనిర్ణేతలను ఆకట్టుకుందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యామిని కృష్ణప్రియ తెలిపారు. విద్యార్థులకు మార్గనిర్దేశం చేసిన సైన్స్ ఉపాధ్యాయురాలు జి. సుధారాణిని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ దాసరి రామ్ ప్రసాద్, ఎంఈఓ 1,2- ఎస్ ఏబేలు, ఆనంద్ కుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
బుధవారం 24, డిసెంబర్ 2025

# సంక్రాంతి సంబరాలు సర్ ఆర్ధర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలి

## కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

కోనసీమ సంక్రాంతి సంబ రాలు సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఉత్సవాల ను జనవరి 11 నుండి 13వ తేదీ వరకు అత్యంత వైభ వం అంగరంగ వైభవంగా ప్రశాంత వాతావ రణంలో జయప్రదం చేయాలనిజిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశిం చారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆర్డీవో పర్యాటక జలవనరులు పోలీస్ అధి కారులతో సమావేశం నిర్వహించి కోనసీమ సంక్రాంతి సంబరాల ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షించారు. జన వరి 11వ తేదీ ఉదయం ఏడు గంటల నుండి ఆత్రే యపురం కాలువ లాకులు నందు స్విమ్మింగ్ పోటీలు ప్రారంభిస్తారని ప్రథమ బహుమతిగా రూ 8 వేలు, ద్వితీయ బహు మతిగా రూ 6 వేలు, తృతీయ బహుమతిగా రూ 4 వేలు ప్రకటించినట్లు తెలిపారు. అదే రోజు ఉదయం 9 గంట ల నుండి రంగోలి ముగ్గుల పోటీలు ఆత్రేయపురం ప్రధాన రహదారిపై నిర్వహించి ప్రథమ బహు మతిగా రూ 20 వేలు, ద్వితీయ బహు మతిగా రూ 10 వేలు, తృతీయ బహుమతిగా రూ. 5 వేలు ప్రకటించారన్నారు. జనవరి 13 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఆత్రేయపురం కెనాల్ వద్ద గాలిపటాల పోటీలు ప్రారం భిస్తారని వీటిలో గెలుపొందిన విజేతలకు ప్రథ మ బహుమతిగా రూ 6 వేలు, ద్వితీయ బహు మతిగా రూ 4 వేలు, తృతీయ బహుమతిగా 3 వేలు ప్రకటించనున్నట్లు తెలిపారు. కోనసీమ సంక్రాంతి సంబరాలు గోదావరి ట్రోఫీ డ్రాగన్ బోట్ ఫెస్టి వల్ జనవరి 12 13 తేదీల లో ఆత్రేయపురం కాలువ లొల్ల లాకులు డౌన్ స్ట్రీమ్ నందు ఉచ్చిలి దేవా లయం నుండి బ్రిడ్జ్ వరకు నిర్వహిం చడం జరుగుతుందని ఈ డ్రాగన్ బోట్ ఉత్సవ పోటీలలో కేరళ తమిళ నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి సుమారు గా 28 టీములు పాల్గొని అవకాశం ఉంద న్నారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో గెలు పొందిన బృందానికి రూ 2 లక్షలు , ద్వితీయ స్థానంలో గెలుపొం దిన బృందానికి లక్ష రూపాయలు బహు కరించడం జరుగుతుంద న్నారు. ఈ సంక్రాంతి సంబరాలలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జనవరి 11 వ తేదీ రాత్రి 7 గంటలకు సినీ ఆర్కెస్ట్రా కార్యక్రమం ఆత్రేయపురం హైస్కూల్ గ్రౌండ్ నందు నిర్వహించడం జరుగుతుం దన్నారు. అదే విధంగా 12 వ తేదీ రాత్రి 7 గంటల నుండి బాండ్ సేహరి మ్యూజికల్ కార్య క్రమం ఉంటుందన్నారు. పర్యాటక శాఖ ద్వారా రెం డు స్పీడ్ బోట్లు రెండు జెట్ స్పీడ్ బోట్లు రాక పోకలకు అనువుగా జెట్టిని ఏర్పాటు చేయాల న్నారు. శాఖల సమన్వయంతో మూడు రోజు లు కార్యక్ర మాలు పర్యవేక్షణకు ఇన్చార్జిలను నియమించాలన్నారు. ఈ సంబరాలలో పాల్గొ నేందుకు రోజువారీగా వచ్చే పర్యా టకుల సంఖ్యకు అనుగుణంగా పార్కింగ్, మొబైల్ టాయిలెట్లు, పర్యాటకుల ఆరోగ్య భద్రత కై పీహెచ్ఈ వైద్యులతో కూడిన వైద్య శిబిరాలు లాకుల వద్ద హై స్కూల్ వద్ద ఏర్పాటు చేయా లన్నారు. ట్రాఫిక్కు జాము కు అవకాశం లేకుండా నియంత్రణ చర్యలు పటిష్టం చేయాలన్నారు. పంచాయతీ సిబ్బంది ద్వారా నిత్యం పారిశు ధ్యాన్ని మెరుగుపరచాలన్నారు. ఈత పోటీలకు గాను జిల్లా స్పోర్ట్స్ డెవల ప్మెంట్ అథారిటీ వారి పర్యవేక్షణలోడ్రిల్ మాస్ట ర్లను నియమించి అవాంఛనీయ సంఘటనల కు తావు లేకుండా చర్యలు బలోపేతం చేయా లన్నారు మత్స్యశాఖ అధికారులు మూడు పడవలను లైఫ్ జాకెట్లతో సహా సిద్ధం చేయాలన్నారు స్పేస్ మీడియా వారు మొత్తం ప్రక్రియను డాక్యుమెంటేషన్ చేసి సమర్పించా లని ఈ డాక్యుమెంట్ ఆధారంగా భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను నిర్దేశించు కోవడం జరుగుతుందన్నారు. ఆత్రేయపురం వాడపల్లి గ్రామాల విశిష్టత పై ఆడియో సాంగ్ రూపొందించి సామాజిక మాధ్యమాలలో ప్రమోట్ చేయాలన్నారు. రంగోలి పోటీల లో పాల్గొనేం దుకు ఇప్పటివరకు 100 మంది మహిళలు నమోద యినట్లు తెలిపారు. వచ్చిన అతిథులకు రావులపాలెం సి ఆర్ సి సిరి గార్డెన్స్ తదితర ప్రదేశాల్లో వసతి కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో కొత్త పేట ఆర్డిఓ పి శ్రీకర్, జిల్లా పర్యా టక అధికారి అన్వర్, డి.ఎస్.పి ఏ మురళీమోహా న్, ఎంపీడీవో వెంకట రామన్ మత్స్యశాఖ ఏడి వర్ధన్ జలవ రుల శాఖ ఎస్సీ గోపి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్రేయపురం మండలంలో అక్రమ లే-అవుట్ల కలకలం

## పంచాయతీ నిబంధనల ఉల్లంఘన - ఎమ్మెల్యే పేరు చెప్పి అధికారులను బెదిరింపులు.






ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

ఆత్రేయపురం - కొత్తపేట నియోజకవర్గ పరిధి లో పంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా, సంబంధిత శాఖల అనుమతులు లేకుండానే అక్రమ లే-అవుట్లు విస్తరిస్తున్నాయన్న ఆరోప ణలు తీవ్రంగా వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యం గా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయా నికి వెళ్లే ప్రధాన మార్గంలో, లొల్ల, ర్యాలి గ్రామ చివారు లక్ష్మీపోలవరం మొదలైన గ్రామాల్లో వెలుస్తున్న లే-అవుట్లన్నీ అక్రమ మేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక ప్రజల కథనం ప్రకారం, వ్యవసాయ భూముల ను ఎలాంటి అనుమతులు లేకుండా నివాస స్థలాలుగా విభజించి ప్లాట్లుగా విక్రయిస్తున్నా రు. డీటీసీపీ, గ్రామపంచాయతీ, రెవెన్యూ శాఖల అనుమతులు పొందకుండానే రహదా రులు, డ్రైనేజీలు ఉన్నట్లు చూపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా లే-అవుట్ అను మతి పొందాలంటే ప్లాన్ డిజైన్కు పంచాయతీ ఆమోదం తీసుకోవడంతో పాటు, కామన్ సైట్, వాటర్ ట్యాంక్, ఆటస్థలం వంటి కనీస మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది. అయితే ఇలాంటి ఏ సదుపాయాలు లేకుండానే స్థలాల విక్రయాలు జరుపుతున్నారని స్థానికు లు ఆరోపిస్తున్నారు. దీంతో ఈ ప్లాట్లు కొను గోలు చేసిన వారు భవిష్యత్తులో రిజిస్ట్రేషన్, నిర్మాణ అనుమతులు, మౌలిక వసతుల కల్పన విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే అనుమతులు లేని లే-అవుట్లను కొనుగోలు చేయవద్దని అధికారులు పలుమా ర్లు హెచ్చరించినప్పటికీ, అక్రమ కార్యకలా పాలు నిరంతరం కొనసాగుతుండటం గమనార్హమని స్థానికులు అంటున్నారు. అక్రమ లే-అవుట్లపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా, అక్రమ లే-అవుట్ల నిర్వాహకులను పంచాయతీ రెవెన్యూ సిబ్బంది ప్రశ్నించగా, ఈ లే-అవుట్ల స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కి సంబంధించినవేనని చెప్పి వారిని బెదిరింపుల కు పాల్పడుతున్నారని సమాచారం. పంచాయ తీ సిబ్బంది అక్రమ లే-అవుట్ల వద్ద ఏర్పాటు చేసిన హెచ్చరిక ఫ్లెక్సీలను సైతం లే-అవుట్ నిర్వాహకులు తొలగించిన ఘటనలు చోటుచేసుకున్నాయని అధికారులు వెల్లడించా రు. దీనికి సంబంధించిన ఫోటోలు, ఆధారాలు తమ వద్ద ఉన్నాయని వారు పేర్కొన్నారు. మరోవైపు, అక్రమ లే-అవుట్ల నిర్వాహకులు ఒక సిండికేట్గా ఏర్పడి, అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొందరు నేతలు కలిసి ఈ వ్యవహారాన్ని నడుపుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో ప్రతిపక్షానికి చెందిన వారికి సుమారు 90% శాతం వాటా ఉండగా, ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అధికార పార్టీకి చెందిన ఒక నాయకుడికి 10% శాతం వాటా ఉన్నట్లుందని స్థానికంగా చర్చ జరుగుతోంది. అనుమతుల గురించి అధికారులు ప్రశ్నిస్తే, "మాతో పాటు ఎమ్మెల్యేకు కూడా వాటా ఉంది" అంటూ బహిరంగంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని పంచాయతీ సిబ్బంది వాపోతున్నారు. ఈ వ్యవహారం మొత్తం పైస్థాయి అధికారుల దృష్టికి వెళ్లడంతో, కొత్తపేట నియోజకవర్గంలో అక్రమ లే-అవుట్ల వ్యవహారం ఎటువైపు మలుపు తిరుగుతుందన్నదో ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇటువంటి లే - అవుట్ల నియోజకవర్గంలో రావులపాలెం మండలం, ఆత్రేయపురం మండలంలోనే అధికసంఖ్యలో వెలుస్తుండడం విశేషం.

## రెడ్డి సుబ్రహ్మణ్యం, అనంత కుమారి దంపతులను మర్యాదపూర్వకంగా కలిసిన గంధం పల్లంరాజు



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కొత్తపేట - డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నూత నంగా నియమితులైన గంధం పల్లంరాజు మంగళవారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఏపీ బీసీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి దంపతులను కొత్తపేటలో వారి స్వగృహం నందు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పల్లంరాజు రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి, భవిష్యత్ కార్యాచరణపై వారి నుంచి దిశానిర్దేశం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమలా పురం మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నా రు. కొత్త పదవిని చేపట్టిన పల్లంరాజుని రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు అభినందిస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

## ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

స్థానిక రామచంద్రాపురం భాష్యం పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ పి. భాస్కర్ రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మన రైతులు పడే కష్టాలు, రైతులకు అందగా ఉండాలి, మరియు రైతుల గొప్పతనాన్ని విద్యార్థులకు సవివరంగా తెలియజేశారు. మనం మంచి ఆహారాన్ని తీసుకుంటున్నా మంటే అది వారి గొప్పతనమని, రైతులకు సకాలంలో నీరు, ఎరువులు అందే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేశారు.నిజమైన రాజు రైతు అని, రైతును భారతదేశానికే కాదు ప్రపంచానికే వెన్నెముక అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు రైతు వేషధారణలో అందరినీ అలరించారు. తదుపరి చిన్నారులను పొలాల్లోకి సందర్శనకు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జి. శాంతి మరియు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆహ్లాదకరంగా పార్కుల అభివృద్ధి

### -కమిషనర్ రాహుల్ మీనా



ప్రజా భూమి ప్రతినిధి-రాజమహేంద్రవరం

నగర ప్రజలకు ఆరోగ్యంతో పాటు చక్కటి ఆహ్లాదాన్ని పంచే విధంగా పార్కులను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. మంగళవారం గాదాలమ్మ నగర్, సాయిదీపక్ నగర్, మోరంపూడిలోని పలు పార్కులను ఆయన సందర్శించారు. పార్కు లో జరుగుతున్న అభివృద్ధి పనులు, గ్రీనరీని పరిశీలించారు. ప్రజల విశ్రాంతి, వినోదానికి అనువుగా పార్కులను అభివృద్ధి చేయాలని.. పనుల నాణ్యతను కాపాడుతూ త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పార్కుల రక్షణకు కాంపౌండ్ వాల్స్, టాయిలెట్లు, వాకిం గ్ ట్రాక్, అవసరమైన బెంచీల ఏర్పాటుతో పాటు పూర్తిస్థాయి ఆధునీకరణకు చర్యలు తీసుకో వాలన్నారు. ఈ సందర్భంగా ఓపెన్ జిమ్ పరికరాలు, పిల్లల ఆట వస్తువుల నాణ్యతను పరిశీలించారు. అలాగే పార్కుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం కోరుకొండ రోడ్డులో 300 పంపింగ్ లైన్ మరమ్మతు పనులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఈఈలు మదర్సా అలీ, మాధవి, ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది ఉన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం



ఇది మంచి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి ఎవరైనా ఉన్నారు అంటే అది మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్ కుమార్ అన్నారు. మన రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి పిలుపు సమయంలో వరద ముంపులో ఉన్న ప్రజల కష్టాలను చూసిన ఆమె, మీకు అండగా నేనున్నాను అని ఇచ్చినటువంటి హామీ ప్రకారం, ప్రతి కుటుంబానికి మూడు వేల రూపాయలు ఇవ్వాలని అసెంబ్లీలో చెప్పగా, కొద్దిగా ఆలస్యమైనా గాని జీవో తీసుకువచ్చిన ఘనత మన ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవిదని, వరద బాధితుల సమస్యలను తెలుసుకొని కుటుంబానికి మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించేందుకు జీవో విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవికి మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని బొర్రా నరేష్ కుమార్ అన్నారు.

### 104 ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం

# నిరసన ధర్నా, మెమోరాండం సమర్పణ



ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.

ఆంధ్రప్రదేశ్ 104 ఎం ఎం యూ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు వారి సమస్యల సాధన కోసం మంగళవారం రంపచోడవరం డివిజన్ ఐటీడీఏ పీఓ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం పీఓ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మట్ల వాని, 104 ఉపాధ్యక్షులు కొట్ల పవన్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్ర దేశ్ 104 ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 104 లో పనిచేస్తున్న సమ స్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ లో అన్ని జిల్లాల్లో కూడా 104 ఉద్యోగులు మాస్ లీవ్ లు పెట్టుకొని ఈ రోజు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టటం జరిగిందని అన్నారు. భవ్య యాజమాన్యం 104 ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేస్తుందనీ, ఉద్యోగులకు సమస్యలు పెరిగిపో యాయి, ఎన్ని సార్లు యాజమాన్యం ని కలిసి సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం చేసి నా ఫలించలేదు, కావున తప్పని పరిస్థితి లో 104 ఉద్యోగులు రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. డిసెంబర్ 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు ముందస్తు నోటీసు జారీ చేసి వివిధ రూపాల్లో మా నిరసన కార్యక్రమాలు చేస్తున్నాము, మా సమస్యలు పరిష్కారం కాకపోతే మరింత ఆందోళన కార్య క్రమాలు నిర్వహిస్తాం అని తెలిపారు. భవ్య యాజమాన్యం తగ్గించిన వేతనాలు సవరించి పూర్తి వేతనాలు చెల్లించాలని, దానితో పాటు గా ప్రభుత్వం కూడా జీతాలు పెంచే ఆలోచన చెయ్యాలని, తొలగించిన క్యాజువల్ లీవ్ లు పునరిద్ధరించాలని, ప్రభుత్వ సెలవు 104 కి కూడా వర్తింప చెయ్యాలని, తొలగించిన బఫర్ సిబ్బందిని తిరిగి నియమించి ఉద్యోగుల మీద పని ఒత్తిడి తగ్గించాలని, ఇప్పుడున్న ఫూల్ విధానం సరి అయింది కాదు కావున పునరా లోచన చెయ్యాలని,104 లో పనిచేస్తూ 5 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న డ్రైవర్ లకు ఫ్లాట్ అమలు కి చర్యలు తీసుకోవాలని, 104 డేటా ఎంట్రీ ఆపరేటర్ కి ప్రభుత్వ జెట్ సోర్సింగ్ జీవో నెంబర్ 7. ప్రకారం 18,500 వేతనాలు ప్రభుత్వం సవరించాలనీ, భవ్య యాజమాన్యం 104 మీద చేస్తున్న చర్యలు మీద ప్రశ్నించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీద అక్రమ సస్పెన్షన్ రద్దు చెయ్యాలని, 104 ఉద్యోగులు కి నియామక పత్రాలు 7 నెలలు పూర్తి అయినా ఇప్పటికి భవ్య యాజమాన్యం అందచేయ్యలేదు వెంటనే ఏర్పాటు చెయ్యాల నీ, ఉద్యోగులు కి జీత భత్యాలు వివరాలు తెలిపే పే స్లిప్ లు ఇచ్చేలా చర్యలు తీసుకోవా లనీ, ప్రజలకు మండలు 104 వాహనము లో తగినన్ని సరఫరా చెయ్యాలని తదితర సమస్యలను మెమోరండంలో సమర్పించి అందించటం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం %0% చింతూరు డివిజన్ పరిధిలోని 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి తెప్పోత్సవం కోసం బోటు పర్మిషన్ ఇప్పించాలని పీఓకు వినతి

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం



ఏజెన్సీ ప్రాంతంలోని రెండవ భద్రాద్రిగా పేరు గాంచిన, శబరి గోదావరి జీవ నదుల సంగమ తీరంలో మండలంలోని శ్రీరామగిరి గ్రామం వద్ద గల పురాతన దేవాలయంలో వేలసి యున్న శ్రీ సుందర సీతారామచంద్ర స్వామి వారి దేవాలయం నందు జరగబోవు ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా తెప్పోత్సవం నిర్వహించేందుకు బోటు పర్మిషన్ కోసం మంగళవారం చింతూరు ఐటిడిఏ పీఓ కు ఎండోమెంట్ సభ్యులు, కూటమి నాయకులు, ఆలయ చైర్మన్ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పిఓ శుభం నొక్వాల్, ఏ.ఎస్.పి బొడ్డు హేమంత్ ను కలిసి తెప్పోత్సవం కొరకు బోటు పర్మిషన్ అలానే బందో బస్తు విషయమై వారితో మాట్లాడి వారిని కూడా తెప్పోత్సవం, స్వామివారి ఊరేగింపు కార్యక్రమానికి రావాలని కోరారు. ఈ కార్యక్ర మంలో శ్రీరామగిరి దేవాలయ కమిటీ చైర్మన్ పెండ్యాల సుదర్శన్ రావు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మలకాల సాయికృష్ణ, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బీరకా సూర్య ప్రకాష్ రావు, బిజెపి మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, దేవాలయ ఎండోమెంట్ అధికారి సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ విద్యానికేతన్ లో ఆకర్షణీయంగా జరిగిన రైతు దినోత్సవ వేడుకలు



ప్రజాభూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు మంగళవారం జాతీయ రైతు దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ నిర్మలాదేవి మాట్లాడుతూ... రైతు యొక్క జీవనశైలిని, వారు అహర్నిశలు కష్టపడి దేశానికి చేస్తున్న సేవలను వారు పడే శ్రమను గురించి, విద్యార్థులందరికీ వివరించారు. ప్రతి సంవత్సరం డిశంబర్ 23వ తేదిన రైతుల దినోత్సవం జరుపుకుంటామన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ శెట్టిపి సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు దేశానికి వెన్నెముక అని పేర్కొన్నారు. రైతు యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులు రైతుల వేషధారణలో వారు చేసే పనులను, వారి కష్టాన్ని, వ్యవసాయ ఆధునిక పద్ధతులను గురించి ఎంతో చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ శ్రీమతి నిర్మలాదేవి, డైరెక్టర్లు శెట్టిపి సూర్యప్రకాష్ రెడ్డి, శెట్టిపి పద్మ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రిషి విద్యాలయంలో వినూత్నంగా రైతు దినోత్సవ కార్యక్రమం



ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయంలో రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు పొలానికి వెళ్లి సాగు పనుల్లో పాల్గొన్నారు. విద్యార్థులు నేల దున్నడం, విత్తనాలు నాటడం వంటి వ్యవసాయ పనులు చేసి రైతుల కష్టాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతుల ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేశారు. రైతుల శ్రమ వల్లే సమాజం నిలబడుతోందని, రైతులను గౌరవించాల్సిన అవసరం ఉందని విద్యార్థులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీన్ భాస్కర్ మాట్లాడుతూ.. రైతులు దేశానికి ఆధారస్తంభాలని, విద్యార్థులు చిన్ననాటి నుంచే వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ మాట్లాడుతూ.. రైతుల శ్రమను గుర్తించి, వారి సేవలను గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. సీఏఓ రవీంద్ర మాట్లాడుతూ.. వ్యవసాయం భారతదేశానికి ప్రధాన ఆధారం అని, రైతులు లేకుండా జీవితం ఊహించలేమని చెప్పారు. వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు ప్రాయోగిక అనుభవం కూడా పొందాలని, ఇలాంటి కార్యక్రమాలు జీవితానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ రంగా రెడ్డి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

# ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి -సిఐటియూ విస్తృత ప్రచారం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

విశాఖపట్నంలో ఈ నెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా సిఐటియూ మహాసభలను జయప్రదం చేయాలని కార్మిక సంఘం నాయకులు మంగళ వారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. హిందూపురం రూరల్ మండల పరిధిలోని తూముకుంట పారిశ్రామిక వాడలో గార్మెంట్స్ మహిళలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా అధ్యక్షులు జడ్పీ శ్రీనివాసులు, జిల్లా ప్రధాన జీఎల్ నరసింహులు, కోశాధికారి సాంబ మాట్లాడుతూ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియూ నిరంతరంగా పోరాటాలు చేయడం జరుగుతోందన్నారు. ఆలిండియా మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తీర్మానాలు చేసి అందుకు అనుగుణంగా ప్రజా పోరాటాలను చేయడం జరుగుతుందన్నారు. మహాసభలకు అధిక సంఖ్యలో కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము, కె.వి.పి.ఎస్ రమణ, కిరణ్, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి మురళి, చంద్ర, శ్రీరాములు, గోపాల్, పరిగి మండలం కన్వీనర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైకిల్ పోలో గేముకు ఎంపికైన యశోద పాఠశాల విద్యార్థులు

ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం పట్టణం శ్రీ లక్ష్మీ చెన్నకేశవపురం వద్ద ఉన్న యశోద పాఠశాల విద్యార్థులు జాతీయ సైకిల్ పోలో గేమ్ కు ఎంపిక అయ్యారని పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26వ తేదీ నుంచి 29వ తేదీ వరకు బీహార్లో జరుగుతున్న జాతీయ సైకిల్ పోలో గేమ్ కు ఆంధ్రప్రదేశ్ టీమ్ కు అశోక్ ,శ్రీనివాస్, శివ, సురేష్, అభిలాష్ ఎంపిక కావడం జరిగిందని అన్నారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్ తో పాటు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి రేవంత్, యశోద పాఠశాల ప్రిన్సిపాల్ అనూప్ కుమార్ ఈ విద్యార్థులకు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.




# ముక్కోటి ఏకాదశి మహోత్సవానికి సర్వం సిద్ధం

- సూర్య చంద్ర అభయ ఆంజనేయ స్వామి ఆలయ ఉత్తర ద్వారం దర్శనానికి విశేష ఏర్పాట్లు
- ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు
- ఉత్తర ద్వారం ప్రవేశంతో లభించే పుణ్యఫలాలు
- భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు
- 29-30 తేదీల్లో రాత్రి, వేకు జామున ప్రత్యేక కైంకర్యాలు
- ఆలయ అభివృద్ధిలో భాగంగా నూతన ఏర్పాట్లు, సౌకర్యాలు
- సూర్యచంద్ర అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో

**శుభఫలితాల విశ్వాసం**

ముదిగుబ్బ, డిసెంబర్ 23:

ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ముదిగుబ్బ మండలం పాత ఊరులో వెలసిన పురాతన శ్రీ సూర్యచంద్ర అభయాంజనేయ స్వామి దేవాలయం భక్తులతో కిటకిటలాడనుంది. ఈ పవిత్ర సందర్భంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా స్వామివారి ఆలయంలో ఉత్తర ద్వారం దర్శనాన్ని ఏర్పాటు చేయడంతో విశేషంగా మారింది. ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇటీవల చేపట్టిన పలు కార్యక్రమాల్లో భాగంగా, భక్తుల సౌకర్యార్థం ఆలయ ప్రాంగణంలో పెద్దఎత్తున షెడ్లు నిర్మించి వందలాది మంది భక్తులు సేదతీరేందుకు ఏర్పాట్లు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ప్రత్యేక పూజలు, కైంకర్యాలు ఈ నెల 29వ తేదీ రాత్రి నుంచి మొదలుకానున్నాయి. స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకాలు, అలంకార సేవ, హనుమాన్ చాలీసా పారాయణ, ప్రత్యేక నైవేద్యాలు, మహాహారతి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ పురోహితులు తిరుచానూరు రంగ చార్యులు తెలిపారు. ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేయడం వల్ల పుణ్యఫలాలు అధికంగా లభిస్తాయని శాస్త్రోక్త నమ్మకం ఉందని ఆయన వివరించారు. భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు మండల వ్యాప్తంగా మాత్రమే కాకుండా, చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు కమిటీ తెలిపింది. దర్శన క్యూలు, త్రాగునీరు, వెలుతురు, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గోనుగుంట్ల రామాంజనేయులు తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వారం



దర్శనం చేయడం వల్ల సకల పాపాలు నశించి, ఆంజనేయస్వామి కృపతో ఆరోగ్యం, ఐశ్వర్యం, మనశ్శాంతి లభిస్తాయని భక్తుల విశ్వాసం. భక్తులకు ఆలయ కమిటీ విజ్ఞప్తి... ముదిగుబ్బ పాతఊరుతో పాటు మండల ప్రజలందరూ తప్పనిసరిగా 29వ తేదీ రాత్రి, 30వ తేదీ



వేకుజాము శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం ప్రవేశాన్ని పొంది స్వామివారి ఆశీస్సులు అందుకోవాలని గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

# కంటికి కనిపించే దేవుళ్ళే రైతులు

- నేటితరానికి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి
- రైతు దినోత్సవ వేడుకల్లో పాంచజన్య శ్రీనివాసులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆలయాల్లోకి పోతే దేవుడు కనిపించకపోయినా అతని ప్రతిమ కనిపిస్తుందని... అదే మనం తినే ఆహారాన్ని పండించే రైతు కనిపించే దేవుడని పాంచజన్య శ్రీనివాసులు పేర్కొన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో రైతన్నకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల వస్త్రధారణతో పాటు రైతులు పండించే ఆహార ధాన్యాలను, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, వ్యవసాయానికి ఉపయోగించే పనిముట్ల ప్రదర్శనను పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా ప్రధానంగా నష్టపోయేది రైతలేనన్నారు. పంట వేసినప్పటి నుంచి రైతులు కంటికి రెప్పలా పంటను కాపాడుకొని మార్కెట్ కు తీసుకువస్తే గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం ఎంతో శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి సాధించిన, శాస్త్రవేత్తలు చంద్రమండలాన్ని అధిరోహించినా, ప్రతి ఒక్కరికి వస్త్రాలు అందించేది రైతే అన్నారు. ఇలాంటి రైతన్నలు రైతు కూలీలుగా మారిపోతున్నారన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ రైతన్నలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే రైతు అంటే ఎవరు, ఆ రైతులు పడే కష్టాల గురించి వివరించాలని పాఠశాలలో రైతు దినోత్సవాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇదే విధంగానే ఇకపై విద్యార్థులను పంట పొలాలకు తీసుకువెళ్లి క్షేత్రస్థాయిలో వ్యవసాయంపై విద్యార్థులకు వివరించి, వ్యవసాయంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోశాధికారి నందకుమార్, హెచ్ఎం గాయత్రి, ఏవో భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఈ హెచ్ ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# అవినీతి కోసమే అంచనాలకు మించి టెండర్లు ఆమోదం

- ప్రధాన సమస్యల పరిష్కారంకు ప్రథమ ప్రాధాన్యత
- వాడి వేడిగా పీఏబీఆర్, గొల్లపల్లి నీటి పథకాలపై కౌన్సిల్ లో చర్చ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ రూ. 92 కోట్లు తీసుకురావడం అభినందనీయమని, అయితే అభివృద్ధి పనులకు ఇంజనీర్లు సిద్ధం చేసిన అంచనాలకు మించి అదనంగా రూ. 4 కోట్లు అధికంగా టెండర్ల ఆమోదం అవినీతి కోసమేనని కౌన్సిల్ ప్రతిపక్ష నేత ఆసిఫ్ ఆరోపించారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు 18 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చారు. తొలుత పట్టణ అభివృద్ధి కోసం ఎస్.డి.ఎఫ్ కింద రూ.92.50 కోట్లు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీసుకురావడంపై కౌన్సిల్ తరపున చైర్మన్ రమేష్ కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి సభ్యులందరూ హర్షధ్వానాలతో కృతజ్ఞతలు తెలిపారు. అయితే కౌన్సిల్ ప్రతిపక్ష నేత ఆసిఫ్ అభివృద్ధికి తాము అడ్డు కాదని, మొదటిసారి టెండర్ ఖరారు చేయకుండా రెండవసారి టెండర్ పిలిచి అంచనాలు కన్నా 4. 95 శాతం అధికంగా కోడ్ చేసిన వారికి టెండర్ ఖరారు చేయాల్సిన అవసరం ఏముందన్నారు. దీని ద్వారా పురపాలక సంఘానికి రూ.4 కోట్లు భారం పడుతుందన్నారు. ఈ నిధులు ఉంటే పట్టణం మరింత అభివృద్ధి జరిగేది అన్నారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జునలు మాట్లాడుతూ, టెండర్ ప్రక్రియ మొత్తం ఈఎన్ సి అధికారులు చూశారని, పూర్తి పారదర్శకతతో వ్యవహరించినట్లు వివరించారు. మొదటిసారి టెండర్ లో పాల్గొనడానికి కాంట్రాక్టర్లు ఆసక్తి కనపరచలేదని, అందువల్లే రెండవసారి టెండర్ పిలవడం జరిగిందన్నారు. బాలకృష్ణ ప్రతినిత్యం వహిస్తున్న నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు కరువయ్యారా అని ఆసిఫ్ అన్నారు. పక్కా ప్రణాళికతో ప్రజాధనాన్ని దోచుకోవడం కోసమే ప్రక్రియను ప్రారంభించారని ఆసిఫ్ మరోసారి పేర్కొన్నారు. దీంతో కొద్దిసేపు సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆసియా ఖండంలోనే ఎక్కడా లేని విధంగా రూ.650 కోట్లు ఖర్చు చేసి పీఏబీఆర్ ద్వారా హిందూపురానికి నీటిని నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చారని, ఆయన పేరును తొలగించాలని సమస్య లేకున్నా సమస్యను సృష్టించి అమృత్ పథకం కింద వచ్చిన నిధులను దారి మళ్లించి గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకురావడానికి అంచనాలకు మించి ఖర్చు చేయడంతో పురపాలక సంఘంపై రూ.100 కోట్లకు పైగా భారం పడిందని ఆసిఫ్ అన్నారు. ఈ విషయంలో సభ్యులు ఒకరు ఒకరిపై తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. అనంతరం అజెండాపై చర్చ జరిపి 14 అంశంపై మున్సిపల్ వైస్ చైర్మన్లు జబీవుల్లా, బలరామిరెడ్డి తో పాటు వైసిపి కౌన్సిలర్లు డీసెంట్ ప్రకటించి, నోటీసును చైర్మన్ కు అందించారు. ఇది అంశంపై రోషన్ అలీ ఇచ్చిన డీసెంట్ నోటీసులో అధికారులు,పాలకులు కలిసి అవినీతి పాల్పడ్డారని ఆరోపిస్తూ రాశారు. దీంతో కమిషనర్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నోటీసులో తీవ్ర పదజాలంతో దూషించడాన్ని తప్పు పట్టారు. దీనిని ఖండిస్తూ అధికారులందరూ సమావేశాన్ని బహిష్కరిస్తామన్నారు. దీనికి అధికారపక్షం సైతం అధికారులకు మద్దతు తెలిపారు. చివరకు కౌన్సిల్ ప్రతిపక్ష నేత ఆసిఫ్ తోపాటు కౌన్సిలర్ క్షమాపణలు కోరడంతో వివాదం సద్దుమణిగింది. వివాదాల నడుమ అజెండాలోని అంశాలను ఆమోదం తెలిపారు. సమావేశంలో కౌన్సిలర్లతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.





## వైకాపా నాయకుడి మామిడి తోటకు నిప్పు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

వైకాపా శ్రీ సత్య సాయి జిల్లా బూత్ కమిటీ విభాగం జిల్లా అధ్యక్షులు వాల్మీకి లోకేష్ కు చెందిన మామిడి తోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. హిందూపురం రూరల్ మండలం కొటిపిలో లోకేష్ తనకు చెందిన భూమిలో మామిడి తోటను సాగు చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో తోటలో ఉన్న 186 మామిడి చెట్లు పూర్తిగా కాలిపోయినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం తెలుసుకున్న లోకేష్ కుటుంబ సభ్యులు హుటాహుటిన పొలంలోకి వెళ్లి మామిడి చెట్లను పరిశీలించి తీవ్ర విస్మయానికి గురయ్యారు. తన పై రాజకీయంగా అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడమే కాకుండా, తనపై భౌతిక దాడి చేయడమే కాకుండా, తనకు సంబంధించిన పచ్చని చెట్లను కూడా వదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వైకాపా శ్రేణులు కోరుతున్నాయి. కాగా గతంలో ఇలాంటి సంస్కృతి హిందూపురం ప్రాంతంలో ఉండేది కాదని, ప్రస్తుతం రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగా తోటలకు నిప్పు పెట్టడం, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలతో సాగుదారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

## ఎఫ్.సి. పాసింగ్ హిందూపురంలోనే కొనసాగించాలి-ఏఐటీయూసీ నిరసన




ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలోని ఆర్టీఓ కార్యాలయంలోనే ఎఫ్.సి. పాసింగ్ కొనసాగించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షులువినోద్ కుమార్ మాట్లాడుతూ, శ్రీసత్యసాయి జిల్లాలోనే అత్యధికంగా లారీలు, జీపులు, కార్లు, ఆటోలు, బస్సులు హిందూపురం పట్టణంలోనే ఉన్నాయన్నారు. ప్రస్తుతం వీటి ఫిట్ నెస్ సర్టిఫికెట్ పాసింగ్ కోసం బుక్కపట్నం వెళ్లాల్సి వస్తోందని, దీంతో ఇక్కడి వారితోపాటు చుట్టూ పక్కల ఉన్న వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే స్థానిక ఆర్టీఓ కార్యాలయంలో ఎఫ్.సి. పాసింగ్ కొనసాగించి ఈ ప్రాంత వాసులకు ఊరట కలిగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి బాబు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి, రైతు సంఘంజిల్లా ఉపాధ్యక్షులు చలపతి, ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి.ఆటో యూనియన్ తాలూకా కార్యదర్శి నౌషద్, ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు అన్సార్, బాబా, దస్తగిరి శ్రీనివాసులు చాంద్ బాషా పాల్గొన్నారు.

ప్రజాభూమి
వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7
బుధవారం 24 డిసెంబర్ 2025

# భారత గడ్డపై సిపిఐకి వందేళ్ళు..

- పేదల పక్షాన అలుపెరిగిన పోరాటం చేసేది కమ్యూనిస్టులే
- సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ప్రభుత్వాలపై ఆగ్రహం

ప్రజాభూమి పోరుమామిళ్ల :






భారతదేశ రాజకీయాలలో సిపిఐ పార్టీ వందేళ్ల త్యాగాల, పోరాటాల ప్రజాప్రస్థానం గర్వించదగినదని, పేదల పక్షాన అలుపెరిగిన పోరాటాలు చేసేది కమ్యూనిస్టులే అని, స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని ఎన్డీఏ ప్రభుత్వం నీరుగారుస్తున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు. సిపిఐ వందేళ్ళ వార్షికోత్సవాల సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని తిరుపతి రెడ్డి కాలనీ లోని పార్టీ కార్యాలయం ఆవరణంలో కేశవ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ 1925 , డిసెంబర్ 26 ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ లో సిపిఐ పార్టీ ఆవిర్భవించి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ సిపిఐ నేనన్నా రు. దేశంలో వందేళ్ళ చరిత్ర కలిగిన పార్టీలు సిపిఐ, కాంగ్రెస్ పార్టీలు మాత్రమేనన్నారు దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న అనేక మంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారన్నారు. ఈ పోరాటంలో పాల్గొన్న వారందరూ స్వాతంత్ర్య సమరయోధులుగా గుర్తింపబడ్డారన్నారు. సిపిఐ పేదల భూము కోసం,భుక్తి , విముక్తి కోసం పోరాటాలు చేసిందన్నారు. బ్యాంకుల జాతీయకరణ రాజభరణాలు రద్దు భూ సంస్కరణ చట్టం సాధించిందన్నారు. స్వాతంత్ర్యానంతరం కూడా సిపిఐ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేసిందన్నారు. దేశవ్యాప్తంగా 10 లక్షల ఎకరాలకు పైబడి సాగు భూమిని ప్రజలకు పంపిణీ చేయడం జరిగిందని అదే సమయంలో ఈ వందేళ్ళ ల్లో 4 లక్షల మంది కామ్రేడ్లు దేశ ప్రజల కోసం ఉద్యమాలలో ఊపిరి వదిలినట్లు వారు పేర్కొన్నారు. ఇంతటి ఘనమైన చరిత్ర ఒక్క భారత కమ్యూనిస్టు పార్టీకి తప్ప ఏ పార్టీకి లేదన్నారు. దేశంలో మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ సంపదనంతా అంబానీ ,ఆదాని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. కమ్యూనిస్టుల సహకారంతో యుపిఏ వన్ ప్రభుత్వంలో తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్ర ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్నదనీ మండిపడ్డారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనని ఆర్ఎస్ఎస్ కనుసనల్లో ప్రధాని నరేంద్ర మోడీ స్వాతంత్రోద్యమ పితామహుడు మహాత్మా గాంధీ పేరును సంక్షేమ పథకాలకు తీసేస్తూ దేశ స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నీరుగారుస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతం పేరుతో కులం పేరుతో భాష పేరుతో భావం పేరుతో దేశ నాయకుల పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పబ్బం గడుపుతున్నదని ఆరోపించారు. రాష్ట్ర విభజన హామీలను, నిధుల కేటాయింపులను, సెయిల్ ప్రభుత్వ రంగ ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు మోడీ ప్రభుత్వం మోకాలడ్డడం రాష్ట్రంలోని ప్రభుత్వాలు వంత పాడటం దారుణమన్నారు. రాష్ట్రంలోని డబుల్ ఇంజన్ సర్కార్ రోజురోజుకు ట్రబుల్ ఇంజన్ సర్కార్ గా మారిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సిపిఐ వందేళ్ళ వార్షికోత్సవ ప్రజా ప్రస్థానం స్ఫూర్తితో పాలకులనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా పోరాటాలకు ప్రజలు సమాయత్తం కావాలన్నారు. 2026 జనవరి 18న ఖమ్మంలో జరిగే జాతీయస్థాయి సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. అలాగే 11 సంవత్సరాల తిరుపతి రెడ్డి కాలనీలో నివాసం ఉన్న పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వడంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యారని వారు అన్నారు ఇప్పటికైనా పాలక ప్రభుత్వాలు పేదల పక్షాన నిలబడి తిరుపతి కాలనీవాసులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని అన్నారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, బాలు, ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, ఏరియా సహాయ కార్యదర్శి ఇమ్మానియేలు, పివి రమణ, సిపిఐ పోరుమామిళ్ల మండల కార్యదర్శి రవికుమార్, కార్యవర్గ సభ్యులు పడిగే వెంకటరమణ, నాగేష్, నరసింహ, జాకోబ్, సునీల్, సఫా, పిరయ్య, షాహిదా, ప్రసాదు, సనమాల చెన్నయ్య,, శాఖ కార్యదర్శి, ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, పార్టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమాన్ని మరిచిన ప్రభుత్వం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా ఏర్పాటు చేసిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ మీటింగ్ లో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ప్రాతినిధ్యం చేసిన 230 సమస్యలకు గాను 115 సమస్యలు పరిష్కరించామని మిగిలిన సమస్యలు పెండింగ్లో ఉన్నాయని చెప్పిన ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థికపరమైన అంశాలను పెడచెవిన పెట్టి రకరకాల యాప్లతో, యాక్షన్ ప్లాన్ తో ఉద్యోగ ,ఉపాధ్యాయులను గందరగోళాన్ని గురిచేస్తూ ముఖ్యంగా ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయడం చాలా బాధాకరం అని యస్ టియు కడప జిల్లా ఆర్థిక కార్యదర్శి యు.సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతూ ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పెండింగ్ పిఆర్సి బకాయిలు సరెండర్ లీవ్స్ ,అరియర్స్ అదేవిధంగా 2023 జూలై నుండి ఏర్పాటు చేయవలసిన 12వ పిఆర్సి ఏర్పాటు 30% ఐ .ఆర్, రిటైర్డ్ ఉపాధ్యాయుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ,కస్తూరిబా ఉపాధ్యాయునీలకు యం. టి .యస్ అమలు,ఏపీ మోడల్ స్కూల్ వ్యవస్థలో పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాల పెంపు ,కారణ్య నియామకాల ప్రక్రియ చేపట్టడం,సిఆర్ఎంటి ల న్యాయబద్ధమైన జీతాల పెంపు తదితర అంశాలపై వెంటనే ప్రభుత్వం దృష్టి సారించి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# స్వర్గీయ పీవీ నరసింహారావు గొప్ప పరిపాలనా దక్షుడు

## - ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు గొప్ప పరిపాలనా దక్షుడని, ఆర్థిక మాంత్రికుడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి కొనియాడారు. మంగళవారం వేంపల్లి లో స్వర్గీయ పీవీ నరసింహారావు 21వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులుగా ఆరు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీకి సేవ చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా భూసంస్కరణలు అమలు చేశారు. ప్రధానమంత్రిగా ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి కాపాడిన ఆర్థిక మాంత్రికుడు పీవీ నరసింహారావు. పీవీ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం ,మార్గదర్శకం అని తులసి రెడ్డి కీర్తించారు.

**జాతీయ రైతు దినోత్సవం :** భారతరత్న, భారత మాజీ ప్రధాని స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ 123 వ జయంతిని మంగళవారం స్థానిక లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ చరణ్ సింగ్ అసలు సిసలు రైతు నాయకుడని, అందువల్లనే భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును జాతీయ రైతు దినోత్సవం గా ప్రకటించింది అన్నారు. ప్రస్తుతం అటు రాష్ట్రంలో, ఇటు దేశంలో రైతుల పరిస్థితి చాలా దయనీయంగా వుంది. రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు, రైతులు రుణగ్రస్తులై అప్పుల బాధ తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పంటల భీమా, పంట నష్టపరిహారం సక్రమంగా అమలు కావడం లేదు. కనీసం రైతు దినోత్సవం సందర్భంగా అయినా సరే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల గురించి ఆలోచించాలి. గతంలో 2008లో వ్యవసాయ రుణాల మాఫీ చేయడం జరిగింది. ఈ 17 సంవత్సరాల లో ఒక్కసారి కూడా రైతు రుణమాఫీ చేయలేదు. కనీసం ఈ రైతు దినోత్సవం సందర్భంగా అయినా సరే కేంద్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ పథకాన్ని ప్రకటించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డా.సుబ్రమణ్యం, మండల అధ్యక్షులు రామకృష్ణ, రామాంజనేయరెడ్డి, వెంకటేష్, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి,వేమయ్య, వేమా రాజా, బద్రి, రాఘవయ్య, రవి, వినయ్, నాగరాజు, ఐచర్ రమణ, లక్ష్మీనారాయణ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్డులలోని సమస్యలను ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించాలి -వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



వార్డులలో నెలకొన్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, పట్టణ ఉపాధ్య క్షుడు కౌన్సిలర్ పార్నపల్లె కిషోర్ లు అన్నారు. మంగళవారం పట్టణంలోని నగిరిగుట్ట 28వ వార్డులో రెడ్డమ్మ వీధి, మంగళ వీధి పలు ప్రాంతాల లో వారు సచివాలయ ఉద్యోగస్తులతో, నీళ్లు వదిలే వ్యక్తులతో కలసి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణం లోని డ్రైనేజీ సమస్యలను, నీటి సమస్యలను, వీధి దీపాల సమస్యను, ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలని వారు తెలిపారు. ఏవైనా సమస్య లు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే ఆ సమస్యను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఏ డి.రామ మోహన్ రెడ్డి,ఏవోలతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యమైన విత్తనాలు ఎరువులను రైతులకు విక్రయించాలని దుకాణ యజమానులకు సూచించారు అలాగే రైతులకు విక్రయించిన ఎరువులకు బిల్లు తప్పనిసరిగా ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవోలు చెన్నారెడ్డి , సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రైతుల దినోత్సవ సందర్భంగా ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ర్యాలీ

ప్రజాభూమి, వేంపల్లె




ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ జాతీయ సామాజిక సేవ సంస్థ సంస్థ 6వ మరియు 8వ యూనిట్ అధికారులు డా.డి కోనప్ప, సత్యానందరం ఆధ్వర్యంలో జాతీయ రైతుల దినోత్సవాన్ని ఇడుపులపాయ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. వ్యవసాయం దేశానికి వెన్నెముక, సమృద్ధిగా పంటలు పండి రైతు సంతోషంగా ఉంటేనే దేశం సంతోషంగా ఉంటుందని, ప్రపంచానికి అన్నం పెట్టే రైతుల కోసం డిసెంబర్ 23వ తేదీన జాతీయ రైతుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, భారత దేశ ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ జయంతి సందర్భంగా ప్రతి ఏడాది రైతు దినోత్సవాన్ని నిర్వహించుకుంటామని ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కుమార స్వామి గుప్తా తెలియజేశారు. రైతుల దినోత్సవ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఇడుపులపాయ గ్రామంలో రైతే రాజు - రైతే దేశానికి వెన్నెముక, రైతు లేనిదే రాజ్యం లేదు - రైతు లేనిదే మనిషి మనుగడ లేదు, అన్నదాత సుఖీభవ - అన్నదాత ప్రాణదాత అంటూ నినాదాలతో, ప్లకార్డులతో గ్రామం మొత్తం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని రైతుల ఇళ్ల వద్దకు వెళ్లి రైతులకు రైతుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా భారత ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మన్ నిధి యువజన ద్వారా ప్రతి ఏటా రూ.6వేలు పంట పెట్టుబడి సాయం గురించి, చిన్న సన్నకారు రైతులకు సామజిక భద్రత కల్పించే ప్రధానమంత్రి కిసాన్ మందన్ యోజన పథకం గురించి, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంట పాడైతే ఫసల్ బీమా యోజన పథకం ద్వారా లబ్ధి పొందవచ్చని, రైతులకు వారి వ్యవసాయ కార్యకలాపాలకు తగిన సకాలంలో రుణాన్ని అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం గురించి, కిసాన్ వికాస్ పత్రం మరియు వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రైతులకు తెలియజేశారు. అలాగే రైతుల పంట పొలాల్లోకి వెళ్లి సేంద్రియ ఎరువులతో పంటల సాగు వల్ల వచ్చే ప్రయోజనాల గురించి వారు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ గ్రంథాలయ సహాయకుడు అనిల్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పర్యావరణం, మొక్కల పెంపకంపై అవగాహన

ప్రజాభూమి, వేంపల్లె




పర్యావరణం, పచ్చదనం, పరిశుభ్రత, మొక్కల పెంపకంపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. మంగళవారం ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ 1,13 విభాగాల ఆధ్వర్యంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం వద్ద ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రత చేశారు. అలాగే ఆ ప్రాంతంలో మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం విధ్యార్థులకు వీటి పట్ల అవగాహన కల్పించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ధనుంజయ్, రమేష్ కైలాస్, వెంకటేష్, శరవణ్, విద్యా వాలంటీర్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పులివెందుల క్యాంప్ కార్యాలయానికి చేరుకున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి

**-జన సంద్రంలో జగన్ క్యాంప్ కార్యాలయం**
**-పులివెందులలో ప్రజా దర్బార్ నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి**
**-జగన్ ను కలిసేందుకు భారీగా తరలివచ్చిన నాయకులు ,కార్యకర్తలు అభిమానులు**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందులకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేరుకున్నారు. హెలీ ప్యాడ్ వద్ద ఆయనకు పలువురు నాయకులు పూల బొకే లు అందజేసి ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి వాహనంలో క్యాంప్ కార్యాలయానికి చేరు కున్నారు. దారి పొడుగునా నాయకులు కార్యకర్తలు అభిమానులు జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ ఆయనకు స్వాగతం పలికారు. అనంతమైన కార్యాలయాన్ని చేరుకొని ప్రజా దర్బార్ కార్యక్రమా న్ని ఆయనక్యాంపుకార్యాలయంలోనిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు జిల్లా , నియోజకవర్గాల నుండి పలు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆయన అక్కడికి వచ్చిన నాయకులను, కార్యకర్తలను, అభిమానులను, ఆప్యాయంగా పలక రించారు. జగన్ క్యాంపు కార్యాలయంలో చేరుకునే సమయంలో యువకులు ఉత్సాహంగా ఆయనతో సెల్ఫోన్లో సెల్ఫీలు తీసుకున్నారు. జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు వచ్చిన నాయకులను కార్యక ర్తలను ప్రజలను అదుపు చేసేందుకు పోలీసులు బార్ గేట్లు ఏర్పాటు చేశారు.



## శ్రీ చైతన్య హైస్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ లో ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా గణిత సంబంధిత చార్టులు, నమూనాలు మరియు కార్యాచరణలను సిద్ధం చేసి, ప్రతి అంశాన్ని స్పష్టంగా తెలియజేశారు. గణితం రోజువారీ జీవితంలో ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థులు తమ ప్రదర్శనల ద్వారా ఆకట్టుకునేలా వివరించారు. ఈ వేడుకలకు పాఠశాల కరస్పాండెంట్, మేనేజింగ్ డైరెక్టర్లు, గణిత ఉపాధ్యాయులు ప్రత్యేకంగా హాజరై విద్యార్థులను అభినందించారు. గణితాన్ని కేవలం ఒక విషయంగా కాకుండా ఆలోచనా విధానంగా అభ్యసించాల్సిన అవసరం ఉందని వారు ఈ సందర్భంగా సూచించారు. విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత మరియు ఆత్మవిశ్వాసం ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించిందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల అభివృద్ధికి దోహదపడతాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

## అగ్రికల్చర్ కమిషనర్ విజయ సునీతను కలిసిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



అగ్రికల్చర్ కమీషనర్ విజయ సునీత ఐఏఎస్ ని కలిసి బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బద్వేల్ మార్కెట్ యార్డ్ కు సంబందించిన అభిరుద్ది పనులు పైన పరిధిలో మరియు రైతులకు సంబందించిన విషయాలపైనా , పోరుమామిళ్ల ఉప మార్కెట్ యార్డ్ కి సంబందించి పూర్తీ చేయాల్సిన పనులు గురించి వివరించిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారిసెట్టి సుప్రజ అగ్రికల్చర్ కమీషనర్ విజయ సునీత (ఐఏఎస్)ని కలిసి బద్వేల్ మార్కెట్ యార్డ్ కి సంబందించిన అభిరుద్ది పనులు పైన మరియు రైతులకు సంబందించిన విషయాలపైనా , పోరుమామిళ్ల ఉప మార్కెట్ యార్డ్ కి సంబందించి పూర్తీ చేయాల్సిన పనులు గురించి వివరించినట్లు తెలిపారు.

## భవిత దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె



భవిత దివ్యాంగుల విద్యా వనరుల కేంద్రంలో ముందస్తు క్రిస్మన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంఈవో స్టాలిన్ ఐజాక్ ఆధ్వర్యంలో కేకుకట్ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. కులాలకు మతాలకు అతీతంగా అన్ని పండుగలు సంప్రదాయాలు గా జరుపుకోవాలని ఎంఈవో పిలుపునిచ్చారు. నేటి తరం వాళ్ళకి భిన్నత్వంలో ఏకత్వం కలిగి అందరూ కలిసి మెలిసి జీవించాలని ఎమ్ పిపిఎస్ మెయిన్ స్కూల్ హెచ్ ఎమ్ ఆంజనేయులు తెలిపారు.

స్థానిక భవిత కేంద్రంలో అన్ని పండుగలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని ఆర్టీడి టీచర్ వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపిపిఎస్ సులోచన, ఐఈఆర్పి ఎస్ యశోద, సుజాత, ఫిజియోథెరపిస్ట్ డా. ఆనంద, ఎమ్ ఆర్ సి సిబ్బంది, సీఆర్ పీలు కళ్యాణి, సూర్యకుమారి, అబ్దుల్ ఖాదర్, కవిత, మాధవి, సుజాత, మెయిన్ స్కూల్ పిల్లలు, అంగన్వాడీ పిల్లలు, రిటైర్డు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# చేతి పంపు బోర్లు మరమ్మతులు చేయండి

## తిమ్మనాయుడుపాళెం గ్రామ ప్రజల వినతి

ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం తిమ్మనాయుడుపాళెం గ్రామంలో చేతి పంపులు మరమ్మత్తులకు నోచుకోక నిరూపయోగంగా మారాయి. త్రాగు నీటి ఎద్దడి నివారణకు ఏర్పాటు చేసిన చేతి పంపులు సంవత్సరాల తరబడి పట్టించుకోక బాగా తుప్పు పట్టి పనికి రాకుండా పోయాయి. వేసవి కాలంలో ప్రత్యమ్నాయంగా తాగు నీరు, ఇతర అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తెలిపారు. ప్రధానంగా గ్రామంలోని కుమ్మరి వీధిలోని మహాలక్ష్మమ్మ ఆలయం ప్రక్కన గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలోని బోర్ల అవసరత ఉంది. అధికారులు పర్యవేక్షణ కొరవడడం మరమ్మతులు, చేయకపోవడంతో క్రమేపీ వృధాగా మారాయి. ప్రతి ఏటా వేసవిలో భూగర్భజలాలు క్రమంగా అడుగంటిపోయి, కుళాయిల ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరగని పరిస్థితుల్లో చేతి పంపులు ఎంతో ఉపయోగకరంగా ఉండేవి. గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలు, సమావేశాల సమయాలు, ఇతర కార్యకలాపాలకు ఉద్యోగులు, ప్రజలు చేతి పంపు నీటిని వినియోగించుకునేవారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ రెండు బోర్లకు మరమ్మత్తులు చేపట్టి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు...





# నేడే కోటలో హిందూ సమ్మేళనం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



భారతదేశానికి ఆత్మ హిందూ ధర్మం, హిందూ సంస్కృతి మరియు హిందూ సమాజం. కావున హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో 1925వ సంవత్సరంలో రాష్ట్రీయ స్వయం సేవక సంగ్ విజయదశమి రోజున ప్రారంభించబడింది. ఆర్ఎస్ఎస్ ఈ 100 సంవత్సరాల ప్రయాణంలో మన విజయ గాధలను గుర్తు చేసుకుంటూ హిందూ సమాజం పట్ల గౌరవభావం, ఏకాత్మతా భావన, స్వధర్మం పట్ల అంకిత భావం వంటి వాటిని వికసింపచేసేందుకు గాను మన కోట మండల కేంద్రంలో మీ అందరి భాగస్వామ్యాన్ని కోరుకుంటూ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది. దీనికి మిమ్ములను కుటుంబ సమేతంగా విచ్చేయాలని సాదరంగా ఆహ్వానిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమంలో హిందూ బంధువులు అందరూ కలిసి దైవ సమానులు, పెద్దలు, పూజ్యులు పూజ్యశ్రీ కమలానంద భారతి స్వామిజీ భువనేశ్వర పీఠం – గన్నవరం వారు చెప్పే మాటలు ఆలకించి, మన మందరం కూడా ఆచరించాలని కోరుకుంటూ 24-12-2025 బుధవారం ఉదయం గం. 9-00 లకు హిందూ బంధువులందరూ కలిసి జయప్రదం చేయాలని ప్రార్థన.కులం మన ఇంటి వరకే పరిమితం గడప దాటితే మనమంతా హిందూవులం.

# దాసరి అంజమ్మ చిత్ర పటానికి నివాళులర్పించిన నేదురుమల్లి



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి కోట మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు దాసరి అంజమ్మ రెండు వారాల క్రితం మరణించారు అని తెలుసుకోని కోట మండలం ఊనుగుంటపాలెం గ్రామ పంచాయతీలోని వారి ఇంటికి వెళ్లి వారి యొక్క చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి భర్తను పరామర్శించి వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట నాగూర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, పరంధామరెడ్డి, రేష్మ, షనీల్ రెడ్డి, కనుపూరు.జగదీష్, కోటారెడ్డి, మస్తాన్, సురేష్, సుబ్రహ్మణ్యం, నాగయ్య మరియు వైసిపి కార్యకర్తలు ఉన్నారు...

# క్యాలండర్ ఆవిష్కరించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలతో ప్రత్యేకంగా ముద్రించిన క్యాలండర్లను చంద్రగిరి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యర్రావారిపాలెం మండల సీనియర్ నాయకులు చెంగల్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు ఓబుల్ రెడ్డి , విద్యార్థి సంఘం నాయకులు భాను ప్రకాష్ రెడ్డి , నరేష్ బాబు, యశ్వత్ రెడ్డి, గూడూరు రఫీ, వినోద్ , మనోహర్ రెడ్డి, శేష రెడ్డి, భాను వర్ధన్ నాయుడు, వీరనాగేంద్ర, వెంకటరమణ నాయక్, సుబ్రహ్మణం నాయుడు, కత్తి నాగార్జున, వేంకటరమణ, వినోద్, రుకేష్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాస్ సేవా కేంద్రంలో జాతీయ రైతు దినోత్సవం

## పెద్ది శెట్టి జయశంకర్ కు 'ఉత్తమ రైతు పురస్కారం'

ప్రజా భూమి ప్రతినిధి,రేణిగుంట




రాష్ట్రీయ సేవా సమితి (రాస్), తిరుపతి మరియు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, కరకంబాడి వారు సంయుక్తంగా తిరుపతి అన్నమయ్య మార్గ్ నందు ఉన్న రాస్ సేవా నిలయంలో మంగళవారం "జాతీయ రైతు దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారు రేణిగుంట మండలం, గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు పెద్ది శెట్టి జయశంకర్ , వివిధ పంటలలో నూతన రకాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, సంపంగి లో 'ఆర్కా ప్రజ్వల్' రకం సాగు మరియు విస్తరణ తదితర అంశాలను కృషి విజ్ఞాన కేంద్రం వారి ద్వారా తెలుసుకొని అవలంబించి అధిక దిగుబడులు మరియు ఆదాయం పొందడం వలన వారు ఈ పురస్కారానికి ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఈ పురస్కారాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.సి..సి.బి. ఛైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి మరియు రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటరత్నం చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాస్ – కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్, పశు వైద్య శాస్త్రవేత్త డా అనూష, రాస్ పొదుపు సంఘాల డైరెక్టర్, నాగరాజు, వివిధ మండలాలకు చెందిన రైతులు, రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు బాలాజీ రెడ్డి, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపినందుకు లారీ డ్రైవర్ కు జరిమానా..జైలు శిక్ష

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం



తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ కల్లికార్జున్ రెడ్డి స్పెషల్ డ్రైవ్ నివాహనలో మద్యం సేవించి లారీ నడిపిన వ్యక్తిని రిమాండుకు పంపి మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు రెండు రోజుల జైలు శిక్షను మరియు,12000 రూపాయల జరిమానా విధించిన సత్యవేడు న్యాయ స్థానం వివరాల్లోకి వెళ్తే శనివారం సాయంత్రం వాహన తనిఖీ నిర్వహిస్తున్న వరదయ్యపాళెం పోలీసులకు మద్యం మత్తులో లారీ నడుపుతూ పట్టుబడిన సెల్వరాజ్ అనే వ్యక్తిని వరదయ్యపాలెం పోలీసు వారు సత్యవేడు న్యాయ స్థానం ముందు హాజరు పరచగా జడ్జి 2 రోజుల జైలు శిక్ష, 12000 రూపాయల జరిమానా విధించారు...

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాయల చెరువు వరద బాధితుల విద్యార్థులకు బుక్స్ పంపిణీ







ప్రజాభూమి ప్రతినిధి కేవీబీ పురం


జనసేన పార్టీ ఐటీ విభాగం వారి సహకారం తో సత్యవేడు నియోజకవర్గం కేవీబీ పురం మండలం కలత్తూరు గ్రామం లో ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకి మరియు మండల కేంద్రం లోని జడ్పీహెచ్ హైస్కూల్ లోని విద్యార్థులకి స్కూల్ బాగ్స్, బుక్స్ పెన్, ఇవ్వటం జరిగింది. సత్యవేడు నియోజకవర్గం పిఓసి కొప్పల లావణ్య కుమార్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు ఐటీ విభాగం రాష్ట్ర నాయకులు ఉయ్యాల శ్రీనివాస్ జిల్లా కోర్డినేటర్ గావాస్కర్ నియోజకవర్గం కోర్డినేటర్ సురేష్ గారు సహకారం తో విద్యార్థులకు బాగ్స్, బుక్స్, పెన్ ఇవ్వటం జరిగింది. అంతే కాకుండా స్కూల్ లో మౌలికవసతులు కల్పించండని ప్రధానోపాధ్యాయులు వారు కోరటం జరిగిందని,ప్రధాన సమస్యలు గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి హైస్కూల్ అభివృద్ధి కి సహకారం అందిస్తామని తెలియజేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన మండల అధ్యక్షులు థామస్, బీజేపీ మండల అధ్యక్షులు బాబు యాదవ్, రవిచంద్ర, చంద్రయ్య, గుణ, రాస, సోము, అనిల్, సందీప్, లూయిస్, కానిక్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారణకు గట్టి చర్యలు

- కూటమి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటుంది : చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.
- పోలీసు యంత్రాంగానికి కావలసిన అన్ని రకాల పరికరాలను అందిస్తాం.
- రాజకీయ జోక్యం లేని పూర్తి స్వేచ్ఛను కూటమి ప్రభుత్వం అందిస్తుంది.




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి




రేణిగుంట విమానాశ్రయం వద్ద తిరుపతి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత, రాష్ట్ర రెవెన్యూ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో పాటుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, బిజెపి నాయకుడు కోలా.ఆనంద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అందించిన అత్యాధునిక బ్రీత్ అనలైజర్ పరికరాలను మంత్రులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా పోలీసులకు అందజేశారు. అనంతరం తిరుపతి జిల్లా పర్యటన విజయవంతంగా ముగించుకుని తిరుగు ప్రయాణమైన మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి.అనిత, ఆనం.రామనారాయణరెడ్డికు రేణిగుంట విమానాశ్రయంలో సాదర వీడ్కోలు పలికిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని...



# చిన్న పాండురూ పంచాయతీలో నిధుల దుర్వినియోగం

## అవసరం లేని చోట సిమెంట్ రోడ్ల నిర్మాణం

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం




క్క ఇంటి కోసం లక్షల వెచ్చించి సిమెంటు రోడ్డు నిర్మాణం వికేఆర్ వై గిరిజన కాలనీలో అనేక మట్టి రోడ్లు ఉన్నప్పటికీ అక్కడ సిమెంట్ రోడ్లు నిర్మాణం జరగని వైనం. పంచాయతీ పాలకుల నిర్ణయాలు విమర్శల పాలు అవుతుంది. తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలం చిన్నపాండూరు గ్రామ పంచాయతీలో పాలకుల నిర్ణయాలు నిధుల దుర్వినియోగానికి కారణమవుతున్నాయి. గ్రామ పంచాయతీ పరిధిలో పరిశ్రమలు ఉండడంతో పరిశ్రమల నుండి ప్రతి ఏడాది టాక్స్ రూపంలో లక్షల రూపాయలు పంచాయతీకి చెల్లిస్తారు. ఆదనగా పంచాయతీకి నిధులు పుష్కలంగా ఉన్నాయి. ఇదే అదునుగా భావించిన పాలకులు తమ అనుకూలమైన వర్గానికి సంబంధంలేని ప్రాంతాలకు, సిమెంటు రోడ్లు నిర్మాణం చేస్తూ ప్రభుత్వ సొమ్మును పప్పు బెల్లాల్ల ఖర్చు చేస్తూ దుర్వినియోగం చేస్తున్నారు. తాజాగా చిన్నపాండూరు హాస్పిటల్ ఎదురు వీధి నుండీ ఒక్క ఇంటి కోసం లక్షలు వెచ్చించి సిమెంట్ రోడ్డు వేయడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీకేఆర్ వై గిరిజన కాలనీలో పూర్తి స్థాయి రోడ్లు లేక మట్టి వీధుల్లో అవస్థలు పడుతున్నారు. అయినా ఆ రోడ్ల నిర్మాణం గురించి ఆలోచన చేయలేదు. గిరిజన కాలనీ అంటే పాలకులకు ఎంత నిర్లక్ష్యమో ఒకసారి ఆ కాలనీని పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలన చేస్తే అర్ధం అవుతుంది. 30 ఇళ్లకు పైగా వున్న జంగం పాలెం కు వెళ్లే మట్టి రోడ్డును సిమెంట్ రోడ్డుగా నిర్మాణం చేయడం గురించి ఆలోచన చేయలేదు. దీని పై స్థానికుల నుండి విమర్శలు వెల్లేఅవుతున్నాయి. మొత్తానికి త్వరలో సమీపించనున్న పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుత పంచాయతీ పాలకులు తమకు అనుకూలమైన ఓటు బ్యాంకు ఉన్న ప్రాంతాల్లోనే నూతన సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కసరత్తు చేయడం గమనార్హం...

# హిందీ పరీక్షల్లో పాసైన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన ప్రధానోపాధ్యాయులు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం శ్రీవిద్యా జ్యోతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల పిల్లలు దక్షిణ భారత్ ప్రచార సభ వారు నిర్వహించిన హిందీ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ఆ యొక్క పరీక్ష సర్టిఫికెట్లను విద్యా జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ..మా యొక్క పాఠశాల నందు ఇట్లాంటి పరీక్షలకు ఎంతో ప్రోత్సహిస్తామని ఈ పాఠశాలలో జరిగే అటువంటి కాంపిటేటివ్ పరీక్షలు విద్యార్థిని విద్యార్థులకు పై స్థాయిలో ఎంతో ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని ఈ పరీక్ష ఎంతో ఉపయోగపడే పరీక్ష అని ఆయన తెలియపరిచారు. హిందీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. వాళ్ళ తల్లిదండ్రులు కూడా ఎంతో సంతోషపడ్డారు. ఈ కార్యక్రమంలో విద్యాజ్యోతి ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు...

# సంతవేలూరులో పొలం పిలుస్తోంది

## – ఏ ఓ ప్రవీణ

ప్రజాభూమి ప్రతినిధి – వరదయ్యపాలెం

తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలం వ్యవసాయ శాఖ వరదయ్యపాలెం మండలంలోని సంతవేలూరు పంచాయతీ పరిది లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా సాతంబేడు, సంతవేలూరు గ్రామాల్లో పర్యటించిన వ్యవసాయ అధికారులు. ఈ కార్యక్రమంలో వరి సాగు పొలాలను సందర్శించి సాగు నూతన యాజమాన్య పద్ధతలు గురించి వివరించి చర్చించడం జరిగింది. తదుపరి వ్యవసాయ శాఖ అమలు చేస్తున్న పథకాలు ప్రభుత్వ పథకాల గురించి వివరించడం జరిగింది. రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న యూరియాను సంతవేలూరు రైతు భరోసా భవనంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రవీణ, విస్తరణ అధికారి ప్రవీణ్, వ్యవసాయ సహాయకులు భరత్ కుమార్, పంచాయతీలోని రైతులు పాల్గొన్నారు...



# ఏ.పి.సియం చంద్రబాబు నాయుడు ఆప్తులకు ఆపన్న హస్తాన్ని అందిస్తున్నారు

- సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తూ అండగా నిలుస్తున్నారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు సేవా తత్పరతను కొనియాడిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు
- ఏడుగురు ఆర్తులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు
- సీఎంకు,చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు, కృతజ్ఞతలు తెలియజేసిన బాధితులు



ప్రజాభూమిప్రతినిధి - చిత్తూరు బ్యూరో

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ అందిస్తూ.ఆపన్న హస్తాన్ని అందిస్తున్నారని, ఇది చంద్రబాబు సేవా నిరతికి నిదర్శనం అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కొనియాడారు. వివిధ కారణాలు,పలు రకాల వ్యాధులతో ఆసుపత్రుల పాలై, ఆర్థికంగా చితికి పోయిన ఆర్తులకు అండగా నిలుస్తున్నారని ఎంపీ చెప్పారు.చిత్తూరు ఎంపీ సిఫార్సుతో. సహాయ నిధి ద్వారా మంజూరైన 7,52,780 లక్షల రూపాయల విలువైన చెక్కులను మంగళవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో తెలుగు తమ్ముళ్ళతో కలిసి ఆర్తులకు అందించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.వారి కుటుంబ నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆపదలో ఉన్న వారికి కూటమి ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని భరోసానిచ్చారాయన. మానవీయతకు పెట్టింది పేరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల పాలిట పెన్నిధి అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న ఆర్థులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# కోటలో... కరెంటోళ్ల జనబాట

- మెరుగైన సరఫరా శాఖ పరంగా ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించడమే లక్ష్యం
- ప్రత్యేక యాప్ లో నమోదు
- వారంలో రెండు రోజులు ..కరెంటోళ్ల జనబాట
- మంగళ, శుక్రవారం సబ్ స్టేషన్ పరిధిలో ఒక్క గ్రామం ఎంపిక
- వాలిన స్థంబాలు సరి చేయడం - తీగల పై చెట్ల కొమ్మలు తొలగించడం
- వాలిన, శిధిల స్థంబాలు గుర్తించడం
- ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లడం
- విద్యుత్ శాఖ ఏడి చిన్నయ్య ఆదేశాలు మేరకు కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో కరెంటోళ్ల జనబాట



ప్రజాభూమి ప్రతినిధి - కోట

మెరుగైన సరఫరా శాఖ పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ కరెంటోళ్ల జనబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టంది. మంగళవారం నుండి తిరుపతి జిల్లాలో ఈ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. అందులో భాగంగా మంగళవారం విద్యుత్ శాఖ ఏడి చిన్నయ్య ఆదేశాల మేరకు కోట మండల విద్యుత్ శాఖ ఏఈ అనంతరావు ఆధ్వర్యంలో కరెంటోళ్ల జన బాట కార్యక్రమమును ప్రారంభించి కోట సెక్షన్ సంబంధించిన సమస్యలు ప్రజలతో మమేకమై వారికి సంబంధించిన సమస్యలను పూర్తి వివరాలను తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కోట కన్స్యూమర్ సంతోషం వ్యక్తం చేశారు. ఇటువంటి కార్యక్రమాలను చేసినందుకు కోట ప్రజలు స్వాగతం పలికి స్వాగతించారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిన విద్యుత్ అధికారులు, సిబ్బందికి ప్రజలు ధన్యవాదములు తెలియజేసారు. ఈ సందర్భంగా ఏఈ అనంతరావు మాట్లాడుతూ.. మంగళ, శుక్రవారాలు ఇలా వారంలో రెండు రోజులు ఒక సబ్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామాన్ని ఎంచుకొని ఏఈతో సహా అందరూ అక్కడికి వెళతారు. 11 కె.వీ, ఎల్టీ, వ్యవసాయ లైన్లో తీగలు వేలాడటం దెబ్బ తినడం. వాలిన శిధిల స్తంభాలను గుర్తిస్తారు. వినియోగ దారులతో మాట్లాడి. ఇంకేమైనా ఇబ్బందులుంటే తెలుసుకుంటారు. వాటిని ప్రత్యేక యాప్ లో నమోదు చేసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది. తక్షణం పరిష్కరించవల్సినవేవైనా పరుస్తారని ఆయన తెలిపారు.





**నోడల్ అధికారి పరివేక్షణలో పనులు - ఏఈ అనంతరావు**

వాలిన స్తంబాలు తీగలను సరి చేయడం, చెట్ల కొమ్మల తొలగింపు తదితర సరఫరా అంత రాయాలను వెంటనే పరిష్కరిస్తారు. నూతన స్తంభాలు తీగలు, ఇతర పరికరాలు, నియంత్రికుల ఏర్పాటు అవశ్య కతను యాప్ ద్వారానే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళతారు. వారి నుంచి అనుమతులు తీసుకొని ముందుకు సాగుతారు. కార్యక్రమ సక్రమ అమలు కోసం డివిజన్ స్థాయిలో నోడల్ అధికారులను నియమించారు. దీని ద్వారా విద్యుత్ చౌర్యానికీ సైతం అడ్డుకట్ట పడనుందని భావిస్తున్నారని ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ అనంతరావు తో పాటు లైన్ మెన్ షేక్.కరీముల్ల, లైన్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, జెఎల్ ఎం లు శివ, అశోక్, ఆరిఫ్, మహేష్, సురేష్, వెంకటేశ్వర్లు లైన్ మెన్ మార్టిన్, రత్నయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజాభూమి ప్రతినిధి, తిరుపతి రూరల్

తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రావారిపా లెం, చిన్నగొట్టుగళ్ళుమండలాలకు సంబం ధించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 23 లక్షల 74 వేల 923 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే ప్రయత్నం చేశారు . తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వచ్చిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి, ఎమ్మెల్యే పులివర్తి నాని కి భాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళికాదేవి దేవాలయ అభివృద్ధికి రూ.2 లక్షల 50 వేల విరాళం



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రూరల్ మండలంలోని వెడం గ్రామంలో వెలసిన శ్రీదక్షిణ కాళికాదేవి దేవాలయ అభివృద్ధి నిమిత్తం లాధియా నాకు చెందిన స్వేర్ కార్పొరేషన్ సంస్థ అధినేత ఆర్యమన్ వర్మ రూ.2 లక్షల 50 వేల విరాళాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు ఈ విరాళాన్ని వినియోగించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యమన్ వర్మతో పాటు ఆయన మిత్రులు, మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదన్ రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్ష రెడ్డి, అన్నమైన, నిపున్ కన్నా, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు. రవీందర్ రెడ్డి, గంగి రెడ్డి, మనిరత్నం, కే.సురేష్, బాలి రెడ్డి, శేఖర్ రెడ్డి, వరదా రెడ్డి, ఎన్. సుబ్రహ్మణ్యం, ఏ.సుబ్రహ్మణ్యం, పి. వెంకటకృష్ణ, పి.చంద్రశేఖర్, తిరుమాలం, సిహెచ్. వెంకటేష్, బాచి, మాతయ్య, కే.ముని చంద్ర, వెంకటస్వామి, సుకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం పట్ల గ్రామస్తులు, భక్తులు ఆనందం వ్యక్తం చేస్తూ విరాళం అందించిన ఆర్యమన్ వర్మకు కృతజ్ఞతలు తెలిపారు...

# కోటలో నేడు హిందూ సమ్మేళనం





ప్రజాభూమి ప్రతినిధి - కోట

హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి మన దేశాన్ని విశ్వ గురువుగా నిర్మాణం చేయడం లక్ష్యంతో రాష్ట్రీయ స్వయంసేవ సంఘం కోట పట్టణంలోని శ్రీకోటమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో హిందూ సమ్మేళన్నాన్ని నేడు బుధవారం నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళన నిర్వహణ సమితి పేర్కొంది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం స్థాపించబడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా హిందూ సమాజం పట్ల గౌరవం, ఏకాత్మతా భావన స్వధర్మం పట్ల అంకితభావం వంటి వాటిని విక్షేపజేసేం దుకు హిందూ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని హిందూ సమ్మేళన నిర్వాహణ కమిటీ పేర్కొంది. 24వ తేదీ బుధవారం జరిగే హిందూ సమ్మేళనానికి శ్రీ కమలానంద భారతి స్వామి స్వామి భువనేశ్వరి పీఠం గన్నవరం, కోట సునీల్ విజయదుర్గ ఉప పీఠాధిపతి రానున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా కోరారు...

# భారీ వాహనాలతో రోడ్లు ధ్వంసం - వాహన పరిమితిని పాటించండి- సిపిఎం





ప్రజాభూమి ప్రతినిధి - సత్యవేడు:

భారీ వాహనాలతో పరిమితికి మించి లోడింగ్ తో వెళ్లడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు%ం% సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి దాసరి జనార్ధన్, సత్యవేడు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ విమర్శించారు. సత్యవేడు లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా సత్యవేడు కన్నవరం రహదారి, జడేరి అల్లప్ప గుంట పీవీపురం రాజగోపాలపురం మీదుగా చిన్నపాండూరు వెళ్లే రహదారులు గ్రావెల్ క్వారీల లారీలు, కేవీబి పురం మండలం పెరిందేశం నుండి పిచ్చాటూరు వరకు ఉన్న రహదారులు క్వారీ యజమానుల లారీలు, టిప్పర్లు వాటి పరిమితి కంటే అదనంగా లోడింగ్ చేసుకొని రావడం వల్ల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు వాహన చోధకులు తీవ్ర ఇబ్బందులు పడడమే కాక యాక్సిడెంట్లు జరిగి ఆసుపత్రుల పాలవుతున్న ఘటనలు ఉన్నాయని తక్షణమే ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని అధిక లోడుతో వెళుతున్న లారీలను నియంత్రించాల్సిన బాధ్యత రవాణా శాఖ అధికారులు పోలీసులు మీద ఉన్నదనివారు తెలిపారు. తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని రహదారుల ధ్వంసం కాకుండా కాపాడాలని ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు అధికారుల స్పందించకపోతే ప్రజలతో కలిసి ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు భాస్కర్ మునస్వామి కృష్ణయ్య మగి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక నాయకులతో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి భేటీ





ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడులలో వెంకటగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మంగళవారం ఆయన నివాస గృహంలో వాకాడు,కోట,చిట్టమూరు మండలాలు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో భేటీ అయ్యారు.స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.నాయకులు కొన్ని సమస్యలను రామ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు, తాజా రాజకీయాలు గుర్చి కొద్దిసేపు వారితో చర్చించినట్లు తెలిసింది.

# కోటా, విద్యానగర్ నందు బంద్ విజయవంతం

## -స్వచ్ఛందంగా దుకాణాలు మూసి సహకరించిన వ్యాపారులు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

విద్యార్థులకు సెలవులు ప్రకటించి తమ మద్దతు తెలియజేసిన ప్రైవేటు స్కూల్ యాజమాన్యాలు. జేఏసీ నాయకుల రాకతో వారి యొక్క అభ్యర్థన మేర గవర్నమెంట్ హై స్కూల్స్ కు సెలవు ప్రకటన. గూడూరు జిల్లా చేయాలి లేని పక్షంలో నెల్లూరు లో కలపడం కోసం గూడూరు జేఏసీ ఇచ్చిన నియోజకవర్గ బంద్ పిలుపు మేర కోట, వాకాడు, చిట్టమూరు 3 మండలాలు జేఏసీ ఆధ్వర్యంలో కోట మరియు విద్యానగర్ నందు స్వచ్ఛందంగా బంద్ చేయడం జరిగింది. జేఏసీ నాయకులు మాట్లాడుతూ..అన్ని రకాల వసతులు వనరులు ఉన్నటువంటి గూడూరుని జిల్లా కేంద్రంగా చేయాలని నారా చంద్రబాబు నాయుడు మరియు లోకేష్ బాబు ఇచ్చిన హామీ మేర గూడూరుని తిరుపతిలో కలపాలని వారు మనవి చేశారు. పాలకులు స్పందించిన పక్షంలో ఉద్యమాన్ని గూడూరు జెఏసి పిలుపు మేర ఎక్కువగా ఉదృతం చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పునాబాక.జనార్ధన, మీజూరు మాధవ్, మీజూరు.మల్లి, జమ్మి ప్రసాద్, పాల.మల్లి, పనబాక హేమంత్, బాల సుబ్రహ్మణ్యం అశోక్ కాంక్లె, భూపాతి. సాయి, దార్ల.ఏడు కొండలు, కుదురు కోటి, సుబ్బయ్య, అవి, రాయపు పోలయ్య, కోటయ్య, అల్లం.ర మణయ్య, చిరంజీవి, బల్ల.హరి, విజయ్ భాస్కర్, వ్యాపార సంఘాలు నంద, రత్నయ్య అమీష్, శ్రీనివాసులు, గూడూరు.కృష్ణ రమణయ్య, నారాయణ రెడ్డి, శ్రీకాంత్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు...



# గుండ్ల సముద్రం ఎస్టీ కాలనీలో టీవీఎస్ ట్రస్ట్ ఇళ్ల పై ఎమ్మెల్యే తనిఖీ

## నాణ్యత - పారదర్శకత పై ప్రత్యేక దృష్టి



ప్రజాభూమి ప్రతినిధి - వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి రూరల్ మండలంలోని గుండ్ల సముద్రం గ్రామంలోని ఎస్టీ కాలనీలో టీవీఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణం జరుగుతున్న గృహాలను ఎమ్మెల్యే కురుగొండ్ల.రామకృష్ణ మంగళవారం పరిశీలించారు. పేదలకు పటిష్టమైన నివాసం కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ ప్రాజెక్టులో నిర్మాణ నాణ్యత, పనుల వేగం, లబ్ధిదారుల ఎంపిక వంటి అంశాల పై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఇళ్ల నిర్మాణంలో ఉపయోగిస్తున్న మెటీరియల్ నాణ్యతను, గోడలు - పైకప్పుల బలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే, ఎక్కడా రాజీ పడకుండా ప్రమాణాలు పాటించాలని ట్రస్ట్ ప్రతినిధులు, కాంట్రాక్టర్లకు సూచించారు. ఇది కేవలం ఇళ్ల నిర్మాణం కాదు. ఎస్టీ కుటుంబాల భవిష్యత్తుకు పునాది అని పేర్కొంటూ దీర్ఘకాలిక భద్రతకు అవసర మైన ప్రతి అంశాన్ని పక్కాగా అమలు చేయాలన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి అవసరాలు, సమస్యలను తెలుసుకున్నారు. నీటి సరఫరా, డ్రైనేజ్, విద్యుత్, అంతర్గత రహదారులు వంటి మౌలిక సదుపాయాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇళ్ల అప్పగింతకు ముందు పూర్తి స్థాయి తనిఖీలు తప్పనిసరిగా జరగాలని స్పష్టం చేశారు. టీవీఎస్ ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ..ప్రాజెక్టును నిర్ణీత కాలంలో పూర్తి చేసి నాణ్యతలో ఎలాంటి లోటు లేకుండా లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం - స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ఇలాంటి సామాజిక ప్రాజెక్టులు గ్రామీణ అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. ఎస్టీ కాలనీలో నిర్మాణ పనులపై ఎమ్మెల్యే ప్రత్యక్ష పర్యవేక్షణతో లబ్ధిదారుల్లో నమ్మకం పెరిగిందని గ్రామస్తులు తెలిపారు. పేదల గృహ స్వప్నం సాకారం అయ్యే దిశగా ఈ ప్రాజెక్టు ముందుకు సాగుతోందన్న విశ్వాసం వ్యక్తమైంది. ఈ క్రమంలో కూటమి నాయకులు, టీవీఎస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు...

# పాఠశాల విద్యార్థులకు విద్య సమగ్రి వితరణ

ప్రజాభూమిప్రతినిధి - విజయపురం

మండలంలోని కొత్త ఇల్లత్తూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం విశ్రాంతి ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య విద్యార్థులకు నోటు పుస్తకాలు, జామెంట్రీ బాక్సు, పెంచిల్లు, పెన్నులు ,ఎరైజర్, బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత చంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ తో మెలగుతూ విద్యను అభ్యసించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడా నైపుణ్యంతో కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు



# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

బుధవారం 24 డిసెంబర్ 2025


# భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకుందాం

- ఈ నెల 26 నుంచి 29వ తేదీలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా పరంగా అన్ని ఏర్పాట్లు : జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:





తిరుపతి జిల్లాలోని జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక జాతీయ సంస్కృతి విశ్వ విద్యాలయంలో భారతీయ విజ్ఞాన్ సమ్మేళనం ఏర్పాట్లు ను ఆర్ ఎస్ ఎస్ జాతీయ కార్యదర్శి సుబ్బరాజు శాస్త్రి, ఎస్పీ సుబ్బరాయుడు, ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, మునిసిపల్ కమీషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, ఎ పి హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, అడిషనల్ ఎస్పీలు, ఆర్ డి ఓ రామ్మోహన్, విద్యాశాఖ అధికారి కే వి ఎన్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ సమ్మేళనానికి దేశవ్యాప్తంగా ఉన్న అకాడమిషియన్లు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పాలసీ మేకర్లు హాజరుకానున్నారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో విజ్ఞాన ప్రదర్శన (ఎక్స్‌పో), వివిధ స్టాళ్లు, వర్క్‌షాప్‌లు, చర్చా సమావేశాలు నిర్వహించడంతో పాటు విద్యార్థులకు ప్రత్యేక విజిట్ కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమ్మేళనం డిసెంబర్ 26వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభం కానుందని, గౌరవ ముఖ్యమంత్రి, కేంద్ర సహాయ మంత్రి శ్రీ జితేంద్ర సింగ్, ఆర్ఎస్ఎస్ చీఫ్ శ్రీ మోహన్ భగవత్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని వెల్లడించారు. ప్రారంభోత్సవంలో భాగంగా వారు ముందుగా విజ్ఞాన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి ఎక్స్‌పోను ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు ఓపెన్ సెషన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సెషన్‌లో శాస్త్రవేత్తలు, అకాడమిషియన్లు, పాలసీ మేకర్లు పాల్గొని తమ అభిప్రాయాలు పంచుకుంటారని తెలిపారు. ఈ భారీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తోందని, అవసరమైన అన్ని సదుపాయాలను అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, ఆర్ఎస్ఎస్ చీఫ్‌కు ఉన్న జెడ్ ప్లస్ భద్రతా ప్రోటోకాల్స్ మేరకు భద్రతా ఏర్పాట్లు కూడా కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా పరిపాలన పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ సంస్కృతి యూనివర్సిటీలో ఈ నెల 26 నుంచి 29 వ తేదీ వరకు నిర్వహించనున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం సందర్భంగా 26 వ తేదీన జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి గారు, ఆర్ఎస్ఎస్ చీఫ్ గారితో కలిసి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంతో పాటు డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్ (%ఴూ%) ప్రారంభోత్సవం కూడా నిర్వహించనున్నారు అని తెలిపారు. ఈ రెండు ముఖ్యమైన కార్యక్రమాల దృష్ట్యా, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టడం జరిగింది. ముఖ్యంగా యాక్సెస్ కంట్రోల్‌ను కఠినంగా అమలు చేస్తూ, సాధారణ ప్రజలకు మరియు వాహనదారులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నాము. ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం, మధ్యాహ్నం 12:45 గంటలకు ముఖ్యమంత్రి జాతీయ సంస్కృతి యూనివర్సిటీ నుంచి బయలుదేరి డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్‌కు చేరుకుంటారు. పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్న డీపీఓ భవనాన్ని, ముఖ్యమంత్రి, హోం మంత్రి గారు మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలిసి ప్రారంభిస్తారు. డీపీఓ (డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీస్) ప్రారంభోత్సవం అనంతరం, ముఖ్యమంత్రి గారు హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. ఈ మొత్తం పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, భద్రతా పరంగా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్ నందు ఘనంగా రైతు దినోత్సవం వేడుకలు



ప్రజాభూమి ప్రతినిధి – వెంకటగిరి టౌన్

తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం రాజా వీధిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల నందు ప్రిన్సిపాల్ ఆలూరు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతన్నలను పాఠశాల సిబ్బంది పూలమాల శాలవతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..రైతు దేశానికి వెన్నెముక లాంటివాడు. రైతు లేనిదే మనిషి లేడు. దేశాన్ని రక్షించే జవానులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే రైతన్నలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది. అందుకే జై జవాన్ జై కిసాన్ అనే నినాదం యావత్ భారతావనిలో వినిపిస్తుందని రైతుల గురించి వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించి వారి సమస్యల పరిష్కారానికి చరణ్ సింగ్ చేసిన సేవల కు గుర్తుగా ప్రభుత్వం ఆయన 23న జాతీయ రైతు దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఆయన భారతదేశ ఐదవ ప్రధానమంత్రిగాసేవలను అందించారని భారతదేశపు రైతుల విజేతగా రైతు బంధువుగా ఆయన పేరొందారు. భారత ప్రభుత్వం చిత్రంతో 1998న తపాలా బిళ్ళను విడుదల చేసిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రశేఖర్, ప్రైమరీ ఇంచార్జ్ దివ్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలక్ష్మి మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు మునిరత్నం నాయుడుకు 'ఉత్తమ రైతు పురస్కారం'



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రాపురం

రాష్ట్రీయ సేవా సమితి (రాస్), తిరుపతి మరియు రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, కరకంబాడి వారు సం యుక్తంగా తిరుపతి అన్నమయ్య మార్గ్ నందు ఉన్న రాస్ సేవా నిలయంలో మంగళవారం"జాతీయ రైతు దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారు రామచంద్రాపురం మండలం, మిట్టమీద కండ్రిగ గ్రామానికి చెందిన మునిరత్నం నాయుడు వివిధ పంటలలో, వరిలో డ్రమ్ సీడర్ పద్దతి, అంటు కట్టిన వంగ పంట సాగు, పట్టు పరిశ్రమలో నూతన మల్బరీ రకాలు, పట్టు పురుగుల పెంపకంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలలో కృషి విజ్ఞాన కేంద్రం వారి ద్వారా తెలుసుకొని అవలంబించి అధిక దిగుబడులు మరియు ఆదాయం పొందడం వలన వారు ఈ పురస్కారానికి ఎంపిక చేశారని ఆయన తెలిపారు. ఈ పురస్కారాన్ని ముఖ్య అతిథిగా పాల్గొన్న డి.సి..సి.బి. ఛైర్మన్, అమాస రాజశేఖర్ రెడ్డి, రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటరత్నం చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాస్ – కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్, పశు వైద్య శాస్త్రవేత్త డా అనూష, రాస్ పొదుపు సంఘాల డైరెక్టర్, నాగరాజు, వివిధ మండలాలకు చెందిన రైతులు, రాస్ ప్రాజెక్ట్ ఆఫీసర్లు బాలాజీ రెడ్డి, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీవో అధ్యక్షుడికి ఘన సత్కారం

### టిడిపి సీనియర్ నాయకులు గాలి.మురళి నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

ఆంధ్రప్రదేశ్ ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన చెంచురత్నం యాదవ్ ను తొట్టంబేడు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాలి మురళి నాయుడ ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాలి.మురళి నాయుడు మాట్లాడుతూ..చెంచురత్నం యాదవ్ కు అభినందనలు తెలియజేస్తూ బాధ్యతాహితంగా విధులు నిర్వహించాలని ఆయన కోరారు. ఉద్యోగ సంఘ నాయకులకు ఏపీ ఎన్జిజిఓ సభ్యులకు ఉద్యోగస్తులకు ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే పరిష్కరించవలసిందిగా ఈ సందర్భంగా ఆయన కోరుకున్నారు, చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ..గత పది సంవత్సరాలుగా ఎన్జీవో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడిగా ఉంటూ ఉద్యోగ సంఘాల నాయకులకు ఉద్యోగస్తులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేశానని అన్నారు...

## వాకాడులో మత్స్య విక్రయ కాంప్లెక్స్ నిర్మాణం

### -స్థలం కేటాయించాలని ఛైర్మన్‌కు వినతి పత్రం



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల కేంద్రమైన వాకాడు అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద మత్స్య విక్రయ కాంప్లెక్స్ నిర్మించి చేపలు విక్రయించే మత్స్యకార మహిళలకు ఆశ్రయం కల్పించాలని ఫిష్ కాన్ కన్వీనర్ అప్పం.జయపాల్ సారథ్యంలో మత్స్యశాఖ కార్పొరేషన్ ఛైర్మన్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. వాకాడు అశోక్ పిల్లర్ సెంటర్ వద్ద సర్వే నెంబర్ 61 – 2 b లో 90 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందని అందులో 30 సెంట్లు విక్రయ కాంప్లెక్స్ కు కేటాయించినట్లయితే వాకాడు మండల సముద్ర తీర ప్రాంతాలలో నివసించు కొండూరు పాలెం, అంజలాపురం, శ్రీనివాసపురం, పంబలి, లైట్ హౌస్, వాడపాలెం నవాబుపేట గ్రామాలలో సముద్రంలో వేటాడి జీవించు మూడువేల మంది మత్స్యకార కుటుంబాలకు వారు వేటాడే చేపలు, రొయ్యలు, పీతలు ఇతరత్రా మత్స్య సంపదను కొందరు పేద మత్స్యకార మహిళలు ప్రస్తుతం మత్స్య విక్రయ కాంప్లెక్స్ లేని కారణంగా రోడ్డు అంచున విక్రయించడం జరుగుతుంది. అందువలన కొనుగోలుదారులు రావడం వలన కొన్ని సందర్భాలలో ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుంది. ఆదివారంలో అయితే ఆ ప్రాంతంలో ట్రాఫి క్పూర్తిగా స్తంభించిపోయి వాహన చోటుకులు, పాదచారులు సైతం ఇబ్బందులకు లోనవుతున్నారు. ఈ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని పేద మత్స్యకారులను ఆదుకునే నిమిత్తం మత్స్య విక్రయ కాంప్లెక్స్ కు స్థలం కేటాయించవలసిందిగా అభ్యర్థించడం జరిగింది. సదరు అర్జీ కాపీని మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వారికి కూడా అందజేసినట్లు కన్వీనర్ అప్పం.జైపాల్ తెలిపారు. మెమొరండం ఇచ్చే సమయంలో మత్స్యకార మహిళలు సైతం వెంట ఉన్నారని ఆయన తెలిపారు.

# మద్యం సేవించి వాహనం నడిపే వారి పై కటిన చర్యలు

- మద్యం సేవించి పట్టుబడితే కేసు నమోదు మరియు డ్రైవింగ్ లైసెన్స్ ను 6 నెలల పాటు సస్పెండ్.
- హెల్మెట్ ధరించండి మీ నిర్లక్ష్యం మీ ప్రాణాలకే కాదు మీ కుటుంబ భవిష్యత్తుకూ ప్రమాదం. మీ కుటుంబం మీ కోసం ఎదురు చూస్తోంది.
- చిన్న జాగ్రత్త - పెద్ద ప్రమాదాన్ని నివారిస్తుంది.
- జిల్లా వ్యాప్తంగా హైవే రోడ్ సేఫ్టీ వాహనాలకు బ్రీత్ అన లైజర్లు పట్టుపడితే కఠిన చర్యలు.



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఈరోజు తిరుపతి జిల్లా రేణిగుంట ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలో హైవే రోడ్ సేఫ్టీ మొబైల్ వాహనాలకు బ్రీత్ అనలైజర్ పరికరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అనం రాంనారాయణ రెడ్డి, ఎండోమెంట్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ (రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు, తిరుపతి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి), రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైవే రోడ్డు భద్రతా విధుల్లో వినియోగించేందుకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 10 హైవే రోడ్ సేఫ్టీ వాహనాలకు ఒక్కో బ్రీత్ అనలైజర్‌ను పోలీస్ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, మరియు చంద్రగిరి ఎమ్మెల్యే పులిపర్తి నాని, టుడా ఛైర్మన్ డాలర్ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశమని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు దుఃఖంలో మునిగిపోతున్నాయని, ఇటువంటి ప్రమాదాలను అరికట్టేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు. తిరుపతి జిల్లా పరిధిలో జాతీయ, రాష్ట్ర రహదారులు విస్తారంగా ఉన్నందున, హైవే రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించడం అవసరమని అన్నారు. ఈ నేపథ్యంలో హైవే రోడ్ సేఫ్టీ వాహనాలకు బ్రీత్ అనలైజర్‌లను అందించడం ద్వారా మద్యం సేవించి వాహనం నడిపే వారిని తక్షణమే గుర్తించి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా హెల్మెట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, వేగ నియంత్రణ వంటి అంశాల్లో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల అనేక కుటుంబాలు నష్ట పోతున్నాయని, రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా



ప్రతి పౌరుడి బాధ్యత అని హోమ్ మంత్రి గారు పేర్కొన్నారు. ప్రజలు హెల్మెట్ వినియోగం, వేగ నియంత్రణ, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలో 10 జాతీయ రహదారులు, 13 రాష్ట్ర రహదారులు ఉన్నాయని తెలిపారు. గత ఏడాది కాలంలో జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో సుమారు 500 మంది మృతి చెందగా, 1300 మందికి పైగా గాయాల పాలయ్యారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలపై చేసిన లోతైన విశ్లేషణలో, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్ ప్రయాణం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి కారణాల వల్ల మరణాలు, గాయాలు అధికంగా జరుగుతున్నట్లు గుర్తించామని తెలిపారు. నాలుగు అంచెల రోడ్డు భద్రతా ప్రత్యేక ప్రణాళిక ప్రకారం. వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యం, మద్యం సేవించి వాహనం నడిపితే కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్కూళ్లు, కాలేజీలు, టోల్ గేట్లు, పెట్రోల్ బంకులు, ముఖ్య కూడళ్ల వద్ద అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తో కలిసి భారీ హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి జిల్లా వ్యాప్తంగా 40 బ్లాక్ స్పాట్లను గుర్తించామని, అక్కడ బ్యారికేడ్లు, సైన్ బోర్డులు, హోర్డింగ్స్ ఏర్పాటు చేశామని వివరించారు. నేషనల్ హైవే, స్టేట్ హైవే, ట్రాన్స్ పోర్ట్ శాఖలతో సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పోలీస్ శాఖ లక్ష్యం జరిమానా కాదు ప్రజల ప్రాణాల రక్షణ అని స్పష్టం చేశారు. ఈ ఏడాది మద్యం సేవించి వాహనం నడిపిన 3300 మందిపై కేసులు నమోదు చేసి, కోర్టు ద్వారా జరిమానాలు, కొందరికి జైలు శిక్షలు అమలు చేశామని తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 44,000 మందిపై చర్యలు తీసుకున్నామని, డిసెంబర్ 15 నుంచి నిబంధనను జిల్లా వ్యాప్తంగా కఠినంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 10 హైవే రోడ్ సేఫ్టీ వాహనాలు రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్‌లకు తక్షణ స్పందన ఇస్తున్నామని జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదలను అరికట్టాడని అనేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తిరుపతిలోని జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఈ వాహనాలను నిరంతరం మానిటర్ చేస్తున్నామని వివరించారు. ఈరోజు ప్రతి రోడ్ సేఫ్టీ వాహనానికి బ్రీత్ అనలైజర్ అందించడంతో పాటు, ప్రతి పోలీస్ స్టేషన్‌లో కూడా బ్రీత్ అనలైజర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పాటించాలని రోడ్డు ప్రమా దాల నివారణలో అందరు భాగస్వాములు అయ్యి. మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తు న్నారు ఇది మర్చిపోవద్దు. చిన్న జాగ్రత్త పెద్ద ప్రమాదాన్ని నివారిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పీలు రవిమనోహర చారి (శాంతి భద్రత), నాగ భూషణం (క్రైమ్), శ్రీనివాసరావు (సయుధదళం), డిఎస్పీలు, సి.ఐ లు, ఆర్.ఐ లు పాల్గొన్నారు.

# అంధకారానికి చెక్.. ప్రజలకు వెలుగులు


### - మండలంలో విద్యుత్ శాక ఎఈ జగదీష్ అధ్వర్యంలో కరెంటోళ్ల జనబాటు కార్యక్రమం

ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం



ఆంధ్రప్రదేశ్ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో దొరవారిసత్రం మండలం పూలతోట సబ్‌స్టేషన్ పరిధిలోని పూలతోట గ్రామంలో విద్యుత్ శాఖ ఎఈ జగదీష్ ఆధ్వర్యంలో 'కరెంటోళ్ల జనబాటు' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ వినియోగదారుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని తక్షణ పరిష్కార మార్గాలను చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ బిల్లులపై అవగాహన బిల్లుల సవరణ, మీటర్ రీడింగ్ అంశాలు, సేవల నాణ్యత, భద్రతా ప్రమాణాలు వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ అనధికార కనెక్షన్లు, విద్యుత్ దొంగతనాలు నివారించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. విద్యుత్ వినియోగ దారులు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతులు అందజేశారు. వాటిని సకాలంలో పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్లు, ఫిర్యాదుల నమోదు విధానం గురించి కూడా తెలిపారు విద్యుత్ సేవల్లో పారదర్శకత, వినియోగదారులతో నేరుగా సంభాషణే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ కిరణ్, లైన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, లైన్ మెన్ పిట్టి అంకయ్య, జూనియర్ లైన్ మెన్ నాగూర్ ,స్థానిక విద్యుత్ సిబ్బంది జగన్, తదితర సిబ్బంది పాల్గొనారు.

## జన్మదిన వేడుకలకు దూరంగా ఉంటున్నా.. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

24వ తేదీ తన జన్మదినం సందర్భంగా ఎలాంటి వేడుకలు నిర్వహించుకోవడం లేదని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగం గా తమ నాయకుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి జైలులో నిర్బంధించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ఈ పరిస్థితుల్లో జన్మదిన వేడుకలు జరుపుకోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో చంద్రగిరి నియోజ కవర్గంతో పాటు ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ కూడా తన జన్మదిన వేడుకలు నిర్వహించవద్దని విజ్ఞప్తి చేశారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటమే తనకు నిజమైన జన్మదిన సందేశమని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి స్పష్టం చేశారు...

# జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లోతొండవాడ విద్యార్థులురాష్ట్రస్థాయి రెండవ బహుమతి కైవసం..!

### - విద్యార్థినులకు, హెడ్మాస్టర్‌కు శాలువాలు కప్పి, పూలమాలలతో కూటమి నాయకుల ఘన సత్కారం...

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఏపీఎస్పీడీసీఎల్ నిర్వహించిన ఎనర్జీ ఎగ్జిబిషన్‌లో తొండవాడ మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించారు.రాష్ట్ర స్థాయి జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు తిరుపతి ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో అత్యంత వైభవంగానిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ఎనర్జీ ఎగ్జిబిషన్‌లో చంద్రగిరి మండలం, తొండవాడ మోడల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ (రెండో) బహుమతి సాధించి గ్రామానికి మరియు పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ ఘనత సాధించిన విద్యార్థినులను, వారికి మార్గనిర్దేశం చేసిన హెడ్మాస్టర్‌ను మంగళవారం ఉదయం మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ లు లలిత కుమారి మరియు భాస్కర్ బాబు గారి ఆధ్వర్యంలో తొండవాడ గ్రామ కూటమి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పులికంటి మోహన్ రెడ్డి, ఉమాపతి రెడ్డి, మధుసూధన్





రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, రఘునాథ్ రెడ్డి, సుదర్శన్, అయ్యప్ప, పరుశురాం, హరి, జగనాథ్ రెడ్డి, రాఘవేంద్ర, మహేష్ రెడ్డి, విజయ భాస్కర్, గ్రామస్తులు కలసి విద్యార్థినులకు, హెడ్మాస్టర్‌కు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ప్రతిభను కనబరిచిన విద్యార్థినులకు వస్త్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా నాయకులు పులికంటి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఇంధన పొదుపు, గ్రీన్ ఎనర్జీ వంటి ఆధునిక అంశాలపై అవగాహన పెంచుకుని రాష్ట్ర స్థాయి అవార్డులు సాధించడం గర్వకారణం. విద్యార్థుల ప్రతిభను ప్రత్యేకంగా కొనియాడారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ స్థాయికి ధీటుగా రాణించడం సంతోషదాయకమని వారు పేర్కొన్నారు. పాఠశాలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్ది, భవిష్యత్తులో గ్రామానికి మరిన్ని జాతీయ స్థాయి అవార్డులు తీసుకురావాలి” అని హెడ్మాస్టర్‌ను కోరారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.తొండవాడ స్కూల్ హెడ్మాస్టర్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. తిరుపతిలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులు కె. లాస్య ప్రియ, ప్రతిభ ప్రదర్శించిన గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ టెక్నాలజీ ప్రాజెక్టులను ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పరిశీలించి వారిని అభినందించారు. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తన నియోజకవర్గ విద్యార్థినులను, పాఠశాల హెడ్మాస్టర్‌ను మంత్రికి ప్రత్యేకంగా పరిచయం చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు మంత్రి మరియు ఎమ్మెల్యే చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేసినట్లు స్కూల్ హెడ్మాస్టర్ తెలిపారు.

# గురుకుల విద్యార్థుల భవిష్యత్‌కు నర్సులే మూలం

### గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల తెలుగు గంగ కాలని

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్ నిర్మాణంలో నర్సుల పాత్ర అత్యంత కీలకమని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల ఒస్డ్ రామోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల కార్యదర్శి గౌతమి, ఐఏఎస్ సూచనల మేరకు మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగు గంగ కాలనీ వద్ద ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల బాలికల విభాగంలో ఒక రోజు నర్సుల శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ





శిక్షణ కార్యక్రమానికి చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, సత్యసాయి జిల్లాల పరిధిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు మరియు కళాశాలల్లో పని చేస్తున్న నర్సులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఒస్డ్ రామో హన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఆరు శిక్షణ తరగతులు పూర్తయ్యాయని ఇది ఏడవ శిక్షణ కార్యక్రమమని తెలిపా రు. గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మంచి ఆరోగ్యం అందించడమే లక్ష్యంగా నర్సులు అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం బాగుంటేనే వారు చదువులో రాణించి మంచి భవిష్యత్‌ను నిర్మించుకోగలరని ఆయన పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ రెడ్డి రూపేష్ గౌడ్ మాట్లాడుతూ..నర్సులు చిత్త శుద్ధితో సేవాభావంతో పని చేయాలని సూచించారు. ఆరోగ్య సంరక్షణలో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద సమస్యలకు దారి తీస్తుందని అందుకే ప్రతి నర్స్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. లలిత మాట్లాడుతూ..సేవా భావంతో పని చేసినప్పుడే ఉన్నతమైన సమాజాన్ని నిర్మించగలమని అన్నారు. గిరిజన విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడంలో గురుకుల నర్సుల పాత్ర అమూల్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయభాస్కర్ రెడ్డి, నాగేశ్వర్ రావు, రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ రజని, ఉపాధ్యాయులు, నర్సులు తదితరులు పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు...

# టిడిపి నేత ను పరామర్శించిన ఎమ్మెల్యే ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :



ఇటీవల టిడిపి నాయకుడు వివాహ కార్యక్రమానికి వెళుతూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తిరుపతిలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న తులసి కృష్ణాపురంకు చెందిన టిడిపి సీనియర్ నేత భూమన. మునిశేఖర్ రెడ్డిని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం తన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలు కుంటారు మళ్లీ ప్రజా జీవితంలోకి వస్తున్నారని ఆత్మస్థైర్యం కల్పించారు.

**బాధితులను ఆదుకోవడంలో చంద్రబాబు ముందుంటారు...**

బాధితులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వంతోపాటు సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందుంటారని సత్యవేడు ఆదిమూలం స్పష్టం చేశారు. టిడిపి నేత పరామర్శానంతరం పిచ్చాటూరుకు చేరుకుని సీఎం రిలీఫ్ ఫండ్ కింద ధూళినేని. సుశీలమ్మ అనే బాధితురాలికి వచ్చిన ఒక లక్ష 25 వేల రూపాయలు చెక్కును వారి ఇంటికి వెళ్లి నేరుగా అందించారు. బాధితులు సంప్రమాచర్యానికి లోనయ్యారు. ఆరోగ్యం మెరుగుపడే వరకు బాధితురాలికి సపర్యాలు చేయాలని ఆ కుటుంబ సభ్యులకు పలికారు. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ కింద వచ్చిన మొత్తం ఏడు లక్షల 75 వేల రూపాయలు అయింది. వివరాల్లోకెళ్తే గత రెండు రోజుల క్రితం నారాయణ వనంలో మండలానికి చెందిన శివగిరి గ్రామానికి చెందిన శివయ్య 4.70 లక్షలు, వెంగళత్తూరు గ్రామస్తుడు నాగేశ్వరరావు 59 వేల 986 రూపాయలు, రామగిరి కి చెందిన అరుణ్ కుమార్ 1,18,450 చెక్కులను అందించారు. మండలానికి చెందిన ఐదుగురు బాధిత కుటుంబాలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లబ్ధి పొందారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఇలంగోవన్ రెడ్డి, దీన దయాల్ రెడ్డి, రుద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

# హోంమంత్రిని కలసిన టిడిపి జిల్లా కార్యదర్శి ఆర్.ముని రామయ్య

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి



తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయంలో రెండు రోజుల తిరుమల తిరుపతి పర్యటన ముగించుకొని విజయవాడ వెళుతున్న హోం మంత్రి వంగలపూడి అనితను టిడిపి తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి, తిరుపతి కోపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఆర్.ముని రామయ్య మంగళవారం రేణిగుంట విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హోం మంత్రిని ముని రామయ్య శాలువతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. అంతకుముందు రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ను ఆర్.ముని రామయ్య కలిసి శాలువ తో సత్కరించి వీడ్కోలు పలికారు. త్వరలో ప్రకటించబోయే నామినేటెడ్ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామని జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యప్రసాద్ ముని రామయ్యకు హామీ ఇచ్చారు...

# గంగా ప్రసాద్‌ను కలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం



ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :
సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మంగళవారం ప్రముఖ పారిశ్రామిక వేత్త గంగా ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్యవేడు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, పరిశ్రమల విస్తరణ ద్వారా ఉపాధి అవకాశాల సృష్టి, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిపై ఇరువురు విస్తృతంగా చర్చించారు.

# నాగలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి-ప్రిన్సిపాల్ శ్రీదేవి

నాగలాపురం, ప్రజా భూమి ప్రతినిధి




నాగలాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కామర్స్ అధ్యాపకులు మధుసూధన్ తెలిపారు. మంగళవారం అధ్యాపకులు వేంబాకం,బీరకుప్పం పాఠశాలలో అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. కళాశాలలో అడ్మిషన్లు పెంచేలా డ్రైవ్ ముందస్తుగానే నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు.ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్య, తక్కువ ఫీజులు, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందుతున్నాయి. విద్యార్థులు ఈ అవకాశాలను వినియోగించుకుని తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపకుండా ప్రభుత్వ కాలేజీల్లో చేరాలి’ అని ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యకులు పాల్గొన్నారు.

# 108 అంబులెన్సు లో మగ బిడ్డకు జన్మనిచ్చిన తల్లి

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం పంబలి గ్రామానికి చెందిన ఈగ.పల్లవి అనే గర్భిణి స్త్రీకి పురిటి నొప్పులు ఎక్కువగా రావడం తో గ్రామస్తులు 108 కి ఫోన్ చేయగా చిల్లకూరుకు చెందిన 108 అంబులెన్స్ చేరుకొని పంబలి నుండి వాకాడు గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించే క్రమంలో వాకాడు రెసిడెన్షియల్ స్కూల్ సమీపంలో పల్లవికి ప్రస్వము కాగా బొడ్డు తాడు మెడలో వేసుకుని జన్మించడంతో ఇ.ఎం.టి జాగ్రత్తగా కాన్పు చేసి ప్రథమ చికిత్స అందజేశారు.పల్లవికి ఇది మూడవ కాన్పు ఇంతకుముందు ఒక పాప,ఒక బాబు ఉన్నారు కాన్పు జాగ్రత్తగా చేసిన చిల్లకూరు108 సిబ్బంది ఇ.ఎం.టి కృష్ణయ్య మరియు పైలెట్ సనత్ కు పల్లవి కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మార్పీ ధరలకే యూరియా సరఫరా -ఏవో మమత



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం
రామచంద్రాపురం మండలంలోని రైతులందరికీ తెలియజేయడం ఏమనగా గత కొన్ని రోజులగా మండలంలో జరుగుతున్న యూరియా సరఫరా మీద వస్తున్నటువంటి వార్తలను దృష్టిలో పెట్టుకొని మండలంలో వివిధ చోట్ల జరుగుతున్నటువంటి యూరియా సరఫరా లో కొన్ని మార్పులు చేయడమైనది. రైతులు విధిగా తమ పట్టాదారు పాసు బుక్కు లో తీసుకున్నటువంటి బస్తాలు సంబంధిత గ్రామ వ్యవసాయ అధికారి చే నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది. తద్వారా రెండవ దఫా యూరియా సరఫరా లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఉంటుందని భావిస్తున్నాము. మరియు ఒక బస్తా ఎమ్మార్పీ ధర అయినటువంటి 266.5 రూపాయలకే సంబంధిత వ్యవసాయ అధికారి దగ్గర నగదు జమ చేసుకోవలసిందిగా మండలంలోని రైతులందరికీ తెలియజేస్తున్నాను. ఎక్కడైనా సంబంధిత అధికారి ఎమ్మార్పీ ధర కన్నా అధిక ధరకి యూరియా సరఫరా చేసినట్లు కంప్లైంట్ వచ్చినట్లయితే వాళ్ల మీద కఠిన చర్యలు తీసుకోవలసి ఉంటుంది.

# 2026 ఆంగ్ల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డిపాళెం గ్రామంలోని శ్రీ పట్టాభిరామాలయంలో 2026 ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను ఆలయ ధర్మకర్త,మాజీ సొసైటీ చైర్మన్ కొడవలూరు దామోదరరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయంలోని విశేషమైన సందర్భాలలోని చిత్రాలతో కేలండర్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు.ఆర్థికంగా సహకరించిన చెన్నైకి చెందిన వ్యాపారస్తులకు,ప్రోత్సహించిన పొక్కాళి సతీష్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు.కార్యక్రమంలో మనోహర్ రెడ్డి,నరేంద్ర రెడ్డి,శ్రీరామసేన అధ్యక్ష కార్యదర్శులు హరీష్ కుమార్ రెడ్డి,శివకుమార్,వంశీ,వినయ్ ఆలయ ప్రధాన అర్చకులు దీవి అనంతాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# నెల్లిపూడి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

### -నెల్లిపూడి పంచాయతీ టిడిపి ఇంచార్జ్- హరీష్ నాయుడు



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం నెల్లిపూడి పంచాయతీ గ్రామ స్థిర నివాసి,వ్యాపారవేత్త కల్లూరు.హరీష్ నాయుడు టిడిపి పార్టీ అభిమానంతో ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో నెల్లిపూడి పంచాయతీ కార్యకలాపాలలో ముందుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాడు.వాకాడు మండల కూటమి ప్రభుత్వ విజయంలో తన కష్టాన్ని గుర్తించిన నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పాశం.సునీల్ కుమార్ నెల్లిపూడి పంచాయతీ టీడీపీ కార్యకలాపాలను గ్రామ నాయకులతో,ప్రజలతో మమేకమై అభివృద్ధి దిశగా పనులు చేయాలని టిడిపి పార్టీ నెల్లిపూడి పంచాయతీ ఇన్చార్జిగా పూర్తి బాధ్యతను అప్పగించారు. టిడిపి నాయకుడు కల్లూరు. హరీష్ నాయుడు మాట్లాడుతూ నెల్లిపూడి పంచాయతీ నా దత్తత,అభిమాన గ్రామంగా తీసుకొని ప్రజలకు సేవ చేస్తానని,నా మీద గౌరవంతో అభిమానంతో నాకు బాధ్యతలను అప్పజెప్పిన ఎమ్మెల్యే డాక్టర్ పాశం.సునీల్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజలలో చైతన్యం కల్పించి అటు టిడిపి పార్టీ అభ్యున్నతకు మరియు నిరుపేద ప్రజలకు మౌలిక వసతులను తీర్చి నెల్లిపూడి పంచాయతీని వాకాడు మండలంలో త్వరలో ఆదర్శ పంచాయతీగా రూపు దిద్దుతానని హామీ ఇచ్చారు. నెల్లిపూడి గ్రామపంచాయతీ ప్రజలు హరీష్ నాయుడుకు అన్ని విధాల కలిసిమెలసి విభేదాలు లేకుండా పంచాయతీని అభివృద్ధి పథంలో నడుపుకుంటామని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.

# సీఎం సహాయనిధి బాధితులకు ఓ వరం

### - ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం
హొముఖ్యమంత్రి సహాయనిధి బాధితులకు ఓ వరం లాంటిదని ఎమ్మెల్యే పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. మంగళవారం చంద్రగిరి నియోజకవవర్గ టిడిపి కార్యాలయంలో రామచంద్రపురం మండలం కు సంబందించిన పలువురికి రూ. 23 లక్షల 74 వేల రూపాయలను వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను ఎమ్మెల్యే పులివర్తి నాని పంపిణీ చేశారు. నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆర్థిక సహాయం కోసం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతోహా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేయడంతో బాధితులు హర్షం వ్యక్తం చేశారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్యక్షుడు ఆరి లీల మోహన్ నాయుడు, తానికొండ రెడ్డప్ప నాయుడు, శ్రావణ్, తానికొండ గోపి చౌదరి, నూతన పాటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఈవీ బస్సు 'పల్లె వెలుగు' అయినా ఏసీనే

**వచ్చే ఏడాది కొత్తగా 1,450 ఎలక్ట్రిక్ బస్సులు**

**కేంద్రం నుంచి రానున్న మరో 1,050 ఈవీలు**

**పుష్కరాల కోసం గోదావరి జిల్లాల్లో ముందుగా ఛార్జింగ్ స్టేషన్లు**

**ఏపీఎస్ ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు నిర్దేశం**




ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:

ఏపీఎస్ ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశ పెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'పల్లెవెలుగు'కు చెందినవైనా తప్పనిసరిగా ఏసీవే ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అలాగే వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1,450 బస్సులు కూడా ఈవీనే కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. అలాగే, రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి జిల్లాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ముందుగా ఏర్పాటు చేయాలని...వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టే ఈ బస్సుల రోడ్ మ్యాప్‌పై సచివాలయంలో మంగళవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వచ్చే ఐదేళ్లలో 8,819 డీజిల్ బస్సుల స్థానంలో ఈవీ బస్సులను ప్రవేశ పెట్టేందుకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. ఇంకా 8 ఏళ్ల కన్నా ఎక్కువ కాల పరిమితి ఉన్న బస్సులను ఈవీలుగా మార్పిడి చేయాలని నిర్దేశించారు. ప్రయాణికుల అవసరాలు తీర్చేలా, సౌకర్యాలు మెరుగయ్యేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. స్త్రీ శక్తి – మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకంతో తలెత్తిన రద్దీకి తగినట్టుగా నూతన బస్సులు ప్రవేశపెట్టాల్సి ఉందన్నారు. పర్యావరణహితంగా ప్రజా రవాణారాష్ట్రంలో పర్యావరణహితమైన ప్రజా రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఈవీ బస్సులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. 2030 నాటికి దశలవారీగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్, సీఎన్జీ బస్సులను మాత్రమే నిర్వహించాలన్నారు. దీంతో కాలుష్యం తగ్గడమే కాకుండా సంస్థపై ఆర్థిక భారం తగ్గుతుందని చెప్పారు. అలాగే ఈ బస్సుల మెయింటెనెన్స్ ప్రైవేట్ ఆపరేటర్లకు అప్పగించాలన్నారు.

స్వయం సమృద్ధి సాధించేలా... రైల్వే శాఖ తరహాలో ఏపీఎస్ఆర్టీసీ కార్గో రవాణాపై మరింత దృష్టి పెట్టాలన్నారు. అన్ని బస్ స్టేషన్లకు వాణిజ్య పరంగా మరింత ఆదాయం వచ్చేలా ఆలోచన చేయాలన్నారు. మరోవైపు పీఎం - ఈ బస్ సేవా పథకం కింద 750 ఈ-బస్సులు రాష్ట్రానికి అందిస్తోందని, అలాగే తిరుమల–తిరుపతికి మరో 300 ఈ-బస్సులు ఇచ్చేందుకు కూడా కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించదని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. థింక్ గ్యాస్ సంస్థ భాగస్వామ్యంతో చిత్తూరు–వెల్లూరు మార్గంలో నడిపే డీజిల్ బస్సులను సీఎన్జీగా మార్చే పైలట్ ప్రాజెక్ట్ ట్రయల్ రన్ విజయవంతమైందని అధికారులు చెప్పారు.



## రైతు సంఘం జిల్లా మహాసభ జయప్రదానికి కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

ఈనెల 29వ తేదీ సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలో జరగనున్న రైతు సంఘం తిరుపతి జిల్లా ప్రధమ మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ, ఈరోజు శ్రీకాళహస్తి మండలం వేడం గ్రామంలో రైతుల ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామానాయుడు హాజరై, మహాసభ విజయానికి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాటం అవసరమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొని, మహాసభను విజయవంతం చేయడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

## చిత్తూరు జిల్లా కలెక్టర్ ని కలిసిన నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్



ప్రజాభూమిప్రతినిధి - నగరి

చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధి కార్యక్ర మాలు, పెండింగ్ లో ఉన్న ఈఏపి రోడ్లు నిర్మాణం, ఉచిత ఇండ్ల స్థలాలు, రెవిన్యూ సమస్యలు, నియోజకవర్గంకు సంబందించిన పలు విషయాలపై జిల్లా కలెక్టర్ తో చర్చించారు.

## జిల్లా స్థాయి మహిళా ఉపాధ్యాయుల త్రో బాల్ పోటీలు

### శ్రీకాళహస్తి డివిజన్ విజేతగా పిచ్చాటూరు



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

జిల్లా స్థాయిలో మహిళా ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన త్రో బాల్ పోటీలు ఈరోజు రాగిగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్సాహంగా జరిగాయి. ఈ పోటీలకు తిరుపతి, శ్రీకాళహస్తి, గూడూరు, సూళ్లూరుపేట అనే నాలుగు డివిజన్ల నుంచి జట్లు పాల్గొని ప్రతిభను ప్రదర్శించాయి.ఈ జిల్లా స్థాయి సెలక్షన్స్‌లో శ్రీకాళహస్తి డివిజన్‌కు చెందిన పిచ్చాటూరు మండలం జట్టు విజేతగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. పిచ్చాటూరు జట్టు సమష్టి ఆటతీరు, క్రమశిక్షణతో కూడిన ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది.జట్టుకు కెప్టెన్‌గా హేమమాలిని బాధ్యతలు నిర్వహించగా, కోచ్‌గా పిచ్చాటూరు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గిరి ప్రకాష్ సమర్థంగా మార్గనిర్దేశం చేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులను కేవీబి. పురం ఎంఈఓ లక్ష్మీపతితో పాటు ప్రధానోపాధ్యాయులు వెంకట కృష్ణయ్య ప్రత్యేకంగా అభినందించారు.మహిళా ఉపాధ్యాయుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో ఇలాంటి పోటీలు కీలకమని వారు పేర్కొంటూ, రాష్ట్ర స్థాయిలో కూడా పిచ్చాటూరు జట్టు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అటవీ ప్రాంతాల్లో డ్రోన్ల పర్యవేక్షణ

### నేర నియంత్రణకు సులభం

ప్రజాభూమి, లేపాక్షి :

మండల పరిధిలోని అటవీ ప్రాంతాల్లో డ్రోన్ల పర్యవేక్షణ వల్ల నేర నియంత్రణ సులభం అవుతుందని హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్రలు పేర్కొన్నారు. మంగళవారం లేపాక్షి పరిసర అటవీ ప్రాంతాల్లో డ్రోన్ ఆపరేషన్ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసేందుకు డ్రోన్ ఆపరేషన్ చేపట్టడం జరిగిందన్నారు. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల కదలికలను ఎప్పటికప్పుడు గుర్తిస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు, ప్రజా భద్రతకు భంగం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఈ ఆపరేషన్ చేపట్టినట్టు వారు తెలిపారు. డ్రోన్ ద్వారా అటవీ ప్రాంతంలో భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, అనుమానాస్పద చలనాలను మంగళవారం రికార్డు చేయడం జరిగిందన్నారు. డ్రోన్ ఆపరేషన్ను తరచుగా నిర్వహించడం వల్ల మండలంలో నేర కార్యకలాపాలు అదుపు చేసేందుకు వీలుంటుంది అన్నారు. అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పదంగా ఎవరైనా సంచరిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బందితోపాటు, సాంకేతిక బృందాలు పాల్గొన్నారు.





## ఆర్థిక వ్యవస్థకు, ప్రజల జీవనానికి రైతే వెన్నెముక

- నేడు ఆధునిక సాంకేతికత చేయూతతో వ్యవసాయ రంగం ముందుకెళ్తోంది
- కిసాన్ సువిధ యాప్‌తో అన్నదాతకు బహుళ ప్రయోజనాలు
- జాతీయ రైతు దినోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల జీవనానికి రైతే వెన్నెముక అని.. నేడు ఆధునిక సాంకేతికత చేయూతతో వ్యవసాయ రంగం వడివడిగా ముందుకెళ్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.జాతీయ రైతు దినోత్సవం (కిసాన్ దివస్) సందర్భంగా మంగళవారం నగరంలోని శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ తాను కూడా ప్లాంట్ ఫిజియాలజీలో పీహెచ్‌డీ చేశానని.. తానూ రైతుబిడ్డనేని, తల్లిదండ్రులు ఇప్పటికీ వ్యవసాయం చేస్తూ ఉంటారన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని.. కిసాన్ సువిధ యాప్‌తో పంటను ఏ పురుగులు నాశనం చేస్తున్నాయి? ఏ వాతావరణ ానికి ఏ పంట అనుకూలం? అందుబాటులో ఉన్న వ్యవసాయ యంత్ర పరికరాలు, వ్యవసాయ మార్కెటింగ్, ప్రకృతి వ్యవసాయం తదితరాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. నేడు కచ్చితమైన వ్యవసాయం దేశవ్యాప్తంగా అమలవుతోందని.. డ్రోన్ సాంకేతికత, జీవన ఎరువులు, నానో ఎరువులు తదితరాలపైనా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడారు.

ముమ్ముందు ఇంకా డ్రోన్‌ల అవసరం ఎక్కువగా ఉందని.. ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల క్షేమం, సంక్షేమానికి వినూత్న పథకాలు, కార్యక్రమాలతో కృషిచేస్తోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్ వై.శివశంకర్ మాట్లాడుతూ దైశానికి అన్నదాత రైతు అని, రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మన కంచంలోకి అన్నం రాదని, మనం కడుపునిండా తింటున్నామంటే అది రైతు వల్లేనని పేర్కొన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన, పోస్టర్ ప్రజంటేషన్, వక్తృత్వ పోటీల్లో విజేతలకు కలెక్టర్ లక్ష్మీశ బహుమతులు అందజేశారు. అన్నదాతలను సత్కరించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా. వీవీఎస్ కుమార్, వృక్షశాస్త్ర విభాగం అధ్యాపకులు టి.సలోమి, బి.శైలజ, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

## హక్కులు చట్టాల్లో కాదు.. జీవితంలో కనిపించాలి..

**అభ్యుదయ వేదిక కడప జిల్లా ఉపాధ్యక్షులు కుప్పం వాసుదేవాచారి**




ప్రజాభూమి తొండూరు:

ప్రతి సంవత్సరం జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నాం. వినియోగదారుడికి ఉన్న హక్కులపై సభలు, సెమినార్లు, ప్రకటనలు జరుగుతున్నాయి. కానీ వాస్తవ పరిస్థితిని పరిశీలిస్తే, వినియోగదారుడి హక్కులు చట్ట పుస్తకాలకే పరిమితమై, అతని జీవితంలో మాత్రం ఇంకా పూర్తిగా అమలవడం లేదన్న కఠిన సత్యం బయటపడుతోంది.న్యాయశాస్త్రం వినియోగదారుడిని రక్షించే శక్తివంతమైన ఆయుధాలను అందించినప్పటికీ, ఆ ఆయుధాలు వినియోగదారుడి చేతిలోకి చేరకపోవడమే ప్రధాన సమస్యగా మారింది.

చట్టం ఉంది... కానీ న్యాయం అందరికీ అందుతుందా?



వినియోగదారుల రక్షణ చట్టం–2019 సత్వర న్యాయాన్ని హామీ ఇస్తోంది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో వినియోగదారుల న్యాయ స్థానాలు ఏర్పాటు చేసినా, కేసుల పరిష్కారం సంవత్సరాల తరబడి సాగుతు న్న ఉదాహరణలు అనేకం."త్వరిత న్యాయం" అన్న భావన ఆచరణలో నెమ్మదిగా మారి, వినియోగదారుడికి నిరాశను మిగులు స్తోంది. న్యా యం ఆలస్యమైతే అది న్యాయం కాదన్న న్యాయసూత్రం ఇక్కడ ప్రశ్నా ర్థకంగా మారుతోంది.

**అవగాహన లోపం – వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం** ..వినియోగదారుడికి తన హక్కులపై అవగాహన కల్పించడం ప్రభుత్వ బాధ్యత. కానీ గ్రామీణ ప్రాంతాల్లో వినియోగదారుల చట్టాలపై కనీస అవగాహన కూడా లేని పరిస్థితి కొనసాగుతోంది.హక్కులు తెలియకపోవడమే వ్యాపారుల దుర్వినియోగానికి మార్గం అవుతోంది. అవగాహన కార్యక్రమాలు కాగితాలపైనే ఉండటం, ఫైళ్లకే పరిమితం కావడం న్యాయవ్యవస్థ లోపాన్ని స్పష్టంగా చూపిస్తోంది.

**వ్యాపారుల శక్తి – వినియోగదారుడి బలహీనత** ..నేటి మార్కెట్ వ్యవస్థలో బహుళజాతి కంపెనీలు, కార్పొరేట్ సంస్థలు అపారమైన ఆర్థిక శక్తితో వ్యవహరిస్తున్నాయి. తప్పుడు ప్రకట నలు, దాగిన నిబంధనలు, నాణ్యతలేని ఉత్పత్తులు వినియోగదారుడిని మోసం చేస్తున్నా, చాలా సందర్భాల్లో వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం వెనుకంజ వేస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇది న్యాయశాస్త్రంలోని "సమానత్వం" సూత్రాన్ని బలహీనపరుస్తోంది.

**డిజిటల్ యుగంలో వినియోగదారుడు – కొత్త మోసాలకు బలి** ...ఆన్‌లైన్ కొనుగోళ్లు పెరిగిన ఈ కాలంలో సైబర్ మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. కానీ డిజిటల్ వినియోగదారుల ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకునే వ్యవస్థ ఇంకా పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు.న్యాయశాస్త్రం కాలానుగుణంగా మారుతున్నా, అమలు వ్యవస్థ మాత్రం ఆ వేగాన్ని అందుకోలేకపోతోంది.

**హక్కులు మాత్రమే కాదు – బాధ్యతలపై కూడా నిర్లక్ష్యం** ...వినియోగదారుడికి హక్కులు ఉన్నట్లే, బాధ్యతలు కూడా ఉన్నాయి. కానీ కొందరు వినియోగదారులు బిల్లులు తీసుకోకపోవడం, నిబంధనలు చదవకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల తమకే నష్టం తెచ్చుకుంటున్నారు.న్యాయశాస్త్రం చెప్పే హక్కులు–బాధ్యతల సమతుల్యత సమాజంలో పూర్తిగా స్థాపించబడలేదన్నది చేదు నిజం.

**దినోత్సవాలకే పరిమితమా న్యాయం?** ...జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం కేవలం ఒక కార్యక్రమంగా, ఒక ప్రకటనగా మిగిలిపోతే ప్రయోజనం లేదు. చట్టాల అమలు బల పడాలి, న్యాయస్థానాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలి, అవగాహన గ్రామస్థాయి వరకు చేరాలి.లేకపోతే వినియోగదారుడి హక్కులు పుస్తకాలలో బలంగా, జీవితంలో బలహీనంగా మిగిలిపోతాయి.న్యాయం తెలిసిన వినియోగదారుడే శక్తివంతుడు.న్యాయం అమలైనప్పుడే సమాజం న్యాయసమాజంగా మారుతుంది.జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం మనకు ఇచ్చే అసలు సందేశం ఇదే,హక్కులు చట్టాల్లో కాక, జీవనంలో కనిపించినప్పుడే నిజమైన న్యాయం సాధ్యమవుతుంది.


## జిల్లా ప్రెస్ క్లబ్ అభివృద్ధిపై కలెక్టర్ ను కలిసిన జర్నలిస్టులు

**కలెక్టర్ సానుకూల స్పందన..**

**విచారణ అధికారుల నియామకం**

**పూర్తిస్థాయి ప్రక్షాళన జరిగే వరకూ ప్రెస్ క్లబ్ సీజ్**

**9 మంది సభ్యులతో అడ్ హక్ కమిటీ ఏర్పాటు**



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రెస్ క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా జర్నలిస్టులు సమష్టిగా మంగళవారం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ను కలెక్టరేట్లోని ఆయన చాంబర్ లో కలిసి విన్నవించారు. అనేక సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ పురోగతి కుంటుపడిందని, కొందరు వ్యక్తుల ప్రమేయంతో అభివృద్ధికి నోచుకోవడం లేదని, ఈ నేపథ్యంలో ప్రెస్ క్లబ్ నిర్వహణ, కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించుకునేందుకు అవసరమైన చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను జర్నలిస్టులు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ క్రమంలో ప్రెస్ క్లబ్ కు చట్టబద్ధమైన, హేతుబద్ధతతో కూడిన కార్య నిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ క్రమంలో వేగంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అనంతపురం అర్బన్ మండల అధికారి మోహన్, డి సి ఓ అరుణకుమారిలను విచారణ అధికారులుగా నియమించారు. వెను వెంటనే తహసిల్దార్, డి సి ఓలు స్థానిక జిల్లా ప్రెస్ క్లబ్ కు చేరుకుని విచారణ చేపట్టారు.

**జిల్లా ప్రెస్ క్లబ్ సీజ్**

ప్రస్తుతం జిల్లా ప్రెస్ క్లబ్ నిర్వహణ, కార్యకలాపాలు, ప్రెస్ క్లబ్ అభివృద్ధి తదితర అంశాలపై విచారణ అధికారులు జర్నలిస్టుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నిర్వహణకు చట్టబద్ధమైన, సక్రమ నిర్వహణకు తగిన నియమ నిబంధనలు ఏర్పరిచి, పూర్తిస్థాయిలో ప్రక్షాళన గావించి, కార్యనిర్వాహక వర్గాన్ని నియమించుకునేంత వరకూ ప్రెస్ క్లబ్ ను కలెక్టర్ ఆదేశాల మేరకు సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ప్రెస్ క్లబ్ ను విచారణ అధికారులు తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. డిఐపిఆర్ఓ ఏ. బాలకొండయ్య, సిఐ యాదవ్ సమక్షంలో విచారణ అధికారులు పంచనామా నిర్వహించి అన్ని గదులకు, ప్రెస్ క్లబ్ ప్రధాన ద్వారానికి సీళ్లు వేసి సీజ్ చేశారు.

**జిల్లా ప్రెస్ క్లబ్ అభివృద్ధికి అడ్ హక్ కమిటీ ఏర్పాటు**

జిల్లా కలెక్టర్ కలిసినానంతరం ప్రెస్ క్లబ్ ప్రక్షాళన అభివృద్ధి జర్నలిస్టుల సంక్షేమం కోసం తీసుకాబోయే చర్యల్లో భాగంగా విచారణ అధికారులకు తగిన సహాయ సహకారాలు అందించేందుకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, సీనియర్ జర్నలిస్టులతో కూడిన సభ్యులతో ప్రెస్ క్లబ్ అడ్ హక్ కమిటీ ఏర్పాటయింది.

ఈ కమిటీలో పయ్యావుల ప్రవీణ్, రాచమల్లు భోగేశ్వ ర్ రెడ్డి, కే పి. కుమార్, రేపటి రామాంజనేయులు, షఫీ ఉల్లా, అక్బర్, నాగేంద్ర నాథ్ రెడ్డి, హను మంత రెడ్డి, చంద్రశేఖర్, చౌడప్ప, భీమిరెడ్డి, రాజా హొన్నూర్ లను జర్నలి స్టులు ఏకాభిప్రాయంతో నియమించుకున్నారు.

**జర్నలిస్టుల సంక్షేమానికి సహకరిస్తాం**

జిల్లా జర్నలిస్టుల సంక్షేమానికి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ తరఫున హాజరైన తహసిల్దార్ మోహన్, డిసిఓ అరుణకుమారి పేర్కొన్నారు. సమాజానికి మార్గ ద ర్శకులుగా ఉంటున్న జర్నలిస్టులకు చట్టబద్ధమైన విధివిధానాలతో కూడిన కార్యనిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేయడం ద్వారా సక్రమ కార్యకలాపాలు నిర్వహించుకోవడానికి వీలుం టుందని, ఈ ప్రక్రియ పూర్తి అయ్యేవరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మీ వెంటే ఉంటామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జర్నలి స్టులు హర్షం వ్యక్తం చేశారు.


Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

బుధవారం 24, డిసెంబర్ 2025

# మారుమూల గ్రామాలలో విద్యుత్ వెలుగులు

## మోదెల గ్రామంలో సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించిన ఆ శాఖ అధికారులు.

ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

వేలేరుపాడు మండలంలోని కనీస రహదారి సౌకర్యం లేని కొండ ప్రాంతంలోని మోదెల గ్రామానికి మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు ఎంతో శ్రమించి సోలార్ ద్వారా ఆ గ్రామంలోని 23 గృహాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడంతోపాటు లైట్లు ఫ్యాన్లు అందించడం జరిగింది.రాష్ట్రంలోని ప్రతి ఇంటికి విద్యుత్ సరఫరా చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా విద్యుత్ శాఖ అడుగులు వేస్తుంది. అటవీ ప్రాంతాలలో సాంకేతిక కారణాల వల్ల విద్యుత్ లైన్లు వెయ్యడానికి వీలు లేని ప్రాంతాలలో ,సోలార్ ద్వారా విద్యుత్ ను సరఫరా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో పీఎం జన్మన్ లో భాగంగా( పివిటిజి) ,కార్యక్రమం ద్వారా వేలేరుపాడు మండలం కోయిదా పంచాయతీ లోని మోదెల గ్రామంలో 23 గిరిజన గృహాల



కు విద్యుత్ సౌకర్యం కల్పించింది. విద్యుత్ శాఖ ఏలూరు ఎస్ఈ - పి.సాల్మన్ రాజ్ మంగళవారం విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా మారుమూల అటవీ ప్రాంతాలలోని గిరిజనులకు కూడా విద్యుత్తును సరఫరా చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ క్రమంలోనే మోదెల గ్రామంలో సోలార్ మినీ గ్రిడ్ ద్వారా 23 ఇండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. అంతేకాకుండా ఒక్కో ఇంటికి తమ శాఖ ద్వారా 5 లైట్లు, ఒక ఫ్యాన్ కూడా ఉచితంగా అందజేశామన్నారు. సోలార్ ద్వారా బ్యాటరీ అనుసంధానంతో నిరంతరం వీరికి విద్యుత్ సరఫరా జరుగుతుందని వివరించారు. అనంతరం విద్యుత్ శాఖ జంగారెడ్డిగూడెం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ, డివిజన్లో ఇప్పటి వరకు పివిటిజి ద్వారా ప్లెయిన్ ఏరియాలో 1196 ఇండ్లకు, గిరిజన ప్రాంతంలో 23 ఇండ్లకు విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు. అనంతరం మోదెల గ్రామస్తులు మాట్లాడుతూ, మారుమూల ప్రాంతంలో ఉన్న తమను గుర్తించి విద్యుత్ సరఫరా చేసిన ప్రభుత్వానికి, విద్యుత్ శాఖ అధికారులకు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు టెక్నికల్ ఈఈ టి శశిధర్, జీలుగుమిల్లి డీఈఈ కె.రమేష్, కొయ్యలగూడెం డీఈఈ వై.మధు వేలేర్ పాడు ఏఈ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబరానంటిన గోరంట్ల రవి కిరణ్ జన్మదిన వేడుకలు

## - జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రజాప్రతినిధులు

ప్రజభూమి ప్రతినిధి-రామచంద్రపురం

తెలుగుదేశం పార్టీ యువ నాయకులు టీడీపీ వైద్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ జన్మదిన వేడుకల సంబరాలు అంబరానంటాయి. ఆయన జన్మదిన వేడుకలకు రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి, రూడా చైర్మన్ టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. జి ఎస్ ఆర్ ఫౌండేషన్ మరియు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రక్త దాన కార్యక్రమం నిర్వహించారు. సుమారు వందమంది పైగా రక్తదానం చేసి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రవిరామ్ కిరణ్ మీడియాతో మాట్లాడుతూ మా నాన్న ఆశయంతో పెదనాన్న రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సేవ స్ఫూర్తితో గోరంట్ల శాంతారావు ఫౌండేషన్ స్థాపించి ఫౌండేషన్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఆర్థిక సమస్యలతో విద్యకు దూరమవుతున్న



విద్యార్థులకు స్కూల్ ఫీజులు, క్రీడాకారులకు, చిరు వ్యాపారులకు, వృద్ధులకు, వివిధ కారణాలతో ఇబ్బంది పడుతున్న ఎంతో మందికి ఫౌండేషన్ ద్వారా సేవలు కొనసాగిస్తున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా రూరల్ మండలం అధ్యక్షులు మత్సేటీ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో ఇద్దరు వృద్ధులకు తోపుడు బండ్లు మరియు గొడుగులను అందించారు. అనంతరం గోదావరి గట్టు వద్ద గౌతమీ జీవకారుణ్య సంఘంలో పంతం వీర నరేష్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో చిన్నారులతో కలిసి ఆయన భోజనం చేశారు. రక్తదానం కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన ప్రతిఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడంతో మరొకరికి ప్రాణదానం చేసినట్లవుతుందన్నారు. ఈ వేడుకలలో నగర ప్రముఖులు, టీడీపీ నాయకులు మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. నా పుట్టినరోజు సందర్భంగా నాకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా శుభాకాంక్షలు తెలిపిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు. రూరల్ నియోజకవర్గంలో గోరంట్ల రవి కిరణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నాయకులు కార్యకర్తలు సమక్షంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండలంలోని పోలీస్ స్టేషన్‌కి కొత్తగా వచ్చిన బోడ్డు రామకృష్ణ ఎస్ఐ ని మండల టిడిపి అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు వారి టిడిపి శ్రేణులు కలిసి వెళ్లి వారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, భాస్కర్ రావు మాట్లాడుతూ మండల లోని కొన్ని సమస్యలను వారి దృష్టిలో ఉంచడం కూడా జరిగింది దయచేసి మండలంలో యువత చెడు దారిన పడకుండా మాదకద్రవ్యాల బారిన పడకుండా అక్రమార్కులపై ఉక్కు పాదం మోపాలని మా కూటమి ప్రభుత్వానికి ఎటువంటి చెడ్డ పేరు రాకుండా మీరు మీ సిబ్బందితో కలిసి



మండలంలో ఎటువంటి క్రైమ్ రేట్ లేకుండా చేయాలని మేము ఆశిస్తున్నామని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షు లు చెలకాని ఉమామహేశ్వరరావు, పోడియం అప్పారావు, సొసైటీ చైర్మన్ వెంకటేశ్వరరావు, బూత్ ఇన్చార్జి వెంకటేశ్వర్లు, బండారు శివయ్య, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముప్పెన బోయిన నాగరాజు తదితరులు కలవడం జరిగింది.

## అభయ ఆంజనేయ స్వామి సన్నిధిలో అన్నదానం



ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, అప్పన వీడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవస్థానంలో 350 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు దేవస్థానం ఈవో పి.తారకేశ్వరరావు తెలిపారు.హనుమాన్ జంక్షన్ వాస్తవ్యులు యిమ్మిడిశెట్టి రామకృష ్ణప్రసాద్, నాగవెంకట భాగ్యలక్ష్మి దంపతులు అన్నదాన కార్యక్రమానికి ధన సహాయ అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేమూరి శ్రీనివాసరావు , ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు.

## మా పోరాట ఫలితమే అమరావతికి గుర్తింపు

-బిసివై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్



ప్రజా భూమి ప్రతినిధి-అమరావతి

అమరావతి రాజధాని అంటూ చెబుతున్న పాలకులు రాజధాని నగరానికి అధికారిక గుర్తింపు తీసుకుని రాలేకపోయారని బిసివై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తూ వచ్చారు. అనేక లేఖలు రాసారు. తానుగా కేంద్రంలో ఉన్న అధినేతలతో ప్రయత్నం చేసారు. అమరావతి కి గుర్తింపు అవసరాన్ని వివరించారు. ఈ నేపథ్యంలో లో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం ఫలించింది. ఈ సందర్భంగా బోడె రామచంద్ర యాదవ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ తాము చేసిన డిమాండ్ వల్లనే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం నిద్ర మేల్కొని నిర్వరామ క ృషి చేసి రాజధాని అమరావతి కి కేంద్రం నుంచి గుర్తింపు రాబట్టిందన్నారు. పాలకులు గాల్లో బాణాలు వేయడం మని ఇక నుంచి అయినా వాస్తవాలకు దగ్గరగా పరిపాలన

## డిగ్రీ కళాశాలలో జాతీయ వినియోగదారుల దినోత్సవం.



ప్రజభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ మార్గదర్శకత్వం వహించారు.మరియు వినియోగదారుల రక్షణ చట్టం 2019 కింద వినియోగదారుల హక్కులను హైలైట్ చేశారు. కార్యకలాపాలలో స్థిరమైన వినియోగం, విద్యార్థుల ఇ-కామర్స్ భద్రత, 2025 థీమ్ "సుస్థిర జీవనశైలికి ఒక జస్ట్ ట్రాన్సిషన్" గురించి అవగాహన చర్చలు జరిగాయి. అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎంపీ కార్యాలయంలో (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ.



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ఏలూరు శాంతి నగర్ లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ, వైద్యం కోసం ఆర్థిక సాయం కోరుతూ ఎంపీ కార్యాలయానికి వచ్చిన 66 మంది లబ్ధిదారులకు 45 లక్షలు విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. ఆర్థిక పరిస్థితి సహకరించక, వైద్యం చేయించుకునే స్తోమతు లేక ఇబ్బందులు పడుతున్న తమను సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకున్న ఎంపీకి జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కార్యాలయ సిబ్బంది, పోలవరం నియోజకవర్గానికి చెందిన టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పోలియో రహిత లక్ష్యంతో ఇంటింటి సర్వే ప్రత్యేక బృందాల తనిఖీలు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి, సగ్గూరు, ఈదర గ్రామాల ప్రాథమిక వైద్యశాలల పరిధిలో పోలియో నిర్మూలన లక్ష్యంగా విస్తృత స్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించినట్లు డాక్టర్ జగన్‌మోహన్‌రావు, డాక్టర్ మంజులాదేవి, డాక్టర్ సునందకుమారి తెలిపారు. ఈ సర్వేలో భాగంగా కోళ్ల ఫార్ములు, గేదెల ఫార్ములు, చెరువుల సమీప ప్రాంతాలు, తోటల్లో కాపలా ఉండే వారి నివాసాలు, ఇటుక బట్టీల కార్మికులు, పరిశ్రమలు, నిర్మాణ ప్రాంతాల్లో తాత్కాలికంగా నివసిస్తున్న కుటుంబాలను సందర్శించి 0-5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేశారా లేదా అని పరిశీలించారు. చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి వెంటనే పోలియో డ్రాప్స్ వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తమ ప్రాథమిక వైద్యశాలల పరిధిలోని పాఠశాలలను కూడా వెరిఫై చేసి, మిగిలి పోయిన పిల్లలకు పోలియో చుక్కలు వేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంతో తమ పరిధిలోని అన్ని గ్రామాల్లో పోలియో నివారణ చర్యలు సమర్థవంతంగా అమలయ్యాయని వైద్యులు పేర్కొన్నారు.

## ఆధునిక సాగు పద్ధతులు, ఎరువుల వాడకంపై రైతులు అవగాహన పెంచుకోవాలి.

- మండల వ్యవసాయాధికారి ఎం. ప్రియాంక.



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.

ఆధునిక సాగు పద్ధతులు, ఎరువుల వాడకంపై రైతులు అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎం.ప్రియాంక సూచించారు. మండలంలోని మంచుల వారి గూడెం లో మంగళవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎ ఓ ప్రియాంక రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న తదితర పంటలను పరిశీలించి, సస్యరక్షణ చర్యలు, సూచనలను అందించారు. రైతుల సాగు సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన సలహాలను అందించారు.ఈ సందర్భంగా ఏవో ప్రియాంక మాట్లాడుతూ రైతులు ఆధునిక సాగు విధానాలను పాటించి, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ఎరువుల వాడకంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఎరువుల వాడకంపై ఏవో ప్రియాంక వివరిస్తూ ఒక లీటర్ నానో యూరియా 25 కేజీల సాధారణ యూరియాకు సమానమని, సాధారణ యూరియాకు బదులు నానో యూరియాను ఉపయోగించి రైతులు అధిక ప్రయోజనాలను పొందాలని అన్నారు. 200 లీటర్ల నీటికి 500 మిల్లీగ్రాముల నానో యూరియాను కలిపి, ఒక ఎకరా పంటకు పిచికారి చేయడం వల్ల పంట ఆరోగ్యదాయకంగా పెరిగి, అధిక దిగుబడులను ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విఏఏ టి.సౌజన్య, రైతులు, మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అధ్యక్షతన శాప్ డైరెక్టర్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అధ్యక్షతన శాప్ డైరెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.. ఈ వైద్య శిబిరంలో చేగొండపల్లి, పరిసర గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరంలో సుమారు వందమందికి కంటి పరీక్షలు నిర్వహించగా కళ్ళజోళ్ళు అవసరమైన 25 మందికి ఉచితంగా కళ్ళజోళ్ళు ఇవ్వడం జరుగుతుందని, ఆపరేషన్ అవసరమైన 12 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుందని రాజమండ్రి అకీర హాస్పటల్ కంటి వైద్యులు తెలిపారు . ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ మనిషి శరీర అవయవాల్లో కళ్ళు ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తాయని వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పలు కారణాల చేత కంటి సమస్యలు ఉన్న ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆపరేషన్, కళ్ళజోళ్ళు, మందులు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. కంటి పరీక్షలు, వైద్య సేవలు అందించిన రాజమండ్రి అకిరా హాస్పటల్ యాజమాన్యానికి, డాక్టర్లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయతీ రాజ్ ఏ ఈ, జె ఈ నీ నియమించండి: మండల టిడిపి అధ్యక్షులు..

ప్రజాభూమి ప్రతినిధి-కూనవరం

మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ రాజ్ సిబ్బంది లేకపోవడంతో మండలంలో జరుగుతున్నటువంటి అనేక సంక్షేమ పనులు నాణ్యత లోపం కొట్టొచ్చినట్టు కనపడుతూ ఉంది ఇన్చార్జిని నియమించినప్పటికీ వారు విధులకు గైర్హాజర్ అవటంతో పనులు నాణ్యతా లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుంది అందులో కొంతమంది గుత్తేదారులు పనిచేయకుండానే పై అధికారులకు ఎం బి లు పెట్టి బిల్లులు చేసుకుంటూ పోతున్నారు పంచాయతీ రాజ్ శాఖ సంబంధించినటువంటి పనులలో నాణ్యత లోపం కనిపిస్తూ ఉంది ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి దిశగా సాగుతూ ఉంటే అధికారుల నిర్లక్ష్యంతో పనులు చేసిన కొన్ని రోజులకే శిథిలా వ్యవస్థ చేరుతున్నాయి కావున సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి తక్షణమే మండలానికి పంచాయతీ రాజ్ సిబ్బందిని నియమించాలని వారి కోరారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మండల ఉపాధ్యక్షులు చెలికాని ఉమామహేశ్వరరావు ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం చిన్ని క్లస్టర్ ఇంచార్జ్ మోసం రాము సీనియర్ నాయకులు కారం రత్తయ్య సొసైటీ చైర్మన్ తోటకూర వెంకటేశ్వరరావు బండారు శివయ్య బూత్ ఇంచార్జ్ బోద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

